RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



13 మార్చ్ 2025 గురువారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:242

## రైతుల వెన్నంటే రాష్ట్ర ప్రభుత్వం

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ రైతు,యువత,మహిళ సాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల కు సరైన ప్రాతినిధ్యం కల్పన కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు.రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. బుధవారం గవర్నర్ ఉమ్మడి సభలను ఉద్దేశించి ప్రసంగించారు. అంతకుముందు గవర్నర్ ని స్పీకర్ మండలి చైర్మన్ సీఎం సహా పలువురు మంత్రులు స్వాగతం పలికారు. సభ లో ప్రసంగించిన గవర్నర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు.రైతులకు తమ ప్రభుత్వం వెన్నంటి ఉంటుందని అన్నారు.దీంతో పాటు రైతు కూలీలకు సైతం దన్నుగా నిలుస్తుందని చెప్పారు.తెలంగాణ ఇప్పటికే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా రూపాంతరం చెందుతుందని అన్నారు.మహిళ శక్తి ని గుర్తించిన ప్రభుత్వం వారికి చేయూత ను అందించేందుకు అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. కాగా యువత కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని గవర్నర్ తెలిపారు.నైపుణ్యత పెంపొందించేందుకు స్కిల్ వర్సిటీ సహా పలు సంస్థలను ఏర్పాటు చేసిందన్నారు.వైద్య,విద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూసే విధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు.హైదరాబాద్ ను ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దామని అన్నారు . కాగా శాసనసభ సమావేశాలకు ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరయ్యారు. సమావేశాల ప్రారంభానికి ముందు తన పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు.

## ఏడాది కాలంలో 57,946 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం




వార్తా 2 లో

## గవర్నర్ ప్రసంగం

### పెండ్లిలో చావు డప్పు కొట్టినట్లు ఉన్నది

– బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ ఇది గవర్నర్ ప్రసంగం కాదు గాంధీ భవన్ ప్రసంగమని ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ ను మోసం చేసింది. బీసీల కోసం మాట్లాడిన ఎమ్మెల్సీని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కాంగ్రెస్ తల్లిని సచివాలయంలో పెట్టారు, కాంగ్రెస్ తండ్రిని సచివాలయం బయట పెట్టారు.మేము అధికారంలోకి రాగానే కాంగ్రెస్ తల్లిని, తండ్రిని భద్రంగా గాంధీ భవన్ కు పంపిస్తాం.

ఎక్కడ పెట్టుకుంటారో పెట్టుకొండి.రాష్ట్రంలో 480 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.వారి కుటుంబాలకు భరోసా ఇచ్చే ఒక్కమాట గవర్నర్ నోటి నుంచి రాలేదు.రాష్ట్రంలో 35 శాతం కూడ రైతు రుణమాఫీ జరగలేదు.ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రైతు రుణమాఫీ 100 శాతం పూర్తి అయిందని రైతులు సంతోషంగా ఉన్నారని గవర్నర్ తో అబద్ధాలు చెప్పించారు.సాగు , తాగు నీటి సంక్షోభం రోజురోజుకు ఎక్కువ అయిపోతుంది. రేవంత్ రెడ్డి అనే చేతగాని ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయి.సచివాలయంలో 20 శాతం కమిషన్ ల కోసం ధర్నాలు చేశారు.నో విజన్, ఓన్లి కమిషన్.కమిషన్ నుంచి వచ్చిన డబ్బులను ఢిల్లికీ మూటలు పంపుతున్నారు.ఒక లక్ష 62 వేళ కోట్ల రూపాయలు అప్పులు చేశారు.మా హయంలో నాలుగు గున్నర లక్షల కోట్లకు పైగా వ్యవసాయానికి ఖర్చు చేశాం.వరి ధాన్యం పెరిగిందని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు.ఊర్లోలల్లో కాంగ్రెస్ నాయకులను తన్ని తరిమి కొడుతున్నారు.30 శాతం కమిషన్ ఇస్తేనే మంత్రులు పనిచేస్తున్నారని స్వయంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు చెప్తున్నారు. ఒక్క గ్యారెంటీ , 420 హామీల్లో ఒక్క హామీ ఇవ్వకుండా లక్ష 60 వేళ కోట్ల రూపాయిలు అప్పులు చేశారని అన్నారు.

## గవర్నర్కు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలి




**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ కేటీఆర్ కామెంట్స్ కి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. గవర్నర్ ప్రసంగాన్ని అవమాన పరిచే విదంగా కేటీఆర్ మాట్లాడ్డం ఆయన అహంకారానికి పరాకాష్ట. అధికారం పోయి రోడ్డు మీద పడ్డా కూడా కేటిఆర్ కు అహంకారం పోలేదు. గవర్నర్కు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలి. గవర్నర్లను అవమానించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. కాంగ్రెస్ తల్లి, రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాలను ప్యాక్ చేస్తామంటూ కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారు. దమ్ముంటే విగ్రహాలపై చేయి వేసి చూడు కేటీఆర్. కాంగ్రెస్ కార్యకర్తలు బట్టలూడదీసి కొడతారు. రెచ్చగొట్టే మాటలు మాట్లాడి కాంగ్రెస్ కార్యకర్తల సహనాన్ని పరీక్షించొద్దు. రైతు రుణ మాఫీ లెక్కలు తెలియకుండా కేటీఆర్ అవాస్తవాలు మాట్లాడుతున్నారు. కేటీఆర్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలు తీరు తెలుస్తుంది. కేసిఆర్ కుటుంబం గొప్పగా చెప్పుకుంటున్న కాళేశ్వరం, మేడిగడ్డ నాణ్యత ఏంటో బయపడినా మళ్లీ వాటి గురించి మాట్లాడడం కేటీఆర్ దిగజారుడుతనానికి నిదర్శనం. కేసిఆర్ కుటుంబం అవినీతికి కాళేశ్వరం ఒక ఏటీఎంలా ఉపయోగపడింది. కులగణనలలో తప్పుడు లెక్కలు చెబుతున్నామని అంటున్న మీరు సమగ్ర కుటుంబ సర్వే వివరాలను పదేళ్లుగా అధికారంలో ఉన్న ఎందుకు బహిర్గతం చేయలేదు..? కేసిఆర్ ఇప్పటికైనా ప్రతి పక్షనేతగా అసెంబ్లీకి రావడాన్ని స్వాగతిస్తున్నాం. ప్రతిపక్ష నేతగా కేసిఆర్ అసెంబ్లీ హాజరై ... ప్రభుత్వానికి సలహాలు సూచనలు చేస్తే బెటర్. రైతు ఆత్మహత్యల గురించి కేటీఆర్ మాట్లాడటానికి సిగ్గుండాలి, బిఆర్ఎస్ పాలనలో దేశంలోనే రైతు ఆత్మహత్యలలో తెలంగాణ రెండో స్థానంలో ఉండేది. బిఆర్ఎస్ పాలనలో రైతన్నలు వరికుప్పల మీద పడి చనిపోయిన ఘటనలు ఇంకా కళ్ళముందే కదలడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసిఆర్ కుటుంబం లక్ష కోట్లు దండుకుంది. కుల గణన సర్వేలో పాల్గొనకుండా సర్వేను తప్పు పట్టే అర్హత కేటీఆర్ కు లేదు. చారిత్రాత్మక నిర్ణయాలైన కుల గణన ,ఎస్సీ వర్గీకరణ చేసినందుకు అభినందించాల్సింది పోయి విమర్శలు చేయడానికి సిగ్గుండాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతోంది. పదేళ్ల పాలనలో 7 లక్షల కోట్ల అప్పు చేసిన సన్నాసులు ఎవరో ఒకసారి ఆత్మ విమర్శ చేసుకో కేటీఆర్. మీరు చేసిన అప్పులకే వడ్డీలు చెల్లించడానికి మళ్లీ అప్పులు చేయాల్సిన దుస్థితి దాపురించింది. అప్పుల గురించి కేటీఆర్ మాట్లాడటం ఆయన అహంకారానికి పరాకాష్ట. వరంగల్ డిక్లరేషన్ హామీకి కట్టుబడి రైతు రుణ మాఫీ చేసాము, రైతు భరోసా ఇస్తున్నాం, కాంగ్రెస్ రైతుల ప్రభుత్వం అని నిరూపించుకున్నాం. ఏడాదిలో చరిత్రలో నిలిచిపోయే కుల గణన, ఎస్సీ వర్గీకరణ చేశాం. ఏడాదిలో 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. పదేళ్లలో కార్పొరేషన్ల ను పట్టించుకున్న పాపనపోలేదని అన్నారు.

## మోజాం జాహీ మార్కెట్ లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు

### కార్బైడ్ రహిత పండ్ల విక్రయాలకు జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి







**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, మార్చి 12: రానున్న మామిడి పండ్ల సీజన్ ను దృష్టిలో ఉంచుకొని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారుల సూచనల మేరకు మోజాం జాహీ మార్కెట్ లో బుధవారం పండ్ల విక్రయదారులు పండ్ల పక్వానికి నిషేదిత కార్బైన్ ను ఉపయోగిస్తున్నారా అన్న అంశాన్ని పరిశీలించేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు, డిజిగ్నేటెడ్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ వాహనం, ల్యాబ్ టెక్నీషియన్ లు, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్, పోలీసు టాస్క్ ఫోర్స్ బృందం పాల్గొన్నారు. ఎం.జె మార్కెట్ లోని బాలాజీ ఫ్రూట్ మర్చెంట్, కాశ్మీర్ ఫ్రూట్ హౌస్, ఎన్.ఎస్.బి ఫ్రూట్ హౌస్, మదీనా ఫ్రూట్ హౌస్, క్రిస్పీ ఫ్రూట్ హౌస్ లను తనిఖీ చేశారు. తనిఖీల అనంతరం మోజాం జాహీ మార్కెట్ లోని పండ్ల వ్యాపారులకు కార్బైడ్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, పండ్ల పక్వానికి తెలంగాణ ఆహార భద్రత కమిషనర్ సూచనలను పాటించాలని, అదేవిధంగా అనుమతించిన పదార్థాలను మాత్రమే పండ్ల పక్వానికి వినియోగించాలని అవగాహన కల్పించారు. ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం 2006 ప్రకారం పండ్లను పండించే పద్దతులను అనుసరించాలని అవగాహన కల్పించారు.

ప్రజాబలం

13 మార్చ్ 2025 గురువారం

# అంధకారంలో బాల్యం..!

భావితరానికి పునాదిరాయిగా ఉండాల్సిన బాల్యం దుర్భరమైన పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతోంది. గడపదాటిన బాల్యం వీధుల్లో మురికివాడల్లో దినమొక గండంగా జీవనం సాగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 15 కోట్లు, దేశవ్యాప్తంగా 20 లక్షల మంది పిల్లలు వీధుల్లో జీవనం సాగిస్తున్నట్లు అంచనా. వీరంతా రైల్వే ప్లాట్‌ఫామ్‌లు, బస్‌స్టాండ్‌లు, మురికివాడలు, ఫుట్‌పాత్‌లపై నివసిస్తున్నారు. చెత్త ఏరుకోవడం, చిన్నాచితక ఫుట్‌పాత్ పనులు చేయడం వీరికి అత్యంత సాధారణ జీవనోపాధిగా మారింది. 72 % మంది పిల్లలు ఆరేళ్ల పైబడి ఉండి, బాల కార్మికులుగా కొనసాగుతున్నారు. అశుభ్ర వాతావరణంలో జీవనం సాగిస్తుండటంతో తరచుగా అనారోగ్యానికి గురవుతుండటం, ఆకలిని ఎదుర్కొంటూ పోషకాహార లోపంతోఉంటున్నారు.న్యూఢిల్లీ, కోల్‌కతా, ముంబై వంటి నగరాల్లోని వీధులు మురికివాడలు ఇందుకు అద్దంపడుతున్నాయి. వ్యూహాత్మక కారణాలవల్ల తమ కుటుంబాలను, ఇళ్లను విడిచి వీధుల్లోకి చేరుతున్నారు. కుటుంబ సమస్యలతో 39.1%, పేదరికం కారణంగా 20.9%, నగరాన్ని చూడాలని వచ్చి తప్పిపోయినవారు 3.6% మంది పిల్లలు వీధిబాలలుగా గుర్తించినట్లు పలు సర్వేలు వెల్లడించాయి. మన రాష్ట్రంలో సుమారు 34,037 మంది వీధిబాలలను మహిళా శిశు సంక్షేమశాఖ, పోలీసు, ఇతర శాఖల సమన్వయంతో గుర్తించారు. చదువుకోవాల్సిన వయసులో భిక్షాటన, వీధుల్లో వస్తువులు అమ్ముకోవడం, రోడ్ల పక్కన దుకాణాల్లో పనిచేయడం, కూలిపని, మోటార్ మెకానిక్ షెడ్డుల్లో, హోటల్స్ ఉపాధి మార్గాలుగా ఉన్నాయి.

జీవన సంగ్రామ ప్రాంగణంలో అలుపెరగని సమరం సాగిస్తున్న వీధి బాలల మనసులు తడితే ఎన్నెన్నో కథలు.. మరెన్నెన్నో విషాదగాథలు. తల్లిదండ్రుల ప్రేమానురాగాలకు నోచుకోలేక విధివంచితులుగా మిగిలినవారు, కన్నతల్లి మరణిస్తే రెండో పెళ్ళిచేసుకున్న తండ్రిపై ద్వేషంతో విశాల ప్రపంచంలోకి అడుగుపెట్టినవారు, తల్లెవరో, తండ్రెవరో తెలియని దయనీయ స్థితిలో గాలికీ, ధూళికీ పెరుగుతున్న అభాగ్యజీవులు.. ఇలా ఎందరో పిల్లలు సరైన దిశాదర్శనం లేక మొగ్గలోనే వాడిపోతున్న జీవితాలకు సంకేతాలుగా మిగిలిపోతున్నారు. మన దేశంలో ప్రతి 18 మంది పిల్లల్లో ఒకరు కార్మికుడని గణాంక వివరాలు చెబుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల్లోని 28% మంది పిల్లలు విద్యాబుద్ధులకు నోచుకోవడం లేదు.కొవిడ్ కారణంగా 'లాక్ డౌన్'లో ఉన్న సమయంలో వీరి పరిస్థితి మరింత అధ్వానంగా ఉండింది. ఈ దశలో అందరూ కేంద్ర ప్రభుత్వంవైపు ఆశగా చూసినప్పటికీ, 'అసలు వాళ్ళంతా ఏ రాష్ట్రాలవారు, వాళ్ళు ఎక్కడికి వలస వెళ్లి ఏమి చేస్తున్నారు, గణాంకాలు ఏవీ తమ వద్ద లేవు' అని ప్రభుత్వం పార్లమెంట్‌లోనే తన నిస్సహాయతను వ్యక్తం చేసింది. దీంతో ఆ పిల్లల ఉనికి ప్రశ్నార్థకంగా మారడం, చాలా మంది మరణించడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. అదలావుండగా, వీధిబాలలు వీరి నిస్సహాయత చవకైన కూలీలుగా మారి కొంతమందికి లబ్ధి చేకూర్చుతోంది. వీధిబాలల సంరక్షణ, భద్రత, పునరావాసం కోసం జాతీయ బాలల హక్కుల సంరక్షణ కమిషన్ (ఎన్‌సిపిసిఆర్) రూపొందించిన ప్రామాణిక విధివిధానాలను అమలు చేయాలని, బాలస్వరాజ్ పోర్టల్‌లలో నమోదైన పిల్లలను రక్షించడానికి, పునరావాసం కల్పించడానికి చర్యలు తీసుకోవాలంటూ సుప్రీం కోర్టు కూడా ఆదేశించింది.

వీధి బాలలను ఆశ్రయ కేంద్రాలకు తరలించడంకన్నా వారి కుటుంబాలతో కలిపేందుకు ప్రయత్నించాలని, వారికి అవసరమైన సంరక్షణ, భద్రతను అందజేయాలంటూ నిబంధనలు సూచిస్తున్నప్పటికీ ఆయా రాష్ట్రాలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు తదితర వర్గాల మధ్య సమన్వయం లేకపోవడంతో వీధి బాలల జీవితం 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్నట్లుగా మారింది. ఏ రోజుకు ఆ రోజు పనిచేస్తేనే గానీ కడుపు నిండని వీధి బాలలు చెత్త ఏరుకోవడం, భిక్షాటన, కూడళ్ల వద్ద వస్తువులు అమ్మడం వంటి ఉపాధి మార్గాలను ఎంచుకుంటున్నారు. మరి కొంతమంది దళారుల ఉచ్చులో చిక్కుకుని మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాలను దొంగచాటుగా విక్రయిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. విధి నిర్వహణలో భాగంగా శక్తినిమించిన పనులు చేయడంతో గాయాల పాలవడం, అనారోగ్యం వంటి సమస్యలు తరచుగా తలెత్తుతున్నాయి. దీనికితోడు అపరిశుభ్రతమైన వాతావరణంలో జీవనం సాగిస్తుండడంతో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడుతున్నారు. చాలా మంది పిల్లలకు జనన, కుల, కుటుంబ ఆదాయ ధ్రువీకరణ గుర్తింపు వంటి పత్రాలు లేకపోవడంతో విద్య, సాంఘిక సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందలేకపోతున్నారు. ఈమేరకు ప్రభుత్వం పలు విధానాలు రూపొందించినప్పటికీ వీటిపై ఈ పిల్లలకు అవగాహన లేకపోవడంతో వాటిని అందుకోలేకపోతున్నారు.

ఇంటికి, తల్లిదండ్రులకు దూరమైన పిల్లల జీవితం దాదాపుగా వీధుల్లోనే ముగుస్తుండటం బాధాకరమైన విషయం. మురికివాడల స్వరూపాన్ని మార్చే లక్ష్యంతో 'భిన్నత్వంలో ఏకత్వం' అనే నినాదంతో ముందుకు వచ్చిన ప్రభుత్వాలు, సురక్షితమైన సమ్మిళిత సమాజాన్ని నిర్మించడంలో విఫలమయ్యాయి.దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వలసల సంఖ్య రెట్టింపైంది. చట్టవిరుద్ధంగా ఆక్రమించబడిన ప్రభుత్వ భూములు, ఫుట్‌పాత్‌లపై గుడిసెలు వేసుకుని జీవిస్తున్న కుటుంబాల సంఖ్య పెరిగింది. దీంతో మురికివాడలు పెరిగిపోయాయి. దోపిడీ, భిక్షాటన, మాదకద్రవ్యాల విక్రయం వంటి కార్యకలాపాలు కుటుంబాలకు ఆర్థికసాయంగా నిలుస్తోంది. ఈ ప్రమాదకర ఉపాధిమార్గాలు పిల్లల్లో నేరపూరిత మనస్తత్వాన్ని పెంచుతున్నాయి. క్రమంగా లైంగిక హింసకు బాధితులుగా మారుతున్నారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి 'బేటీ బచావో బేటీ పడావో' వంటి విధానాలను జువెనైల్ చట్టం వంటి చట్టపరమైన రక్షణలతో అనుసంధానించడం అవసరం. మురికివాడ ప్రాంతాలకు అనుగుణంగా ఈ విధానాల పరిధిని విస్తరించాలి. మురికివాడల పిల్లలజీవితాలను మార్చడం ద్వారా నిజమైన, దీర్ఘకాలిక మార్పును ఆశించవచ్చు. మురికివాడల పిల్లలను పోషకాహార లోపం, దోపిడీల బారినుంచి రక్షింపబడాలి. స్థిరమైన సామాజిక మార్పుకోసం అట్టడుగువర్గాల మద్దతు ఎంతో అవసరం. పిల్లల రక్షణకోసం వ్యక్తులు, సంస్థలు ముందుకు రావాలి.

# పెరుగుతున్న ఎండలు - వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి :వైద్యాధికారి వెంకటరమణ



**హైదరాబాద్(ప్రజాబలం ప్రతినిధి మార్చి 12**రోజు రోజుకు ఎండలు మండిపోతున్నాయి. ఇంటా, బయటా వేడి తట్టుకోలేక ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు భానుడు తీవ్ర ప్రభావం చూపుతున్నాడు. ఇప్పటికే 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవడం కలవరానికి గురిచేస్తోంది. రానున్న ఏప్రిల్, మే నెలల్లో వేడి ఎంతగా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో పలు రుగ్మతలు వెంటాడటంతో పాటు వడదెబ్బకు గురయ్యే అవకాశముంది. వడదెబ్బ లక్షణాలు, ఉపశమనానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను హైదరాబాద్ వైద్యాధికారి వెంకటరమణ వివరించారు.

ఇవి తీసుకుంటే శరీరానికి మేలు : వేసవి తాపం తగ్గడానికి ఎక్కువగా తాగునీరు, మజ్జిగ తీసుకోవాలి, కాఫీ, టీలను తగ్గించాలని సూచించారు. ఐస్‌క్రీములు, శీతలపానియాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఫాస్ట్‌ఫుడ్, వేపుళ్లు, బర్గర్లను తీసుకోవద్దని చెప్పారు. కాలనుగుణంగా విపణిలో దొరికే పండ్లు, జ్యూస్ తీసుకోవాలన్నారు. వీటితో జీర్ణక్రియ వేగవంతం అవడనమే కాకుండా శ్వాస సమస్యలు దరచేరవని వివరించారు. రోగనిరోధన శక్తి, హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుందని తెలిపారు.


ఇలాంచి దుస్తులు ధరించాలి : ఎండాకాలంలో ఎక్కువగా చెమట పడుతుంది. ఉక్కపోత భరించలేని పరిస్థితి. ఈ కారంలో ముదురు రంగ, తెల్లటి కాటన్, లేత రంగుల దుస్తులను ధరించాలని అన్నారు. పాలిస్టర్, సింథటిక్ దుస్తులకు దూరంగా ఉండాలని వివరించారు.

శరీర ఉష్ణోగ్రతకు మించితే కోమాలోకి వెళ్లే అవకాశం : వడ దెబ్బకు గురైతే నీరసంగా అనిపిస్తుంది, సత్తువ తగ్గడంతో పాటు తలనొప్పి, వాంతులు, విరేచనాలు, అధిక చెమట వస్తుందని చెప్పారు. మూత్రం పసుపు వర్ణంలో వస్తుందని, డీహైడ్రేషన్ ఆందోళన కలిగిస్తుందన్నారు. కండరాలు పట్టివేయడం, స్పృహ కోల్పోతారని వివరించారు. అలాంటి టైంలో మూర్ఛ వచ్చే ప్రమాదమూ ఉంటుందన్నారు. 102 డిగ్రీల జ్వరం వస్తుందని, శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీలు, అంతకు మించితే కోమాలోకివెళ్లేప్రమాదముంటుందని తెలిపారు.వెంటిలేషన్ ఉండేలా : ఈ కాలంలో ఉక్కపోత సమస్యతో సరిగ్గా నిద్ర పట్టదు. ఇది మరుసటి రోజు పనులపై ప్రభావం చూపుతుంది. ఈ సమస్య రాకుండా ఉండాలంటే తమ గృహాన్ని చల్లగా ఉంచుకునేలా ప్లాన్ చేసుకోవాలి. గదిలో చక్కటి వెంటిలేషన్ ఉండేలా ఏర్పాటు చేసుకోవాలి. ఇంటి పైకప్పుపై వరి గడ్డి కప్పి ఉంచితే దానిపై నీటిని చల్లితే సాయంత్రం వేళ పట్టించాలి.వేసవిలో సెలవుల్లో టూర్స్ వెళ్తుంటారు. వివిధ పనులకు బయటకు వెళ్లడం కూడా సాధారణం. బయటకు వెళ్లేటప్పుడు తలపై టోపీ ధరించాలి. చేతి రూమాలు నెత్తికి కట్టుకోవాలి. గొడుగు వాడితే మరీ మంచిది. మిట్టమధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్యలో ఎండలో తిరగకుండా ముందుగానో, లేకపోతే తర్వాతనో చేసుకునేలా చూడాలి. సమయం చిక్కినప్పుడుల్లా నీడలో ఉంటూ సేదదీరాలి. కచ్చితంగా నీటిని తాగుతుండాలి. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ, రాగి జావ, అంబలి, వంటి వెంట తీసుకెళ్లాలి. బైక్‌లపై దూర ప్రయాణాలు చేయకండ ఉండటమే శ్రేయస్కరం.

ఈ జాగ్రత్తలు తీసుకోవాలి : వడదెబ్బ సోకిన వ్యక్తికి చల్లటిగాలి అందేలా చూడాలి. శరీరాన్ని తడిగుడ్డతో తుడవాలి. ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీళ్లు, గ్లూకోజ్, ఓఆర్ఎస్ తాగించాలి. ప్రథమ చికిత్సకు సమీపంలో స్థానికంగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలి అని అన్నారు

# ఏడాది కాలంలో 57,946 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం

**పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్లు, ఫ్యాకల్టీ ఉద్యోగాలకు ఎంపికైన 1532 మంది అభ్యర్థులకు రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన "ప్రజా ప్రభుత్వంలో కొలువుల పండుగ" కార్యక్రమంలో ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందజేశారు.**




**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**"అబద్ధాల ప్రాతిపదికన రాష్ట్రాన్ని నడపదలచుకోలేదు. కష్టమైనా, నష్టమైనా ప్రజలకు వివరించి, ప్రజల అనుమతి తీసుకుని రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేస్తాను" అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో అందరం కలిసికట్టుగా ముందుకు నడుద్దామని పిలుపునిచ్చారు.

ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్లు, ఫ్యాకల్టీ ఉద్యోగాలకు ఎంపికైన 1532 మంది అభ్యర్థులకు రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన "ప్రజా ప్రభుత్వంలో కొలువుల పండుగ" కార్యక్రమంలో ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగ పత్రాలు అందుకున్న అభ్యర్థులందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "విద్యార్థుల భవిష్యత్తుతో పాటు, తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ కంకణబద్ధులై పనిచేయాలి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర చాలా క్రియాశీలకమైంది. గత ప్రభుత్వంలో నిరుద్యోగుల సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధి కనబరచలేదు. నియామకాలకు సంబంధించి న్యాయస్థానాల్లో కేసులు ఏళ్ల తరబడి వాయిదా పడుతుంటే ఒక్కొక్కటిగా చిక్కుముడులను విప్పుకుంటూ నియామకాలను పూర్తి చేశాం.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో 57,946 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. తెలంగాణ ఉద్యమానికి పునాదిగా నిలిచిన నిరుద్యోగుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామన్న సంతృప్తి మాకుంది. ఒక్క ఏడాది కాలంలో ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన రాష్ట్రం దేశంలోనే మరొకటి లేదు. ఇది నాకు ఆత్మ సంతృప్తినిచ్చిన సందర్భం. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 55 రోజుల్లో డీఎస్సీ నిర్వహించి 11 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం.

మీకు వచ్చిన ఉద్యోగం కుటుంబ భవిష్యత్తే కాదు, భవిష్యత్తు తరాలను కూడా తీర్చిదిద్దడానికి ఉపయోగపడాలి. దేశ భవిష్యత్తు విద్యా శాఖతో ముడిపడి ఉంది. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉంది. విద్యా శాఖకు కేటాయించే నిధులు ఖర్చు కాదు. భవిష్యత్ తరాలకు పెట్టుబడి.

విద్యలో కేరళతో పోటీ పడి రాణించాల్సిన తెలంగాణ ఈరోజు కింది నుంచి రెండో మూడో స్థానంలోకి పడిపోయిందంటే తెలంగాణ జాతికి అవమానం. వాస్తవాలను అంచనా వేసుకుని, వాస్తవాల మీద చర్చించుకుని భవిష్యత్తుకు ప్రణాళికలను తయారు చేసుకున్నప్పుడే తెలంగాణలో విద్యా ప్రమాణాలను పెంచుకోవడానికి దోహదపడుతుంది.

ప్రభుత్వ రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ స్కూళ్లల్లో అత్యుత్తమ ప్రమాణాలు, అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నప్పటికీ అంతగా అనుభవం లేని ప్రైవేటు స్కూళ్లల్లో ఎక్కువ మంది పిల్లలు ఎందుకు చదువుతున్నారు. ప్రైవేటు స్కూళ్లతో ఎందుకు పోటీ పడలేకపోతున్నామో ఒక్కసారి ఆలోచించాలి.

ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య ప్రతి ఏటా తగ్గుతోంది. విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి. ఇది ఆందోళన కలిగించే పరిణామం. ఇంత ఖర్చు పెడుతున్నా ఫలితాలు సాధించలేకపోతే వృధా. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి. చర్చించుకోవలసిన అవసరం ఉంది. లోపాలను సరిదిద్దుకోవలసిన అవసరం ఉంది.

అందుకే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంటిగ్రేడెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మిస్తున్నాం. అందుకోసం 11 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నాం. ప్రతి ఏటా లక్షలాది మంది ఇంజనీరింగ్ ఉత్తీర్ణులవుతున్నా, స్కిల్స్ లేని కారణంగా వారిలో 10 శాతం మందికి కూడా ఉద్యోగాలు రావడం లేదు. వీటన్నంటిని గమనించే తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టాం.

క్రీడలు దేశ ప్రతిష్టను పెంచుతాయి. దేశంలో ఇంత జనాభా ఉన్నప్పటికీ క్రీడల్లో రాణించలేకపోతున్నాం. కోట్లాది ప్రజలున్నా ఒలింపిక్స్ లో ఒక్క గోల్డ్ మెడల్ కూడా సాధించలేకపోతున్నాం. విద్యతో పాటు క్రీడలను కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

ఉద్యోగాల్లో చేరిన తర్వాత స్కూళ్లు, కాలేజీల్లో మట్టిలో మాణిక్యాలను వెలికితీసి క్రీడాకారులను తయారు చేయాలి. ప్రభుత్వ పరంగా కూడా కొన్ని సమస్యలు ఉన్నాయి. ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు పోవాలి" అని ముఖ్యమంత్రి గారు వివరించారు.

ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు , పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బస్ డిపో రోడ్ నందు నూతనంగా హాట్ స్పాట్ కేఫ్ (హొటల్) ను ప్రారంభించిన కాంగ్రెస్ యువ నాయకులు డా.తుమ్మల యుగంధర్.



**ఖమ్మం ప్రతినిధి మార్చి 12 (ప్రజాబలం)** ఖమ్మం నగరంలో 44వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి జగదీష్ ఆధ్వర్యంలో 44వ డివిజన్ మైనార్టీ కాంగ్రెస్ నాయకురాలు షేక్ చాంద్ బేగం అల్లుడు షేక్ జానీ నూతనంగా ఏర్పాటు చేసుకున్న హాట్ స్పాట్ కేఫ్ ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు తనయుడు యువ నాయకులు డా.తుమ్మల యుగంధర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా హాట్ స్పాట్ ప్రొప్రైటర్ షేక్ జానీ మరియు వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ లో పాల్గొని ఉపవాసం ఉన్న మైనార్టీ పెద్దలను, సోదరులను అలింగనం చేసుకుని ఒక్కపొద్దు విడిపించిన యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్.ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేటర్స్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, రాపర్తి శరత్, ఎండి ఆశ్రీప్ ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు) బాణాల లక్ష్మణ్, గుడవర్తి శీను, ఎక్స్ మేయర్ పాపలాల్ సిపిఎం పార్టీ నాయకులు షేక్ హుస్సేన్ మరియు 44వ డివిజన్ నాయకులు, మైనారిటీ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. గుడిపూడి జగదీష్ మరియు హాట్ స్పాట్ యాజమాన్యం తుమ్మల యుగేందర్ కి మరియు వచ్చిన కార్పోరేటర్స్ అందరికీ గౌరవంగా శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కేఫ్ ను పనులు మొదలుపెట్టిన దగ్గర నుండి ఇవాల్టి దాకా దగ్గరుండి ఇప్పటివరకు అన్ని పనులను చూసుకొని మాకు ఇంత మంచి సెంటర్ లో బిజినెస్ చేసుకోవడానికి కారకులైన మా 44వ డివిజన్ యంగ్ డైనమిక్ లీడర్ గుడిపూడి జగదీష్ కి శాలువాతో సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు



# వెలుగువైపు నడిపించే హోలికా దహనం

హోలికా దహనం (చోటీ హోలీ) చెడుపై మంచి లేదా రాక్షసత్వంపై మానవత్వం గెలిచిన రోజుగా హిందూ సమాజం భక్తిపూర్వకంగా మహదానందంతో జరుపుకున్నారు. జీవితంలో అహంకారం దుష్టశక్తుల రూపంలో వచ్చే కష్టనష్టాలనే చీకట్లను కాల్చి వేస్తూ భక్తి, దేవుడిపై నమ్మకం, మంచి వెలుతురు వైపు నడిచే రోజుగా హోలికా దహన పర్వదినాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. 13 మార్చిన రాత్రి ప్రదోష వేళల్లో హోలికా దహనం, 14 మార్చి ఉదయం హోలీ రంగుల పండుగను జరుపుకోవడం కొనసాగుతూ వస్తున్నది. ఒడిసా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో హోలీకి ముందు రోజు "డోల్ పూర్ణిమ" వేడుకలను జరుపుకుంటూ కృష్ణుడు, రాధల విగ్రహాలను తీసుకువచ్చి, రంగు ధూళితో మసకబార్చి, వీధుల నిండా ముగ్గులు వేసి పర్వదిన ప్రేమామృత సారాన్ని ఆస్వాదిస్తారు. హోలికా దహనంతో దుష్టశక్తులు, వ్యాధుల వ్యాప్తి, ఆర్థిక ఇబ్బందులను కాల్చి బూడిద చేసే మంటలుగా హోలికా దహనాన్ని నిర్వహిస్తూ ఎండు కర్రలు, పిడకలు, ఎండు ఆకులు లాంటివి వేసి మండిస్తూ, ఆ మంటల చుట్టు సంతోషంగా నాట్యాలు, ప్రదక్షిణలు/ప్రార్థనలు చేయడం, హోలికా బొమ్మను మంటల్లో వేసి దుష్టశక్తులను దహనం చేయడం సాంప్రదాయంగా వస్తున్నది. ఈ మంటల వెలుగులకు టెంకాయలు, గోధుమలు, చెరుకు గడలు, కర్పూరం, బుక్కగులాలు లాంటివి సమర్పిస్తూ మంటల చుట్టు భక్తితో ప్రదక్షిణలు చేస్తారు. పుష్కలంగా పంట దిగుబడి రావాలని, పీడపీడలు తొలిగి పోవాలని రైతులు వేడుకుంటారు. హోలికా మంటలు పర్యావరణ శుద్ధికి, వ్యాధి కారక చెడు సూక్ష్మజీవుల దహనానికి, ఆ బూడిదను ఒంటికి పూసుకోవడం వల్ల వ్యాధినిరోధక శక్తి పెరగడానికి కూడా సహకరిస్తాయని నమ్ముతారు. చలికాలం పోతూ వసంత రుతువు ఆగమనానికి గుర్తుగా కూడా ఈ పండుగను పరమానందంతో భక్తిపూర్వకంగా వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. హిందూ పురాణశాస్త్రాల ప్రకారం ప్రహ్లదుడు, హిరణ్యకశపుడి కథను మూలంగా తీసుకొని వివరించడం జరుగుతుంది. క్రూరత్వం కలిగిన హిరణ్యకశపుడనే రాక్షస రాజు తానే భగవంతుడినని, తనను మాత్రమే అందరు పూజించాలని ప్రజలపై ఒత్తిడి తెస్తాడు. అతని సుపుత్రుడైన ప్రహ్లదుడు విష్ణు మూర్తి భక్తుడిగా జపం చేస్తూ, తండ్రి మాటలను పెడచెవిన పెడుతూ భగవాన్ విష్ణువు భక్తిలో మునిగి పోతాడు. తన కుమారుడిపై ఎంత ఒత్తిడి లేదా ఎన్ని బాధలు పెట్టినా విష్ణు జపం మానకుండా తండ్రి కోపానికి గురి అవుతాడు. హిరణ్యకశపుడి సోదరి హోలికాకు అగ్నిని తట్టుకునే ప్రత్యేక వరం ఉంటుంది. దానిని ఆసరాగా చేసుకొని ప్రహ్లదుడిని తన ఒడిలో కూర్చోపెట్టుకొని మంటల్లో దిగాలని హిరణ్యకశపుడు కోరుతాడు. అలా ప్రహ్లాదుడితో పాటు హోలిక కూడా మంటల్లో కూర్చోవడంతో చెడు బుద్ధి ప్రదర్శించిన హోలికా ఆ మంటల్లో దహనం కావడం, సద్బుద్దిగల విష్ణు భక్తుడైన ప్రహ్లాదుడు సురక్షితంగా బయట పడడం జరిగింది. అందు వల్ల హోలికా దహనం రోజున మంటల్లో హోలికా బొమ్మను కూడా దహనం చేస్తూ చెడును పారద్రోలడం ఒక సదాచారంగా వస్తున్నది. హిందూ సమాజంలో హోలీ పండుగకు ఎంతో ప్రత్యేకత ఉన్నది. భారత్‌లో ప్రతి ఏట ఫాల్గుణ మాస పౌర్ణమి పుణ్య గడియల్లో మార్చి 14, 2025న పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం జరుగుతున్నది. హోలీ పండుగ ముందు రోజు 13 మార్చి 2025న హోలికా దహనం నిర్వహిస్తారు. హోలీ పండుగ రోజు సరదాగా రంగులు చల్లుకుంటూ ఆనందంగా అందరూ కలిసి సంబరాలను చేసుకుంటారు. చెడుపై మంచి విజయం, శీతాకాల ముగింపును హోలీ సూచిస్తుంది. పంట దిగుబడులకు కృతజ్ఞతాపూర్వకంగా కూడా ఈ పర్వదినాన్ని ప్రజలు సంతోషంగా జరుపుకుంటారు. హోలీ రోజు ఉదయం రంగు పొడులను పూసుకోవడం, స్వీట్లు పంపిణీ చేసుకోవడం, భంగ్ లేదా తండై తాగడం, పలు రకాల స్నాక్స్ తినడం, నృత్యాలు చేయడం, రోడ్ల వెంట, ఇంటి ముందర, ఊరువాడల్లో బంధువులు, స్నేహితులు సప్తవర్ణాల రంగులను చల్లుకుంటూ, డప్పు వాయిద్యాల నడుమ నీటి తుపాకులతో రంగు నీటిని పిచికారీ చేసుకుంటూ ప్రజలంతా సమూహాలుగా చేరి పరమానంద భరితంగా పర్వదినాన్ని ఆస్వాదిస్తారు. హోలీ సంబరాల అనంతరం స్నానాలు చేసి సాయంత్ర వేళల్లో బంధువుల ఇళ్లకు వెళ్లి పెద్దలకు పాదాభివందనం చేస్తూ ఆశీర్వచనాలు పొందుతారు. మనలో దాగిన చెడు ఆలోచనలు, ప్రతికూల భావాలను హోలికా లేదా భోగి మంటల్లో దహనం చేస్తూ మంచి బాటన నడవడానికి నేడే శ్రీకారం చుడదాం, ఇతరుల దురాలోచనలను సహితం అగ్నికి అర్పిస్తూ, రంగుల పండుగ మన జీవితాల్లో ఆనందాలు నింపాలని కోరుకుంటూ, సద్గుణ సమాజ స్థాపనకు పూనుకుందాం, సమాజ శాంతికి గొడుగులు పడదాం.

# లక్ష్యాన్ని ముద్దాడిన ఉద్ధం సింగ్

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన వారెందరో...అయితే అమర వీరుడు ఉద్దం సింగ్ ఆత్మార్పణం ఒక ప్రత్యేకం. కళ్ళముందే అగణిత ప్రాణాలను కిరాతకంగా తుపాకీ గుళ్ళకు బలి చేసిన శ్వేత జాతి అధికారిని హతమార్చి పగ తీర్చుకున్న సందర్భం. దేశ చరిత్రలో చెరిగి పోలేని దేశభక్తికి పరాకాష్టగా నిలిచిన ముఖ్య ఘట్టం. జలియన్ వాలా బాగ్ మారణ కాండలో ప్రాణాలతో బయట పడిన యువకుడు తాను చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చడానికి, పగ తీర్చుకోవడానికి ఏళ్ళ తరబడి నిరీక్షించి, లక్ష్య సాధనలో దేశాన్ని వదిలి, విదేశానికి శ్రమకోర్చి వెళ్ళి, సమయం కోసం వేచి ఉండి, నర రూప రాక్షసుడైన డయ్యర్ ను హత మార్చి, ఉరి తాడును ముద్దాడిన దేశం గర్వించదగ్గ అమరుడు ఉద్దమ్ సింగ్ సాహసోపేత నేపథ్యం అనన్య సామాన్యం, అపూర్వం, అసమానం. ఈ చారిత్రక నేపథ్యం గురించి తెలుసు కోవాలంటే 102 ఏళ్లు వెనకకు వెళ్లాల్సిందే. పంజాబ్, బెంగాల్ లో నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులుతున్న అసంతృప్తి (ముఖ్యంగా బాంబే మిల్ వర్కర్స్ లో), మొదలైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి యైన సిడ్నీ రౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు. రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుసరించి బ్రిటీష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది. ఈ చట్టం ద్వారా తిరుగుబాట్లను అణిచి వేయడానికి వైస్రాయ్ లకు విశేష అధికారాలను కట్టబెట్టారు. ప్రెస్ నోళ్ళను కట్టేయడానికీ, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగుబాటు దారునిగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశమైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టం పై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. జలియన్ వాలాబాగ్ దురంతం భారత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో జరిగిన అత్యంత దురదృష్టమైన సంఘటన. 1919, ఏప్రిల్ 13న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ లోగల స్వర్ణ దేవాలయం పక్కనే ఉన్న జలియన్ వాలాబాగ్ తోట లో దాదాపు 20 వేలమంది ప్రజలు సమావేశ మైనారు. అది వైశాఖ మాసం, సిక్కులకు ఆధ్యాత్మిక నూతన సంవత్సరం. వారు అక్కడ సమావేశ మవడానికి ముఖ్య కారణం, ప్రముఖ నేతలు ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉపన్యాసాలను వినడం, అనేక విమర్శలకు గురైన రౌలట్ చట్టం క్రింద సత్యపాల్, సైఫుద్దీన్ కిచ్లూ లను అక్రమంగా నిర్బంధించడాన్ని వ్యతిరేకించడం. ఏప్రిల్ 13, 1919 న బ్రిటీష్ సైనికులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశమైన నిరాయుధులైన స్త్రీ, పురుషులు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పులు పది నిమిషాల పాటు కొనసాగాయి. ఇరుకైన సందుల కారణంగా వాహనాలు బాగ్ లోపలికి రాలేక పోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాలతోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలా వాటికి తాళాలు వేసి ఉన్నాయి. కాల్పుల కారణంగా వందలమంది మరణించారు. 1650 రౌండ్లు కాల్పులు జరిగాయి. అప్పటి ఆంగ్ల ప్రభుత్వ లెక్కల ప్రకారం 379 (337 పురుషులు, 41 మంది బాలురు, 6 వారాల పసికందు) మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ 1000 కి పైగా మరణించారు. 2000 మందికి పైగా గాయపడ్డారు. అక్కడ స్మారక చిహ్నంపైన వ్రాసిన సమాచారం ప్రకారం అక్కడి బావిలోంచి 120 శవాలను బయటకు తీశారు. నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడిన వారిని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు. పంజాబ్ అమృత్ సర్ లోని 1919 ఏప్రిల్ 13 న జలియన్ వాలా భాగ్ లో శాంతియుతంగా వేల మంది సామన్య పౌరులు సమావేశం అయి ఉండగా పోలీసులతో చుట్టుముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేల మంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్. షేర్ సింగ్ (ఉధం సింగ్) 1899 డిసెంబర్ 26 న పంజాబ్‌లో సంగ్రూర్ జిల్లా సునం అనే గ్రామంలో కాంబోజి సిక్ కుటుంబంలో జన్మించాడు. తండ్రి తెహల్ సింగ్ పొరుగు గ్రామమైన ఉపాల్‌లో జమ్ము రైల్వే క్రాసింగ్ కాపలాదారుగా జీవనం సాగించేవారు. షేర్ సింగ్ (ఉధం సింగ్ ) వారి తల్లి తండ్రులు చనిపోయాక అన్న ముక్తా సింగ్ తో కలిసి అమృత్ సర్ లో సెంట్రల్ ఖల్సా అనాథ ఆశ్రమంలో చేరాడు. అక్కడ సిక్కులకి మతపరమైన దీక్షచేసి అక్కడ వారి చేత ఉదంసింగ్ అనే పేరుని స్వీకరించాడు. మెట్రిక్యులేషన్ చదువు 1918లో పూర్తి చేసి 1919లో ఆ అనాథ ఆశ్రమం నుండి బయటకి వచ్చాడు. జలియాన్ వాలా బాగ్ సంఘటనలో యువకుడైన సింగ్ కూడా ఉన్నాడు. అమానుష దాడి తన కళ్ళ ముందే జరగడంతో హత్యాకాండకు సూత్రధారి అయిన డై య ర్ను జెనరల్ మైకెల్ ఓ డయ్యర్ ను హతమార్చడానికి ప్రతీకారాన్ని ప్రతినబూనాడు. భగత్ సింగ్ విప్లవ భావాలకి ఆకర్షితుడై 1927 న భగత్ సింగ్ ఆదేశాల మేరకు విదేశాల నుండి తుపాకులు తెస్తూ పోలీసులకు దొరికి 1931 వరకు జైలు జీవితం గడిపాడు. విప్లవ వీరుడు భగత్ సింగ్ ను ఉరి తీయడం సింగ్ ను కలచి వేసింది. జైలు నుండి విడుదల అయిన తరువాత చదువు పేరుతో పేరు మార్చుకుని, పోలీసుల నిఘా నుండి తప్పించుకుని కాశ్మీర్, జర్మనీ మీదగా లండన్ చేరాడు. డయ్యర్‌ని హత్య చేయడానికి పగబట్టి 9 సంవత్సరాలు ఎదురు చూసి 21 సంవత్సరాల తరువాత "మార్చి 1940 మార్చి 13 న" లండన్ కాక్స్ టన్ హాల్‌లో డయర్‌ని అందరు చూస్తుండగానే తుపాకీతో కాల్చి హత్య చేసి ప్రతీకారం తీర్చుకుని పోలీసులకి స్వచ్ఛందంగా పట్టుబడి తను చంపిన కారణాన్ని నిర్భయంగా చెప్పాడు. దీంతో జూన్ 4, 1940న, ఓల్డ్ బెయిలీలోని సెంట్రల్ క్రిమినల్ కోర్టులో, జస్టిస్ అట్కిన్సన్ , అతను మరణశిక్ష విధించాడు జూలై 31, 1940 న, ఉధమ్ సింగ్‌ను లండన్‌లోని పెంటన్ విల్లే జైలులో ఉరి తీసారు. అలా ఉధంసింగ్ ప్రతిజ్ఞను నెరవేర్చుకుని అమరుడైనాడు

# రాజకీయ సాహిత్య సవ్యసాచి బూర్గుల

అపర చాణక్యునిగా పేరెన్నిక గన్న దివంగత ప్రధాని పివి నరసింహారావుకు ఆయన గురువు. ఆయన న్యాయవాది, బహుభాషావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, రాజనీతిజ్ఞుడు. హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవస్థాపకుల్లో ఒకరు. సాహితీ వేత్త. బహు భాషా కోవిదులు. రెండు రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసిన తొలితరం కాంగ్రెస్ నాయకులు.

ఆయనే హైదరాబాద్ రాష్ట్రానికి ప్రజల ద్వారా ఎన్నికైన మొట్టమొదటి, చిట్టచివరి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బూర్గుల రామకృష్ణారావుతో పీవీకి ప్రత్యేక అనుబంధం ఉండేది.

మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు గురువు ఆయన. బూర్గుల న్యాయవాదిగా పనిచేసే రోజుల్లో ఆయన వద్ద పి.వి. సహాయకునిగా పనిచేయడమే కాకుండా రాజకీయాల్లో ఆయన వారసునిగా ఎదిగారు. రామకృష్ణరావు విళంబి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ విదియ 1899 మార్చి 13 న నరసింగరావు, రంగనాయకమ్మ దంపతులకు కల్వకుర్తి తాలూకా పడకల్లు గ్రామంలో తమ మాతామహులైన వెల్దండ శేషారావు గారి ఇంట జన్మించారు. ఇంటి పేరు పుల్లం రాజు. అయితే స్వగ్రామమైన బూర్గుల నామమే ఇంటి పేరుగా మారింది. ధర్మవంత్ స్కూలు (హైదరాబాద్) లో ప్రాథమిక విద్యను అభ్యసించారు. 1915లో మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. పూణె లోని ఫెర్గూసన్ కళాశాలలో బీఏ (హానర్స్) డిగ్రీ చదివారు. బొంబాయి విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం అభ్యసించి ఎల్.ఎల్.బి. పట్టాను పొందారు.

న్యాయశాస్త్ర విద్యార్థిగా ఉన్నప్పుడు ఇండియన్ సోషల్ రీఫార్మర్ పత్రికలో వరకట్న దురాచారాన్ని ఖండిస్తూ ఆంగ్లంలో వ్యాసాలు రాసి పాఠకులు, సంపాదకుల మన్ననలు పొందారు. 1922లో ఆంగ్ల ప్రభుత్వం వారు బీరార్ ను నిజాంకు ఇచ్చివేయాలని కూడా పై పత్రికల్లోనూ, ఉర్దూ పత్రికల్లోనూ వ్యాసాలు రాశారు. బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ (లా డిగ్రీ) పూర్తిచేసి, హైదరాబాద్‌లో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. బూర్గుల దగ్గర పివి నరసింహారావు జూనియర్ లాయర్‌గా పనిచేశారు. 1923లో హైదరాబాదులో న్యాయవాద వృత్తి ప్రారంభించి అగ్రస్థాయికి చేరారు. న్యాయవాదిగా ఉంటూనే, రాజకీయాల్లో పాల్గొన్నారు. ఆంధ్రోద్యమం, గ్రంథాలయోద్యమం, భూదానోద్యమం మొదలైన వాటిలో పాల్గొన్నారు. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి మొదలైన వారితో కలిసి పనిచేసారు. శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంకు అధ్యక్షుడిగా, కార్యదర్శిగా పనిచేసారు. హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు వ్యవస్థాపకుల్లో బూర్గుల ప్రముఖులు. పార్టీ తరపున ఆయన అనేక కార్యక్రమాలకు నేతృత్వం వహించాడు. 1931లో నల్గొండ జిల్లా దేవరకొండలో జరిగిన ఆంధ్రమహా సభకు బూర్గుల అధ్యక్షత వహించారు. శాసనోల్లంఘన ఉద్యమం లోను, క్విట్ ఇండియా ఉద్యమం లోను పాల్గొని కారాగార వాసం అనుభవించారు. 1948లో పోలీసు చర్య తరువాత హైదరాబాదు రాష్ట్రం ఏర్పాటు అయి, వెల్లోడి ముఖ్య మంత్రిగా సైనిక ప్రభుత్వం ఏర్పడినపుడు, ఆయన రెవిన్యూ, విద్యాశాఖల మంత్రి అయ్యారు. రెవెన్యూ మంత్రిగా వినోబాభావే ప్రారంభించిన భూదానోద్యమానికి చట్టబద్ధత కల్పించారు.

1952లో మొదటిసారి హైదరాబాదు రాష్ట్రానికి ఎన్నికలు జరిగిపుడు, మహబూబ్ నగర్ జిల్లాలోని షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి హైదరాబాద్ శాసనసభకు ఎన్నికయ్యారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి అయ్యారు. పూర్తి మెజారిటీ లేకున్ననూ, మంత్రివర్గంలో సంపూర్ణ సహకారం లేకున్ననూ, పరిపాలన దక్షుడైన ముఖ్య మంత్రిగా పేరుగాంచారు.

1956లో హైదరాబాదు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలను విడదీసి, కోస్తా, రాయలసీమ లతో కలిపి ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు అయినపుడు, కొత్త రాష్ట్రానికి నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి కాగా, బూర్గుల, కేరళ రాష్ట్రానికి గవర్నరుగా నియుక్తులై, 1960 వరకు కేరళ గవర్నరుగా పనిచేసి, తరువాత 1962 వరకు ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా కొనసాగారు. 1948 జనవరిలో ప్రభుత్వ ఏజెంట్ జనరల్‌గా హైదరాబాద్ వచ్చిన కె.యం. మున్షీని నిజాం ఆజ్ఞలకు విరుద్ధంగా అందరికన్నా ముందే సందర్శించి పాలకుల ఆగ్రహానికి గురయ్యారు. ఆ సంవత్సరంలోనే హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నాయకులై ప్రజా ఉద్యమానికి సారథ్యం వహించారు.

హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం కావడానికి కృషి సల్పిన తీరు విశేషమైనది. రాజకీయ రంగంలోనే కాకుండా సాంఘిక సాంస్కృతిక రంగాల్లో ఆయన చేసిన సేవ ప్రత్యేకమైనది. ఖాదీ బోర్డు విచారణ సంఘం, మధ్యప్రదేశ్ విషయ పరిశీలన సంఘం, ఆంధ్రప్రదేశ్ భారత్ సేవక సమాజం అధ్యక్షులుగా ఉన్నారు. చరిత్ర, శాస్త్ర విజ్ఞానాల తెలుగు ఉర్దూ అకాడమీ, భారతీయ విద్యాభవన్, ప్రశాంతి విద్వత్ పరిషత్ అధ్యక్షులుగా విశేష సాంస్కృతిక సేవలందించారు. క్లాసికల్ లాంగ్వేజి కమిషన్ సభ్యులుగా, దక్షిణ భారత హిందీ ప్రచార సభ, సంస్కృత పరిషత్‌ల ఉపాధ్యక్షులుగా భాషా సేవలు అందించారు. ఆయన అనేక భాషలలో నిష్ణాతులు. అవన్నీ ఆయన సొంతంగా, ఆసక్తితో నేర్చుకున్నవే.

అర్ధరాత్రి వరకు ఫైళ్లలో నిమగ్నమై, తర్వాత బూర్గుల సంస్కృతంలో మునిగి తేలేవారు. బూర్గుల బహు భాషావేత్త, సాహితీవేత్త. తెలుగు, హిందీ, ఆంగ్లం, కన్నడ, మరాఠీ, ఉర్దూ, పారశీక, సంస్కృత భాషల్లో బూర్గులకు ప్రావీణ్యం ఉంది. మహారాష్ట్రలో చదివే రోజుల్లోనే ఆంగ్లంలో కవితలు, సానెట్లు, వ్యాసాలు రాసి కాలేజీ సంచికలో ప్రచురించారు. థామస్ గ్రే ఎలిజీని 'మృత సంస్కృతి' పేరుతో స్వతంత్ర రచన అనిపించే విధంగా అనువదించారు. ఆంగ్ల భాషలో ఆయన స్వయంగా రచించిన భావగీతాలు 'ద డ్రీమ్ ఆఫ్ పొయెట్రీస్ అండ్ అదర్ పోయెమ్స్' పేరుతో వెలువడ్డాయి. పారశీక వాఙ్మయ చరిత్ర ఆయన రచనలలో పేరు పొందినది. జగన్నాథ పండితరాయల లహరీ పంచకమును, శంకరాచార్యుల సౌందర్య లహరి, కనకధారా స్తవమును తెలుగులోకి అనువదించారు. కృష్ణ శతకం, సంస్కృతంలో శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం, శారదస్తుతి, గౌరీస్తుతి, వాణీస్తుతి, లక్ష్మీస్తుతి, శ్రీకృష్ణాష్టకం, రెడ్డి రాజుల కాలం-మత సంస్కృతులు (పరిశోధనా వ్యాసం) మొదలైనవి ఆయన ఇతర రచనలు. అయన రచించిన వ్యాసాలు 'సారస్వత వ్యాస ముక్తావళి' పేరుతో అచ్చయింది. పండిత రాజ పంచామృతం, కృష్ణశతకం, వేంకటేశ్వర సుప్రభాతం, నర్మద్‌గీతాలు, పుష్పాంజలి, తొలిచుక్క (కవితలు), నివేదన (కవితలు), పారశీక వ్యాయ చరిత్ర మొదలైన గ్రంథాలు వెలువరించడమే కాకుండా ఎన్నో కావ్యాలకు పీఠికలు రాశారు. అనువాద రచనలు కూడా చేశారు. వానమామలై, కాళోజీ, దాశరథి, నారాయణరెడ్డి ప్రోత్సాహంతో 'తెలంగాణ రచయితల సంఘం' ఏర్పాటు చేసి సాహితీలోక ప్రసిద్ధులైనారు. ఆయనకు1953లో ఆంధ్ర విశ్వ విద్యాలయం అయనకు డాక్టర్ ఆఫ్ లిటరేచర్ గౌరవపట్టాను ప్రదానం చేసింది. 1956లో ఉస్మానియా విశ్వ విద్యాలయం డాక్టర్ ఆఫ్ లాస్ అనే పట్టాను ఇచ్చింది. బూర్గుల 1967, సెప్టెంబర్ 14 న గుండె పోటుతో మరణించారు.

# వాటాల కోసం ఎమ్మెల్యే డిమాండ్

ఒంగోలు, మార్చి 13, ఏపీలో కొందరు ఎమ్మెల్యేల వ్యవహార శైలి వివాదాస్పదంగా మారుతోంది. అనవసర విషయాల్లో జోక్యం వద్దు అంటూ సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినా సరే కొందరు ఎమ్మెల్యేలు పెడచెవిన పెడుతున్నారు. అధినేత ఆదేశాలను పట్టించుకోవడం లేదు. తాజాగా ఓ ఎమ్మెల్యే వ్యవహార శైలి వివాదాస్పదం అవుతోంది. తన నియోజకవర్గంలో జరుగుతున్న రామాయపట్నం పోర్టు పనుల్లో తనకు వాటాలు కావాల్సిందేనని ఆ ఎమ్మెల్యే తేల్చి చెప్పారు. అయితే అందుకు ఆ కాంట్రాక్టు సంస్థ నిరాకరించడంతో తన ప్రతాపాన్ని చూపుతున్నారు. పోర్టు నిర్మాణానికి తరలిస్తున్న కంకర, ఇసుక లారీలను అడ్డగిస్తున్నారు. తప్పుడు కేసులతో వేధింపులకు దిగుతున్నారు. ప్రతి ట్రిప్పునకు వెయ్యి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఈ వివాదం సీఎం కార్యాలయానికి చేరింది. సీఎంవో నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చిన ఆ ఎమ్మెల్యే వెనక్కి తగ్గడం లేదు. దందాను కొనసాగిస్తుండడం హాట్ టాపిక్ అవుతోంది.రామాయపట్నం పోర్టు నిర్మాణం పై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. పనులను శరవేగంగా పూర్తి చేయాలని ప్రయత్నిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పోర్టు నిర్మాణంలో దందా జరిగింది. అది పనులపై ప్రభావం చూపింది. ఆ పరిస్థితి లేకుండా చూస్తామని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. స్వయంగా టిడిపి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సరికొత్త దందాకు దిగినట్లు టిడిపి అనుకూల మీడియాలోనే ప్రచారం ప్రారంభమైంది. పోర్టు నిర్మాణ పనుల్లో తనకు వాటా ఇవ్వాలని ఇంటూరి గత కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే అందుకు సదరు కాంట్రాక్టు సంస్థ సమ్మతించలేదు. దీంతో ఇంటూరి తన ప్రతాపాన్ని చూపడం మొదలుపెట్టారు. భయపెట్టి అయినా సరే కాంట్రాక్టు సంస్థను దానికి తెచ్చుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. పోర్టు నిర్మాణాల కోసం కంకర, ఇసుక తెస్తున్న లారీలకు అడ్డం పడ్డారు. నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ వెళ్లకుండా చేయడం ద్వారా నిర్మాణ సంస్థను తన దారికి తెచ్చుకోవాలన్నది ఆయన లక్ష్యంగా కనిపిస్తోంది.వాటాల కోసం పెద్ద డిమాండ్లు తెరపైకి తెచ్చారు ఇంటూరి నాగేశ్వరరావు అవి వర్కౌట్ కాకపోయేసరికి.. నయా దందాకు దిగారు. కాదంటే ఒక్కో లారీ ట్రిప్పునకు వెయ్యి రూపాయల చొప్పున తనకు చెల్లించాలని డిమాండ్ చేశారు. అయితే సదరు సంస్థ ఒప్పుకోకపోవడంతో పోలీసులను అడ్డం పెట్టుకొని లారీలను రోడ్డుపై నిలిపివేయిస్తున్నారు. తప్పుడు కేసులు పెడుతున్నారు. పోర్టు పనులు ముందుకు సాగకుండా అరాచకం సృష్టిస్తున్నారు. అయితే జిల్లాలో జరుగుతున్న ఈ దందా గురించి ప్రకాశం జిల్లా నేతలు ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. చాలామంది ఇప్పటికే నేరుగా ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. దీనిపై సీఎంఓ సీరియస్ గా స్పందించింది. జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. అయితే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అరాచకం మాత్రం ఆగలేదని తెలుస్తోంది. దీనిపై సీఎం చంద్రబాబు ఎలా స్పందిస్తారో

# ఉమా బిరాదర్కు భారత్ సమాజ్ భూషణ్ పురస్కారం

## ఉమా బిరాదర్కు భారత్ సమాజ్ భూషణ్ పురస్కారంతో సత్కరిస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ తదితరులు



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ సంఘ సేవకురాలు ఉమా బిరాదర్కు ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ ప్రతిష్టాత్మక భారత్ సమాజ్ భూషణ్ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం, సీఎస్ఎం టీవీ9 ఛా నెల్ 15వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, గౌరవ అతిథిగా భజ రంగ్ సేన తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎన్ఆర్ లక్ష్మణవులు పాల్గొని ఉమా బిరాదర్కు అత్యంత ప్రతిష్టాత్మకమైన భారత్ సమాజ్ భూషణ్ పురస్కారంతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి ఉమా బిరాదర్ వివిధ



రూపాల్లో సేవలందించ డం అభినందనీయమన్నారు. అహర్నిషలూ సమాజ అభ్యున్నతికై నిస్వార్ధంగా పాటుపడుతున్న ఉమా బిరాదర్కు నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని స = మాజానికి సేవలందించాలని పిలుపునిచ్చారు. సమాజానికి ఉమా బిరాదర్ అందిస్తున్న సేవలను గుర్తించి భారత్ సమాజ్ భూషణ్ పురస్కారంతో సత్క రించడం సముచితమన్నారు. ఈ సందర్భంగా సీఎస్ఎం టీవీ9 ఛానెల్ చీఫ్ ఎడిటర్ సత్యనారాయణ జాదవ్, సీఎస్ఎం టీవీ9 ఛానెల్ ఎండీ ప్రియాంక జాదవ్లు ఉమా బి రాదర్కు శాలువాతో ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భజరంగ్సేన ప్రతినిధులు ప్రభు బిరా దర్, సురేందర్ సురా నా తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని అయినా... మురికి వాడే...

విజయవాడ, మార్చి 12, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగి 11ఏళ్లు పూర్తయ్యాయి. హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు ముగిసి ఏడాది సమీపిస్తోంది. విభజన గాయాలు ఇంకా పచ్చిగానే ఉన్నాయి. పదేళ్లలో హైదరాబాద్ స్థాయిలో కాకపోయినా కనీసం ఓ మాదిరి నగరాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ పదేళ్లలో అభివృద్ధి చేసుకోలేక పోయింది. విజయవాడ నగరానికి పొరుగునే ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నగరం అమరావతి ఉంది. అమరావతి కోసం వేల కోట్లు ఖర్చు చేస్తున్నా విజయవాడ రూపు రేఖలు మార్చే ప్రయత్నాలు మాత్రం జరగవు. విభజన తర్వాత పదేళ్లుగా విజయవాడ కేంద్రంగానే పాలనా వ్యవహారాలు సాగుతున్నా దానిని బాగు చేసే ఆలోచన మాత్రం పాలకుల్లో కనిపించడం లేదు. 2014 ఫిబ్రవరిలో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన జరిగిన తర్వాత జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఏపీలో అధికారంలోకి వచ్చింది. కేంద్ర, రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ఆంధ్రప్రదేశ్ తలరాత మారిపోతుందని అంతా భావించారు. 2014 డిసెంబర్లో రాజధాని ప్రాంతంపై స్పష్టత వచ్చిందిముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి చంద్రబాబు విజయవాడ కేంద్రంగానే రాజధాని కార్యకలాపాలు సాగుతాయని క్లారిటీతో ఉన్నారు. రాజధాని ఎక్కడ ఏర్పాటవుతుందనే స్పష్టత దాదాపు ఆర్నెల్ల తర్వాత వచ్చినా చంద్రబాబు మాత్రం విజయవాడ కేంద్రంగానే పాలనా వ్యవహారాలు చక్కబెట్టడానికి మొగ్గు చూపారు. హైదరాబాద్ నుంచి పాలనా వ్యవహారాలు నడిపించడం సరికాదనే ఉద్దేశంతో 2014లోనే విజయవాడలో నిర్మించిన పులిచింతల ఎస్ఈ కార్యాలయంలో సిఎం క్యాంపు కార్యాలయంగా మార్చారు. మొదట్లో దానిని అప్పటి జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా కార్యాలయంగా చంద్రబాబు ప్రారంభించారు. ఆ తర్వాత దానినే సిఎం క్యాంపు కార్యాలయంగా మార్చుకున్నారు. దాదాపు ఏడాదిన్నర పాటు విజయవాడలో ఇరిగేషన్ క్యాంపు కార్యాలయంలోనే సిఎంఓ నడిచింది. చంద్రబాబు ఉండవల్లి మకాం మార్చిన తర్వాత కొంత కాలం పాటు దానిని ఏపీ హైకోర్టుగా వినియోగించారు. ఆ తర్వాత దానిని గవర్నర్ బస చేయడానికి వీలుగా రాజ్భవన్ చేశారు. 2014-19 మధ్య కాలంలో విజయవాడలో అంతకు మించి పెద్దగా మార్పు ఏమి రాలేదు. 2015 మే తర్వాత హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యాలయాలను విజయవాడ తరలించాలని నిర్ణయించడంతో నగరంలోని పలు ప్రాంతాల్లో కమిషనరేట్లు, ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. విజయవాడ శివార్లలో ఉన్న ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, తాడేపల్లి, ప్రసాదం పాడులో అద్దె భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటయ్యాయి. మరికొన్ని కార్యాలయాలను విజయవాడ బస్టాండ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేశారు. పదేళ్లుగా అద్దె భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు సాగుతున్నాయి. పదేళ్లలో ప్రభుత్వ శాఖలు చెల్లించిన అద్దెలతో ఈ పాటికి వాటికి సొంత భవనాలు సమకూరి ఉండేవి. అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని పట్టించుకోలేదు. పదేళ్లుగా విజయవాడ కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ పరిపాలనా వ్యవహారాలు సాగుతున్నా విజయవాడ నగరంలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. 2002-2003లో చివరి సారి విజయవాడలో రోడ్లను విస్తరించారు. ఆ తర్వాత 2016 పుష్కరాల సమయంలో మరికొన్ని రోడ్లను విస్తరించారు. 2014లో, 2024లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు ఏర్పాటైన ప్రత్యేకంగా విజయవాడ నగరాభివృద్ధి కోసం ఒక్క రుపాయి కూడా ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయలేదు. వరద నీటి ముంపు నివారణ కోసం కేంద్రం ఇచ్చిన వెయ్యి కోట్లను వరదలు రాని ప్రాంతాల్లో మురుగు నీటి కాల్వల కోసం ఖర్చు పెట్టేశారు. అవి కూడా అసంపూర్ణంగా ముగిశాయి. రాష్ట్ర విభజన తర్వాత విజయవాడలో పట్టణీకీకరణ విపరీతంగా పెరిగింది. నగరంలో రద్దీ పెరిగింది. కానీ అభివృద్ధి జాడలు మాత్రం లేవు. ఇప్పటికీ ప్రభుత్వం సభలు సమావేశాలు పెట్టుకోవాలంటే ప్రైవేట్ హోటళ్లనే ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉంది. రాజధాని స్థాయి నగరంగా విజయవాడ ఎదిగినా అందుకు తగ్గ ఏ హంగు ఆర్భాటం అక్కడ కనిపించవు. అందుకే ఆలిండియా సర్వీస్ అధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు పదేళ్లుగా శుక్రవారం మధ్యాహ్నం మాయమై సోమవారం ప్రత్యక్షం అవుతుంటారు.

విజయవాడ, గుంటూరు, తెనాలి, మంగళగిరి పట్టణాభివృద్ధి సంస్థగా ఉన్న ఉడాను రాజధాని నిర్మాణం కోసం సీఆర్డిఏగా మార్చారు. ఈ క్రమంలో సీఆర్డిఏ అంటే అమరావతి మాత్రమే అన్నట్టు మారిపోయింది. మిగిలిన పట్టణాల్లో అభివృద్ధి ఊసు లేకుండా పోయింది. సీఆర్డిఏ పరిధిలో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 56 మండలాలు ఉంటే రాజధాని నిర్మాణం కోసం భూమిలిచ్చిన 29 గ్రామాలు తప్ప మరో ధ్యాస లేకుండా పోయిందని సీపీఎం నాయకుడు చిగురుపాటి బాబు రావు ఆరోపించారు. సీఆర్డిఏ చట్టంలో ఇండస్ట్రియల్, ఇన్ ఫ్రా స్ట్రక్చర్, సీఆర్డిఏ పరిధిలోని నగరాలు, పట్టణాల అభివృద్ధి కోసం పదేళ్లలో ప్రత్యేకంగా ఏమి ఖర్చు చేయలేదని గుర్తు చేశారు. 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు రాజధాని ప్రాంతంలో శాశ్వత నిర్మాణాలు చేపట్టినా వాటిని తాత్కలిక రాజధానిగా చెప్పుకుంటూ వచ్చారు. అంతర్జాతీయ సంస్థల డిజైన్లు, దేశ విదేశాల్లో పర్యటనలు, ప్రపంచ స్థాయి నగర నిర్మాణం కోసం తపించారు. ఈ క్రమంలో విజయవాడ, గుంటూరు నగరాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టలేదు. దీంతో కనీసం మధ్య స్థాయి నగరాలుగా కూడా అవి ఎదగలేకపోయాయి. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విజయవాడ మరో రకమైన గండాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. చంద్రబాబు ప్రారంభించిన అమరావతి నిర్మాణాన్ని కొనసాగించడానికి ఇష్టపడని వైసీపీ అధ్యక్షుడు జగన్, విశాఖపట్నాన్ని గమ్యస్థానంగా మార్చుకోవాలని భావించారు. కాస్మోపాలిటిన్ కల్చర్ ఉన్న విశాఖతో ఆంధ్రప్రదేశ్ ఎక్కువ అభివృద్ధి చెందుతుందని భావించారు. దీంతో అమరావతి ఐదేళ్లు పక్కకు పోయింది. అదే సమయంలో ఐదేళ్లుగా విజయవాడ పొరుగునే ఉంటున్నా నగరాన్ని అభివృద్ధి చేయడం, పరిశ్రమల్ని ఆకర్షించడం, ఉపాధి కల్పించే ప్రాజెక్టులు విజయవాడకు తీసుకు రావడం వంటివి ఏమి జరగలేదు. ఇలా టీడీపీ అధికారంలో ఉన్నపుడు, వైసీపీ హయంలోను విజయవాడ నష్టపోయింది.

2014- 19 మధ్య కాలంలో విజయవాడ కేంద్రంగా రియల్ ఎస్టేట్ బూమ్ విపరీతంగా పెరిగింది. ఆరేళ్లుగా అది కోలుకోలేదు. గత ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా విజయవాడ మార్కెట్లో స్తబ్ధత పోలేదు. పెట్టుబడుల్లో అపనమ్మకం, అనిశ్చితి కొనసాగుతున్నాయి. నిర్మాణాలు పూర్తైనా రెండు మూడేళ్లుగా ఖాళీగా ఉన్నవి గణనీయంగా ఉన్నాయి. అమరావతి నిర్మాణానికి చాలా సమయం ఉందని చంద్రబాబు భావించడం, ఆ తర్వాత అమరావతి కాకుండా విశాఖ వెళ్లిపోవాలని జగన్ భావించడం రెండూ విజయవాడను తీవ్రంగా దెబ్బతీశాయి. పొరుగు రాష్ట్రాల్లో మాదరి ఏపీలో కళ్లు జిగేల్ అనిపించే స్థాయిలో కాకున్నా కనీసం ఓ మోస్తరు అభివృద్ధి కూడా జరగలేదు. దీంతో ఇప్పటికి ఉపాధి కోసం హైదరాబాద్, బెంగుళూరు, చెన్నైలకు వెళ్లిపోవాల్సిన పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాలేదు. మూడేళ్లలో అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం వేల కోట్లను ఖర్చు చేస్తోంది. అందులో పదో వంతు ఖర్చుతో మరో రెండు, మూడు నగరాల్లో చేపట్టాల్సిన అవసరం ఉంది. ఆంధ్ర ప్రదేశ్లో డబ్బులు పెట్టాలనుకునే పెట్టుబడిదారుల కళ్లకు జిగేల్మని కనిపించే ఒక పెద్ద నగరం, స్థిరమైన నగరం కనిపించడం లేదు. అమరావతితో పాటు విశాఖపట్నం, రాయలసీమ ప్రాంతాలకు మరో నగరాన్ని అభివృద్ధి చేయాల్సిన ఉంది. ఈ దిశగా ఎలాంటి ప్రయత్నాలు జరగడం లేదు.

# సగం మందికి మెట్రోకు దూరమే



విజయవాడ, మార్చి 12, ఆంధ్రప్రదేశ్కు విభజన హామీల్లో భాగమైన విజయవాడ, విశాఖ మెట్రో ప్రాజెక్టుల డిపిఆర్లో విజయవాడ నగరంలో ప్రతిపాదించిన అలైన్మెంట్ చర్చనీయాంశంగా మారింది. విజయవాడలో సగం నగరాన్ని పూర్తిగా విస్మరించి తొలిదశ మార్గాన్ని ప్రతిపాదించడంతో దాని అసలు లక్ష్యం ఎంత మేరకు సాధ్యమవుతుందనే చర్చ జరుగుతోంది. విజయవాడ మెట్రో ప్రాజెక్టు ప్రతిపాదనలకు పదేళ్లు నిండి పోయాయి. ఢిల్లీ మెట్రో పాజెక్టుతో పాటు కొంకణ్ రైల్వే ప్రాజెక్టుల్ని తీర్చిదిద్దిన శ్రీధరన్ నేతృత్వంలో తొలిదశలో విజయవాడ మెట్రో చర్చలు నడిచాయి. ఆ తర్వాత విజయవాడ మెట్రో చర్చల నుంచి శ్రీధరన్ తప్పుకున్నారు. ఆయన స్థానంలో హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టులో కీలకంగా పనిచేసిన రామకృష్ణా రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. విజయవాడ మెట్రో ప్రాజెక్టు కసరత్తు మొదట్లో శరవేగంగా జరిగినా ఆ తర్వాత భూ సేకరణ సమస్యతో వెనకడుగు వేసింది. విజయవాడ నగరంలో మెట్రోకు అవసరమైన స్థల సేకరణపై స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రధానమైన మహాత్మగాంధీ రోడ్డు, ఏలూరు రోడ్డులో విలువైన భూముల్ని మెట్రో నిర్మాణం కోసం వదులు కోవడంపై అభ్యంతరాలతో ప్రాజెక్టు ఆలస్యమైంది. విజయవాడకు మెట్రో బదులు లైట్ మెట్రోతో పాటు తక్కువ భూసేకరణ అవసం అయ్యే రకరకాల ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ఈలోపు ఐదేళ్లు గడిచి 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి మెట్రో రైల్ ప్రాజెక్టును పూర్తిగా పక్కన పెట్టేసింది. విభజన హామీల్లో భాగంగా కేంద్రం నుంచి విజయవాడ, విశాఖలకు మెట్రో ప్రాజెక్టులు రావాల్సి ఉన్నా వాటిని పట్టించుకోకుండానే మరో ఐదేళ్లు గడిచిపోయాయి. 2024లో మళ్లీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే విజయవాడ మెట్రోలో కదలిక మొదలైంది. విజయవాడ మెట్రో తొలినాళ్ల నుంచి నగరంలో ఓ ప్రాంతాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకుంటూ డిపిఆర్లు సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో నగరంలో అత్యంత రద్దీగా ఉండే పశ్చిమ ప్రాంతాన్ని మెట్రో ప్రాజెక్టులో విస్మరించారు. నగరంలోని పాతబస్తీ ప్రాంతాన్ని విస్మరించి ఈ ప్రణాళికలు రూపొందించారు. విజయవాడ నగరంలో చుట్టుపక్కల ఉన్న గ్రామాలను కలుపుకుని ప్రస్తుతం 15-20లక్షల జనాభా మాత్రమే ఉంది. నగరంలో ప్రధానమైన రెండు రోడ్లలో మాత్రమే మెట్రో కారిడార్ను ఏర్పాటు చేయనున్నారు. పండిట్ నెహ్రూ బస్ స్టేషన్కు కిలో మీటర్ లోపు దూరంలో ఉన్న దుర్గగుడి, పాతబస్తీ కాళేశ్వరరావు మార్కెట్, విజయవాడ రైల్వే స్టేషన్ పశ్చిమ భాగం వంటి వాటిని మెట్రో ప్రాజెక్టులో భాగం చేయలేదు. పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి మొదలై అక్కడే ముగిసే రెండు కారిడార్లలో ఎంత మంది ప్రయాణిస్తారనే సందేహాలు కూడా ఉన్నాయి. విజయవాడ రైల్వే స్టేషన్కు ప్రస్తుతం ఐదు మార్గాలు ఉన్నాయి. పశ్చిమం వైపు రెండు టెర్మినళ్లు ఉన్నాయి. రైల్వే స్టేషన్ నుంచి గమ్య స్థానాలకు వెళ్లాలనుకునే ప్రయాణికులు కిలో మీటర్ ప్రయాణించే మెట్రో ఎక్కే బదులు ప్రత్యామ్నయ మార్గాల్లో వెళ్లి పోతారు. నగరానికి పశ్చిమం వైపున ఉన్న పాతబస్తీ, భవానీ పురం, గొల్లపూడి, ఇబ్రహీం పట్నం ప్రాంతాల్లో పట్టణీకరణ పదేళ్లలో గణనీయంగా పెరిగింది. నగర జనాభాలో సగం మంది పశ్చిమ ప్రాంతంలో నివసిస్తారు. తాజా డిపిఆర్లో విజయవాడ పశ్చిమ ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించారు. విజయవాడలో ప్రధానంగా ఉపాధినిచ్చే రంగాల్లో ఆటో మొబైల్ రంగంతో పాటు సేవా రంగం ప్రధానమైనవి. ఈ క్రమంలో నిత్యం పెద్ద సంఖ్యలో ఉపాధి కోసం పశ్చి ప్రాంతం నుంచి తూర్పు వైపు ప్రయాణిస్తారు. ప్రస్తుత డిజైన్తో వారికి ఎలాంటి ఉపయోగం ఉండదు. బస్టాండ్ కూడలిగా మెట్రో కారిడార్లు మొదలైతే కాలేజీ విద్యార్థులకు తప్ప మిగిలిన వారికి పెద్దగా దానితో ఉపయోగం ఉండదు. విస్తృత ప్రయోజనాలు, ప్రజా రవాణా లక్ష్యాలను విస్మరించి కారిడార్లను డిజైన్ చేశారనే విమర్శలు ఉన్నాయి. తొలి దశలోనే ఎక్కువ మంది ప్రయాణికులకు ఉపయోగపడేలా కనెక్టివిటీ కల్పించడంలో విఫలం అయ్యారు.

విజయవాడ-అమరావతి మెట్రో రైల్ డీపీఆర్కు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే ఆమోదం తెలిపింది. విజయవాడ మెట్రో ప్రాజెక్టు ఫేజ్-1 లో కారిడార్ 1ఎ, 1బిగా నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టు మొత్తం 38.4 కి.మీ మేర నిర్మిస్తారు. విజయవాడ మెట్రో ప్రాజెక్టు డీపీఆర్ను మెట్రో రైల్ కార్పొరేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టు తొలి దశ పనులకు మొత్తం రూ.11,009 కోట్ల వ్యయం అంచనా వేసింది ప్రభుత్వం. భూసేకరణకు రూ.1152 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించేలా మెట్రో రైల్ కార్పొరేషన్ డీపీఆర్ సిద్ధం చేసింది. విజయవాడ మెట్రో ఫేజ్-2 మూడో కారిడార్ను దాదాపు 27.75 కి.మీల మేర నిర్మించనున్నారు. విజయవాడ మెట్రో కారిడార్ 1ఎ లో గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్ స్టాండ్ వరకు, కారిడార్ 1బిలో పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు, మూడో కారిడార్ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి వరకు రెండు దశల్లో నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మూడు కారిడార్లలో సగం విజయవాడ నగరాన్ని పూర్తిగా వదిలేశారు. పాతబస్తీతో పాటు విజయవాడ సెంట్రల్ నియోజక వర్గంలో ఉన్న నివాస ప్రాంతాలకు మెట్రోలో భాగస్వామ్యం కల్పించలేదు.

# యాక్షన్.. రియాక్షన్...

తిరుపతి, మార్చి 13, వైసీపీ ప్రభుత్వం యాక్షన్కు ఇప్పుడు ఎన్ డీఏ ప్రభుత్వం రియాక్షన్. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చెలరేగిపోయి, తమను ఇబ్బంది పెట్టిన నేతల టార్గెట్గా పావులు కదుపుతున్నారనేది ఓపెన్ సీక్రెట్. వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులుగా పని చేసిన వారితో పాటు పార్టీని భుజానికెత్తుకుని.. అప్పటి ప్రతిపక్ష నేతలు చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్పై ఇష్టమొచ్చినట్లు మాట్లాడిన నేతలపై వరుస కేసులు బుక్ అవుతున్న పరిస్థితి. ఎవరికీ మినహాయింపు ఉండదన్నట్టుగా అడుగులు వేస్తోంది కూటమి ప్రభుత్వం. లేటెస్ట్గా మాజీ ఎంపీ విజయసాయికి ఏపీ సీఐడీ నోటీసులు ఇచ్చింది. రాజకీయ సన్యాసం తీసుకున్నప్పటికీ ఆయనను వదిలట్లేదన్న చర్చ జరుగుతోంది. కాకినాడ పోర్టు వాటాల బదిలీ ఇష్యూలో విచారణకు హాజరుకావాలంటూ విజయసాయిరెడ్డికి ఏపీ సీఐడీ నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్గా మారింది. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తర్వాత నెక్ట్స్ ఎవరు? అన్న ప్రశ్నకు సినీ నటుడు పోసాని కృష్ణమురళి అరెస్ట్తో సస్పెన్స్కు తెరదించినట్లు అయింది. ఇప్పుడు పోసాని తర్వాత ఉమ్మడి కృష్ణా లేదా రాయలసీమ నేతలు క్యూలో ఉండొచ్చన్న టాక్ వినిపిస్తుండగా.. ఎవరి ఊహలకు అందకుండా వైసీపీ మాజీ నేత విజయసాయిరెడ్డి కేసు తెరమీదకు వచ్చింది. కాకినాడ సీపోర్టు వాటాలను బలవంతంగా లాక్కున్నారనే ఆరోపణలపై గతేడాది డిసెంబర్లో విజయసాయిరెడ్డిపై కేసు నమోదైంది. ఈ కేసులో ఇప్పటికే ఈడీ విచారణను ఎదుర్కొన్న విజయసాయిరెడ్డికి ఇప్పుడు సీఐడీ నుంచి పిలుపు వచ్చింది. కాకినాడ సీపోర్టు యాజమాని కేవీ రావు ఫిర్యాదుతో విజయసాయిరెడ్డితో పాటు పలువురిపై కేసు నమోదైంది. అయితే ఈ విషయంపై దర్యాప్తు సంస్థలు ఫోకస్ చేయడంతో కాకినాడ పోర్టు వాటాలు దక్కించుకున్న అరబిందో కంపెనీ సీపోర్టు వాటాలను వెనక్కి ఇచ్చింది. పెద్దల సమక్షంలో రాజీ కుదిరినా, కేసు మాత్రం వాపసు తీసుకోకపోవడంతో సీఐడీ రంగంలోకి దిగింది. దాంతో వైసీపీ మాజీ నేతకు ఉచ్చు బిగించేలా అడుగులు వేస్తోందని అంటున్నారు. వాస్తవానికి కేసు రాజీ అయిన తర్వాత పోలీసు చర్యలు ఉండవని విజయసాయి భావించినట్లు చెబుతున్నారు. కానీ వాటాలు రిటర్న్ ఇవ్వడంతోనే ఇంకా ఇరికిపోయారన్న చర్చ జరుగుతోంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు విజయసాయిరెడ్డి చంద్రబాబుపై అడ్డగోలుగా మాట్లాడారని.. టీడీపీ నేతలను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని కూటమి నేతలు చెబుతున్నారు. కాబట్టి రాజకీయాల్లో ఉన్నా లేకున్నా అడ్డగోలుగా వ్యవహరించినోళ్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదంటున్నారు. కాకినాడ సీపోర్టు కేసే కాదు.. మాజీ స్పీకర్ కోడెల కేసు కూడా.. విజయసాయిరెడ్డి మెడకే చుట్టుకునేలా కనిపిస్తోంది. 2019లో కోడెల శివప్రసాదరావు సూసైడ్ చేసుకున్నారు. కోడెల ఆత్మహత్య వెనక అప్పటి వైసీపీ ప్రభుత్వం వేధింపులు ఉన్నాయని టీడీపీ నేతలు ఆరోపించారు. అలా రాజకీయ రచ్చ నడుస్తూ వచ్చింది. ఇంతలోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కేసు మళ్లీ లైమ్లైట్లోకి వచ్చేసింది. కోడెల ఆత్మహత్య వెనక వైసీపీ మాజీ నేత విజయసాయిరెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉన్నారని ఆరోపిస్తూ టీడీపీ నేతలు నరసరావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆరేళ్ల క్రితం నాటి కోడెల కేసు ఇప్పుడు మళ్లీ జీవం పోసుకుని ఏ మలుపు తిరుగుతుందోనన్న ఉత్కంఠ కొనసాగుతోంది. రాజకీయాలకు గుడ్బై చెప్పినప్పటికీ కాకినాడ పోర్టు వాటాల వ్యవహారం, కోడెల కేసు విజయసాయిరెడ్డికి తలనొప్పిగా మారే అవకాశం ఉంది. ఇక వైసీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు ఆరోపిస్తోంది కూటమి. ఈ విషయంపై ఏపీ అసెంబ్లీలో చర్చ జరిగిన తెల్లారే ఏసీబీ విచారణకు ఆదేశిస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. ఆడుదాం ఆంధ్రా కోసం గత ప్రభుత్వం రూ.120 కోట్లు విడుదల చేస్తే.. అందులో మేజర్ అమౌంట్ పక్కదారి పట్టినట్లు అలిగేషన్స్ చేస్తున్నారు టీడీపీ నేతలు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టినప్పుడు ఏపీ స్పోర్ట్స్ మినిస్టర్గా ఆర్కే రోజా ఉన్నారు. ఆమె టర్మ్లోనే పెద్దఎత్తున స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ వస్తున్నారు కూటమి నేతలు. ఇప్పుడు ఏసీబీ విచారణతో రోజా చుట్టూ ఉచ్చు బిగించే ప్రయత్నం జరుగుతోందన్న టాక్ వినిపిస్తోంది. రోజా కూడా వైసీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు, లోకేశ్, పవన్పై సెటైర్లు వేయడం వంటివి గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ అప్పుడప్పుడు ప్రెస్మీట్లు పెడుతూ కూటమి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ వస్తున్నారు. ఇలా గత సర్కార్ హయాంలో చెలరేగిన వారిపై వరుస కేసులు నమోదవుతూ వస్తున్నాయి. నెక్ట్స్ టార్గెట్ ఎవరో చూడాలి మరి.

# దువ్వాడ వాణి...అస్సలు తగ్గట్లేదుగా...

శ్రీకాకుళం, మార్చి 13, ఏపీలో పాపులర్ జంట ఎవరంటే దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి. సినీ సెలబ్రిటీస్ కి మించి విపరీతమైన పాపులారిటీ సాధించింది ఈ జంట. ఈ జంట కోసం మీడియా సైతం పరితపిస్తోంది. ఒకవైపు వ్యాపార విస్తరణలో ఉన్న ఈ జంట.. అప్పుడప్పుడు టీవీ ఇంటర్వ్యూలో కనిపిస్తోంది. జనాలకు వినోదం పంచుతోంది. టీవీ ఛానల్ లకు టీఆర్పి రేట్లు పెంచుతోంది. అందుకే వీరిని ఇంటర్వ్యూ చేసేందుకు మీడియా ఛానళ్ల సైతం క్యూ కడుతున్నాయి. మొన్న ఆ మధ్యన రిపీటేటెడ్ న్యూస్ ఛానల్ సైతం ఈ జంటను ఇంటర్వ్యూ చేసేందుకు విలువైన సమయాన్ని కేటాయించిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.అయితే తాజాగా ఓ ఛానల్ ఇంటర్వ్యూలో మాట్లాడారు దివ్వెల మాధురిముందుగా ఒంటరిగా వచ్చారు మాధురి. దువ్వాడ శ్రీనివాస్ రాకపోవడానికి సంబంధిత హోస్ట్ ప్రశ్నించారు. దువ్వాడ శ్రీనివాసుతో విభేదాలు వచ్చాయి అంటూ ఆరోపణలు వస్తున్నాయని.. అందుకే దువ్వాడ శ్రీనివాస్ రాలేదా అంటూ ప్రశ్నించారు. అయితే వెను వెంటనే తన సెల్ ఫోన్ తీసుకొని దువ్వాడ శ్రీనివాస్ కు ఫోన్ చేశారు మాధురి. ఎక్కడ ఉన్నారంటూ అడిగేసరికి.. సిటీలో ఉన్నానని చెప్పుకొచ్చారు. వెంటనే అక్కడకు రావాలా అంటూ ప్రశ్నించారు. అక్కడకు కొద్దిసేపటికే ఇంటర్వ్యూలో జాయిన్ అయ్యారు దువ్వాడ శ్రీనివాస్. ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను సైతం వెల్లడించారు. ప్రస్తుతం ఇవి వైరల్ అవుతున్నాయి.తమ అధినేత జగన్మోహన్ రెడ్డి తమను పక్కన పెట్టారన్న ఆరోపణల్లో అస్సలు నిజం లేదన్నారు దువ్వాడ. తనకు అపాయింట్మెంట్ ఇవ్వలేదన్న వార్తల్లో నిజం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి తమ వ్యక్తిగత జీవితం అని చెప్పుకున్నారే తప్ప.. ఎప్పుడు కలుగజేసుకున్న దాఖలాలు లేవని కూడా తేల్చి చెప్పారు దువ్వాడ శ్రీనివాస్. అదే సమయంలో మాధురి తన ఇంటర్వ్యూలో సంచలన విషయాలు బయట పెట్టారు. త్వరలో తాను సినిమాల్లోకి రాబోతున్నట్లు కూడా చెప్పుకొచ్చారు. కే జి ఎఫ్ తరహాలో సినిమా చేస్తానని కూడా తేల్చేశారు. దువ్వాడ శ్రీనివాస్ రాక మునుపే.. తన నటన కౌశల్యంతో మెప్పించారు. అటు ఇటుగా వాక్ చేస్తూ అలరించారు. ఎట్టి పరిస్థితుల్లో తగ్గేదేలే అంటూ తెగేసి చెప్పారు

**ఏ క్షణమైనా దువ్వాడ అరెస్ట్...**

వైఎస్ఆర్ కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను పోలీసులు అరెస్టు చేయనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే ఆయన అరెస్టు తప్పదని సమాచారం. ఏ క్షణంలోనైనా ఆయనను అరెస్టు చేసే అవకాశం ఉందని అధికారిక వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో దువ్వాడ శ్రీనివాస్ పై కేసులు నమోదవుతున్నాయి. ఉభయగోదావరి జిల్లాలతో పాటు ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో దువ్వాడ శ్రీనివాస్ పై జనసేన నేతలు కేసులు పెట్టారు.ప్రభుత్వ హయాంలో అప్పటి జనసేన అధినేత, ఇప్పటి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై పలుమార్లు దూషించారు దువ్వాడ శ్రీనివాస్. పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై కూడా మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. ఆయనపై తిట్లు అందించారు కూడా. అయితే అప్పట్లో జనసేన నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడంతో ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అయితే ఇటీవల అసెంబ్లీ సమావేశాలకు జగన్మోహన్ రెడ్డి తో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కొద్దిసేపు ఉండి బయటకు వెళ్ళిపోయారు.

ఈ సందర్భంలో కూడా దువ్వాడ శ్రీనివాస్ పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. వాటిపైనే జనసేన నేతలు రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు దువ్వాడ శ్రీనివాస్ పై కేసులు నమోదయ్యాయి.ఇటీవల అసెంబ్లీ సమావేశాలకు హాజరైనప్పుడు పవన్ కళ్యాణ్ కనిపించలేదని.. ఆయన మారువేషంలో ఉండిపోయారని ఎద్దేవా చేశారు దువ్వాడ శ్రీనివాస్. అంతటితో ఆగకుండా అసెంబ్లీలో మాట్లాడకుండా ఉండేందుకు చంద్రబాబు నెలకు 50 కోట్ల రూపాయల చొప్పున పవన్ కళ్యాణ్ కు చెల్లిస్తున్నట్లు సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా జనసేన నేతలు రియాక్ట్ అయ్యారు. అరెస్టుకు సిద్ధంగా ఉండాలని దువ్వాడ శ్రీనివాస్ కు సవాల్ చేశారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దువ్వాడ చేసిన వ్యాఖ్యలు, తాజాగా చేసిన కామెంట్స్ పై పెద్ద ఎత్తున కేసులు నమోదవుతున్నాయి. ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన మరుక్షణం దువ్వాడ శ్రీనివాస్ అరెస్టు తప్పదని ప్రచారం జరుగుతోంది.ఇప్పటికే వల్లభనేని వంశీ మోహన్ అరెస్టు అయ్యారు.

రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆయనపై కేసుల మీద కేసులు నమోదవుతున్నాయి. మరోవైపు పోసాని కృష్ణ మురళి అరెస్టు కూడా జరిగింది. ఆయనపై సైతం కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. ఇటీవల ఆయనకు బెయిల్ లభించింది. ఈ తరుణంలో నెక్స్ట్ అరెస్టు ఎవరన్నది తెలియాల్సి ఉంది. కానీ తాజా పరిణామాలు చూస్తుంటే దువ్వాడ శ్రీనివాస్ అరెస్ట్ ఖాయమని తెలుస్తోంది

# తల్లికి వందనానికి కండిషన్లు...

నెల్లూరు, మార్చి 13, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ను శాసనసభలో పెట్టారు. సంక్షేమ పథకాలకు కేటాయింపులు చేశారు. అయితే లేనిపోని పథకాలపై దృష్టి పెట్టకుండా.. ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చే పథకాలు, ప్రధానమైన వాటినే అమలు చేయాలని చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చారు.కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతోంది. పాలనతో పాటు సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. అయితే తొలి మూడు నెలల సొంత శాఖలపై పట్టు సాధించేందుకు మంత్రులు ప్రయత్నించారు. అదే సమయంలో కూటమి ప్రభుత్వం అమరావతి రాజధానితో పాటు పోలవరం ప్రాజెక్టుపై దృష్టి పెట్టింది. మధ్యలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు పల్లె పండుగ వంటి కార్యక్రమాలు నిర్వహణపై ఫోకస్ చేసింది. అయితే పాలన వరకు ఒకే కానీ సంక్షేమ పథకాల విషయంలో మాత్రం వెనుకబడింది. దీనిని గుర్తించిన సీఎం చంద్రబాబు ప్రజల్లో ప్రభావితం చేసే సంక్షేమ పథకాల అమలుకు నిర్ణయం తీసుకున్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ను శాసనసభలో పెట్టారు. సంక్షేమ పథకాలకు కేటాయింపులు చేశారు. అయితే లేనిపోని పథకాలపై దృష్టి పెట్టకుండా.. ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చే పథకాలు, ప్రధానమైన వాటినే అమలు చేయాలని చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చారు. సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల అభిమానాన్ని చూరగొనాలని చంద్రబాబు స్ట్రాంగ్ గా డిసైడ్ అయినట్లు సమాచారం. ముఖ్యంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి.. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో సానుకూలత మార్చుకోవాలని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. దీనిపై ఇప్పటికే అంతర్గత సర్వేలు కూడా పూర్తి చేసిన చంద్రబాబు ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పథకాన్ని అమలు చేయాలని చూస్తున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమ్మ ఒడి పేరిట పథకాన్ని అమలు చేసేవారు. ఇంట్లో ఒక పిల్లాడికి మాత్రమే పథకం వర్తింపజేశారు. ఏటా చదువుకు ప్రోత్సాహం కింద పదిహేను వేల రూపాయల మొత్తాన్ని అందించేవారు. అయితే తొలి సంవత్సరం వెయ్యి రూపాయలు కోత విధించారు. తరువాత ఏడాది రెండు వేల రూపాయలు తగ్గించేశారు.

అయితే తాము అధికారంలోకి వస్తే ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది చదువుకు 15000 రూపాయల చొప్పున అందిస్తామని హామీ ఇచ్చారు చంద్రబాబు. ఇప్పుడు ఆ హామీ అమలు చేసేందుకు సిద్ధపడుతున్నారు. అయితే ఈ పథకం అమలు చేస్తే ప్రజల్లో ఒక రకమైన మార్పు ఖాయమని.. కూటమి ప్రభుత్వం పట్ల సానుకూలత కూడా వస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికే అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. గ్రామాల్లో మౌలిక వసతులకు పెద్ద పీట వేస్తూ పనులు చేపడుతున్నారు. ఇంకోవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులు ఊపందుకుంటున్నాయి. ఒకవైపు అభివృద్ధి చూపిస్తూనే.. ఇంకోవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తే పాజిటివ్ రావడం ఖాయమని చంద్రబాబు బలంగా నమ్ముతున్నారు. అందుకే ఎంత కష్టమైనా ప్రధాన సంక్షేమ పథకాలను అమలు చేయాలని చూస్తున్నారు. మరి ఇందులో ఎంతవరకు సఫలీకృతం అవుతారో చూడాలి.

## వెయిట్ లాస్.. పాయె... ప్రాణం పోయె

తిరువనంతపురం, మార్చి 13, బరువు తగ్గాలనే ఉద్దేశంతో కేరళకు చెందిన 18 ఏళ్ల యువతి వాటర్ డైట్ ఫాలో అయిందట. అయితే సరైన అవగాహన లేకుండా చేసిన ఈ డైట్ ఆమె ప్రాణాలనే హరించింది. ఆమె చేసిన అతిపెద్ద బ్లండర్ మిస్టేక్స్ వల్లనే ఆమె చనిపోయిందని డాక్టర్లు చెప్తున్నారు. ఆ యువతి చేసిన తప్పులు ఏంటి? డైట్ చేస్తూ బరువు తగ్గాలనుకున్న వారు చేయకూడని తప్పులు ఏంటో? బరువు తగ్గడానికి డైట్ని ఫాలో అయ్యేవారు చేయాల్సిన పనులు ఏంటో ఇప్పుడు చూసేద్దాం. సోషల్ మీడియాలో ఓ డైట్ని చూసి ఓ యువతి దానిని ఫాలో అవ్వాలనుకుంది. ఆ డైట్ గురించిన పూర్తి వివరాలు తెలుసుకోకుండా.. వాటర్ డైట్ని ప్రారంభించింది. ఆరు నెలల నుంచి కేవలం నీటిని తీసుకుని.. తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో చనిపోయింది. షాకింగ్ విషయం ఏంటంటే ఆమె భారీ బరువు ఉంది.. అందుకే ఇలా చేసిందనుకోవడానికి కూడా లేదు. ఆమె కేవలం 24 కేజీలు మాత్రమే ఉందట. అయినా సరే బరువు తగ్గాలనే ఉద్దేశంతో ఆమె చేసిన ఈ పని అందరినీ షాక్కి గురి చేసింది. బరువు తగ్గాలనే ఉద్దేశంతో కేవలం నీటిని తీసుకోవడం ప్రారంభించి.. పూర్తిగా శరీరానికి కావాల్సిన పోషకాలు ఇవ్వడం మానేసిందట. అలాగే ఎక్కువసేపు వ్యాయామం చేయాలనే చూసేదట. దీనివల్ల ఆమె వీక్ అవుతున్నా సరే.. వైద్యుల దగ్గరకు వెళ్లకపోగా.. ఆ డైట్ ఫాలో అవ్వడం మాత్రం ఆపలేదట. దీంతో చనిపోవడానికి 12 రోజుల ముందు ఐసీయూలో చేరాల్సిన పరిస్థితి వచ్చింది. వెంటిలేటర్పై ఉంచినా ట్రీట్మెంట్కి ఆమె శరీరం సహకరించక కన్నుమూసింది. బరువు తగ్గడానికి డైట్ ఫాలో అవ్వాలనుకోవడం మంచి విషయమే. కానీ ఇక్కడ తెలియకుండా చాలామంది చేసే అతి పెద్ద మిస్టేక్ ఏంటి అంటే.. శరీరానికి కావాల్సిన పోషకాలు అందిస్తూ.. ఫుడ్ని కంట్రోల్ చేయడమే డైట్. కానీ దీనిని పక్కన పెట్టి.. శరీరానికి ఏమి కావాలో వాటిని అందించకుండా.. తీసుకునే ఆహారాన్ని కూడా పూర్తిగా కట్ చేస్తారు కొందరు. ఇదే ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని చెప్తున్నారు నిపుణులు. వీటిని ఫాలో అవ్వడం వల్ల బరువు తగ్గుతున్నాము అనుకుంటారు కానీ.. దానికన్నా ఎక్కువగా వీక్గా మారిపోతారని హెచ్చరిస్తున్నారు.సోషల్ మీడియాలో మీరు ఏ డైట్ గురించి తెలుసుకున్నా.. దానిని ఫాలో అవ్వాలనుకున్నా.. దాని గురించిన పూర్తి విషయాలు కచ్చితంగా తెలుసుకోవాలి. అలాగే మీ శరీరానికి ఆ డైట్ వర్క్ అవుట్ అవుతుందో లేదో నిపుణుల సలహాలు తీసుకోవాలి. లేదంటే మీరే వైద్యుల సహాయం తీసుకుని.. వారు ఇచ్చే డైట్ ప్లానింగ్ని ఫాలో అయితే ఆరోగ్యంగా బరువు తగ్గే అవకాశం ఉంటుంది. అంతేకానీ.. సోషల్ మీడియాలో ఎవరో చెప్పారు కదా అని వాటిని గుడ్డిగా ఫాలో అయితే మాత్రం ప్రాణాల మీదకి తెచ్చుకుంటారు. శరీరానికి కావాల్సిన పోషకాలను డైట్లో అందించాలి. మీరు చేసే డైట్లో అది కుదరక పోతే.. నిపుణుల సలహాలతో ఆ పోషకాలను సప్లిమెంట్స్ రూపంలో అయినా తీసుకోవాలి. డైట్లో ఏ ఫుడ్స్ని ఎక్కువగా తీసుకోవాలో.. ఏ ఫుడ్కి దూరంగా ఉండాలో తెలుసుకోవాలి. వాటి ప్రకారం సమతుల్యమైన డైట్ని తీసుకోవాలి. ఫుడ్ తీసుకోవడం మానేయడం డైట్ కాదు. శరీరానికి అవసరమైన ఫుడ్ని తగినంత మోతాదులో అందిచడమే నిజమైన డైట్.బరువు తగ్గడానికి డైట్ మేజర్ పాత్ర పోషించినా.. మీ లైఫ్ స్టైల్ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. మీ నిద్ర, మీరు చేసే పనులు, మీ జాబ్, స్ట్రెస్.. ఇలా ఎన్నో కారణాలు బరువు పెరిగేలా చేస్తాయి. కాబట్టి.. వాటన్నింటిపై కూడా ఫోకస్ చేయాలి. వ్యాయామం, మెడిటేషన్ కూడా మీ డైలీ రొటీన్లో భాగంగా ఉండాలి. శరీరానికి తగినంత నిద్ర కూడా అందించాల్సి ఉంటుందని మరిచిపోకూడదు. అప్పుడే మీరు హెల్తీగా బరువు తగ్గగలుగుతారు. ఏ డైట్ ఫాలో అవ్వాలనుకున్నా.. డైటీషియన్లు, నిపుణులు, వైద్యుల సహాయం కచ్చితంగా తీసుకోవాలని మరచిపోకండి. గుర్తించుకోవాల్సిన మరో విషయం ఏంటంటే.. అందరీ శరీరతత్వం ఒకేలా ఉండదు. కాబట్టి ఎవరికైనా ఓ డైట్ వర్క్ అయితే దానిని మీరు గుడ్డిగా ఫాలో అవ్వకండి. అలాగే వైద్యులు సూచించినా లేదా మీరు ఫాలో అయ్యే డైట్ కూడా మీకు రిజల్ట్స్ లేట్గా ఇవ్వొచ్చు. కాబట్టి కంగారు పడొద్దు. ఆలస్యంగా ఫలితాలు వచ్చినా.. మంచి ఫలితాలు వస్తాయి. ఎక్కడ మిస్టేక్స్ చేస్తున్నారో తెలుసుకుని.. వాటిని కరెక్ట్ చేసుకుని.. హెల్తీగా బరువు తగ్గేలా చూసుకుంటే మంచిది.

# సురక్షిత మంచినీరు ఎండమావేనా

భూమి మీద వృక్షాలు, జంతువులు మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. ఇది ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు నీరు ప్రాణాధారం. తొలి జీవిపుట్టుక నీటితోనే జరిగింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోవడంతో అతిపెద్ద సమస్యగా రూపుదాల్చింది.దేశంలోని 80% జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షిగా బయటపెట్టారు. దిగ్భాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళ్లు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశజనాభాలో 80 శాతానికి పైగా ప్రజలు భూమినుండి నీటిని పొందుతున్నారు. భూగర్భ జలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్‌శక్తి మంత్రిత్వ శాఖ చెబుతోంది.

తాగునీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయటపెట్టింది.ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతోఉన్న భూగర్భజలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భ జలాల్లోని విషం నగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగునీటికి ప్రధాన వనరులు. చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సి వస్తోందని రాజ్యసభ వెల్లడించింది. ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024 నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81 కోట్ల కుటుంబాలకు కుళాయి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా, అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీనికింద వచ్చే 5 సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించింది.దేశవ్యాప్తంగా జనాభా తాగుతున్న విషపూరిత మంచి నీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన అంశాలు: 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మియం లీటరుకు 0.003 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 16 రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో క్రోమియం లీటరుకు 0.05 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 18 రాష్ట్రాల్లోని 152 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో యురేనియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ సగటున 3 లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు. ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కనీసం 2 లీటర్ల నీరు తాగాలి. మీరు ప్రతిరోజూ 2 లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భ జలాల్లోని ఆర్సెనిక్, ఇనుము, సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక ఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులను సూచిస్తుంది. నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందిఅధిక మొత్తంలో క్రోమియం చిన్న ప్రేగులలో వ్యాపించే హైపర్ప్లాసియాకు కారణమవుతుంది, ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. తాగే నీటిలో యురేనియం అధికంగా ఉండటం వల్ల కిడ్నీవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తం మీద విషపూరిత మంచినీళ్లు తాగుతూ దేశజనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. ఫలితంగా అనారోగ్య భారత్ దిశగా పాలకులు దేశాన్ని తీసుకెళుతున్న పరిస్థితి నెలకొంది.

అరవై శాతం దేశజనాభా నీళ్లు లేక నానాయాతనలు పడుతున్నారని, ప్యూరిఫైడ్ వాటర్ అందక ఏటా దాదాపు రెండు లక్షల మంది చనిపోతున్నారని గతంలో నీతిఆయోగ్ వెల్లడించింది. 2030 నాటికి ఇప్పుడు ఉన్న నీటికి రెండింతల డిమాండ్ అవసరమవుతుందని అంచనా వేసింది.2030 నాటికి దేశ జనాభాలో 40 శాతం మందికి గొంతు తడుపుకోవడానికి నీళ్లే దొరకని పరిస్థితి వస్తుందని 'కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ (సిడబ్ల్యుఎంఐ)' రిపోర్ట్ కూడా గతంలో వెల్లడించింది. మూడేళ్ల క్రితం నాటి నివేదిక ప్రకారం నీళ్లకు సంబంధించి దేశం డేంజర్ జోన్‌లో ఉంది. ఈ సంక్షోభం నుంచి బయటపడటానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరింది. యుద్ధప్రాతిపాదికన వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌ను పక్కాగా అమలు చేయాలని సూచించింది. మంచినీళ్లు దొరక్కపోవడంతో చాలా మంది కలుషిత నీళ్లనే తమకు తెలిసిన పద్ధతిలో శుద్ధి చేసుకుని తాగుతున్నారు. దీంతో ప్రతి ఏడాది రెండు లక్షల మంది కలుషిత నీళ్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అడుగంటిపోతున్న గ్రౌండ్ వాటర్‌ను సిడబ్ల్యుఎంఐ సీరియస్‌గా తీసుకుంది. గ్రౌండ్ వాటర్‌ను అదే విధంగా వ్యవసాయానికి అవసరమైన నీళ్లను పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.

# నష్టాల్లో ఐటీ స్టాక్స్...

ముంబై మార్చి 13, భారత ఐటీ కంపెనీల షేర్లు నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. అమెరికా మార్కెట్లు సోమవారం కుప్పకూలడంతో దేశీయ టెక్ స్టాక్స్ పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోంది. డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార టారిఫ్‌ల ప్రకటన, అమలుతో అమెరికాలో మాంద్యం వస్తుందనే కొత్త భయాలు నెలకొన్నాయి.

ఈ క్రమంలో అక్కడి స్టాక్ మార్కెట్లో పడిపోతున్నాయి. అలాగే అమెరికా మాంద్యంలోకి వెళ్లే అవకాశం ఉందా అన్న ప్రశ్నకు ట్రంప్ సమాధానం దాటవేయడం ఇన్వెస్టర్లను తీవ్ర భయాందోళనకు గురి చేస్తోంది. అగ్రరాజ్యంలో ఆర్థిక వృద్ధి మందగించిన క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రతికూల పడుతోంది. అమెరికా స్టాక్ మార్కెట్ల పని తీరుపైనే భారత ఐటీ స్టాక్స్ ఆధారపడి ఉంటాయి.అమెరికా వృద్ధి నెమ్మదించినట్లయితే భారత ఐటీ కంపెనీల రెవెన్యూ పడిపోతుంది. అందుకే భారత ఐటీ కంపెనీల షేర్లపై ప్రతికూల ప్రభావం పడుతుంది. మంగళవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో ఐటీ స్టాక్స్ నష్టాల్లో ట్రేడయ్యాయి.

నిఫ్టీ ఐటీ సూచీ 2.2 శాతం తగ్గి 36,826 పాయింట్ల స్థాయికి పడిపోయింది. 2024, జులై తర్వాత ఈ స్థాయికి పడిపోవడం ఇదే తొలిసారి. నిఫ్టీ ఐటీ సూచీలో ఉన్న 10 స్టాక్స్ నెగిటివ్ గానే ట్రేడయ్యాయి. అత్యధికంగా ఇన్ఫోసిస్ కంపెనీ షేర్లు 3.2 శాతం మేర పడిపోయాయి. విప్రో, టెక్ మహీంద్రా, ఎల్ అండ్ టీ, కోఫోర్జ్ వంటి కంపెనీల షేర్లు 1 నుంచి 2 శాతం మేర క్షీణత నమోదు చేశాయి. ఫాక్స్ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అమెరికాలో మాంద్యం ముప్పు పొంచి ఉందా? అని అడగగా.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమాధానం చెప్పలేదు. ఇన్వెస్టర్లంతా ట్రంప్ అనుసరిస్తున్న వాణిజ్య విధానాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కెనడా, మెక్సికో, చైనా దేశాలపై ప్రతీకార సుంకాలు పెంచడం కన్స్యూమర్ డిమాండ్ తగ్గిస్తోంది. కార్పొరేట్ పెట్టుబడులు సైతం తగ్గుముఖం పడతాయి. ఈ ఆందోళన క్రమంలో అమెరికా స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలు నమోదు చేస్తున్నాయి.

3 నెలల్లో 20 శాతం తగ్గిన నిఫ్టీ ఐటీ సూచీ అమెరికా ఆర్థిక వృద్ధి మందగమనం, మాంద్యం భయాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఐటీ స్టాక్స్ భారీగా అమ్మేస్తున్నారు. నిఫ్టీ ఐటీ సూచీ మూడు నెలల్లోనే దాదాపు 20 శాతం మేర పడిపోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోత ఆలస్యం చేస్తుందనే అంచనాలు సైతం ఐటీ స్టాక్స్ పై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి.

## బెంగళూర్ లో ఐటీ ఉద్యోగుల ఆందోళన బాట

బెంగళూరు, మార్చి 13, దేశంలో గత కొన్నిరోజులుగా ఉద్యోగుల పని గంటలపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఉద్యోగులు వారానికి 70 గంటలు పనిచేయాలని ఇన్ఫోసిస్ ఫౌండర్ నారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర భిన్నాభిప్రాయాలు వ్యక్తం కాగా.. ఆ తర్వాత ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ ఏకంగా వారానికి 90 గంటలు పనిచేయాలని పేర్కొనడం మరిన్ని తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఈ నేపథ్యంలోనే వివిధ వర్గాల నుంచి రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే నారాయణమూర్తి, ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ లాంటి ప్రముఖులు.. పని గంటలపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఉద్యోగులు.. దేశంలోనే సిలికాన్ సిటీగా పేరు గాంచిన కర్ణాటక రాజధాని బెంగళూరులో రోడ్డెక్కారు.ఇటు ఉద్యోగం.. అటు కుటుంబాన్ని బ్యాలెన్స్ చేసుకోలేక తీవ్ర సతమతం అవుతుంటే.. అదనపు గంటలు పని చేయాలని పరిశ్రమ పెద్దలు పిలుపునివ్వడంపై టెక్ ఉద్యోగులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఇప్పటివరకు తమ అభిప్రాయాలను కేవలం సోషల్ మీడియాలో వెల్లడించి.. తమ నిరసన వ్యక్తం చేయగా.. ఇప్పుడు ఏకంగా రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారు. తాజాగా బెంగళూరు నగరంలోని ఫ్రీడమ్ పార్క్ వద్ద ఇటీవల ఐటీ ఉద్యోగులు ధర్నా చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ టెకీల ఆందోళనకు కార్మిక సంఘాల యూనియన్ అయిన సీఐటీయూ మద్దతు తెలపడంతో ఐటీ ఉద్యోగుల ఆందోళనలు మరింత తీవ్ర రూపం దాల్చినట్లు అయింది.టెక్ ఉద్యోగులు వారానికి 70 నుంచి 90 గంటలు పని చేయాలని పలు కంపెనీల సీఈఓలు, ఛైర్మన్‌లు పేర్కొంటున్నారు. అదే సమయంలో ఉద్యోగుల పని గంటలను ఇప్పుడు ఉన్న 8 గంటల నుంచి 14 గంటలకు పెంచాలని.. బెంగళూరులోని కంపెనీలు కర్ణాటకలో అధికారంలో ఉన్న సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాయి. దీంతో ఐటీ ఉద్యోగులు కన్నెర్ర చేసి.. పని గంటలకు వ్యతిరేకంగా తమ నిరసన గళాన్ని విప్పాయి. ఆరోగ్యకరమైన పని గంటలు-జీవన సమతుల్యత ప్రతి ఉద్యోగి హక్కు అనే నినాదంతో టెకీలు ఇప్పుడు బెంగళూరు నగరంలో ఆందోళన బాట పట్టారు.అయితే టెక్ ఉద్యోగులకు మద్దతుగా సీఐటీయూ మద్దతుగా నిలిచింది. దీంతో ఈ పని గంటల ఉద్యమం క్రమంగా మరింత తీవ్రతరం కాబోతున్నదా అనే చర్చ ఇప్పుడు కర్ణాటకలోని రాజకీయ, కంపెనీల్లో నెలకొంది. ఐటీ ఉద్యోగ సంఘం గతేడాదే కర్ణాటక కార్మిక శాఖ మంత్రికి పని గంటల విషయంలో కంపెనీల ప్రవర్తన, తమ సమస్యలపై మెమోరాండం సమర్పించింది. అయినా సమస్యలు పరిష్కారం కాకపోగా.. అదనపు పని గంటలు అందుబాటులో ఉండాలని ఆయా సంస్థలు సంస్థలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నాయంటూ ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు.

# జియోను చావుదెబ్బకొట్టిన ఎయిర్ టెల్

బెంగళూరు, మార్చి 13, (న్యూస్ పల్స్) ముఖేష్ అంబానీకి చెందిన జియో సినిమా డిస్నీ గ్రూప్ కు చెందిన డిస్నీ ప్లస్ హాట్ స్టార్ జట్టు కట్టింది. ఇవి రెండు కలిసి జియో హాట్ స్టార్ గా ఏర్పడ్డాయి. వినోద రంగంలో ఇవి రెండు పెద్ద సంస్థలు కావడంతో.. పోటీ సంస్థలు ఒక్కసారిగా షాక్ కు గురయ్యాయి.ఎంటర్టైన్మెంట్ రంగంలో నెట్ ఫ్లిక్స్, అమెజాన్, ఎయిర్టెల్ వంటివి కూడా ఉన్నాయి. జియో హాట్ స్టార్ కలయికతో పై సంస్థలు ఒకింత కలత చెందాయి. మార్కెట్ మొత్తాన్ని జియో హాట్ స్టార్ దున్నేస్తుందని భయపడ్డాయి. అయితే ఇందులో ఎయిర్టెల్ ముందుగానే మేల్కొంది. జియో హాట్ స్టార్ తో ముప్పు రాకముందే సరికొత్త ప్రణాళిక రూపొందించింది. ప్రపంచ ధనవంతుడు ఎలాన్ మస్క్ తో జట్టు కట్టింది. మస్క్ కు చెందిన స్పేస్ ఎక్స్అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది.. దీనిద్వారా స్టార్ లింక్ శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలను ఎయిర్టెల్ భారత్ లో అందిస్తుంది. దీనికి సంబంధించిన వివరాలను ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ లో ఎయిర్టెల్ వివరించింది.. స్టార్ లింక్ కు భారత్ లో ఉన్న నిబంధనలకు లోబడి ఈ ఒప్పందం ఉంటుందని ఎయిర్టెల్ వెల్లడించింది.. ఇరు సంస్థల సంబంధించి ఇటీవల ఒప్పందం కుదరడంతో.. పరస్పరం సహకరించుకుంటామని అంగీకారం తెలిపాయి.. దీని ద్వారా భారత్లో ఎయిర్టెల్ కస్టమర్లకు స్టార్ లింక్ సేవలు అందుతాయి. అత్యాధునిక శాటిలైట్ కనెక్టివిటీ యూజర్లకు లభిస్తుంది. ప్రపంచ స్థాయి హై స్పీడ్ బ్రాడ్ బ్యాండ్ సేవలు యూజర్లకు లభిస్తాయి. మారుమూల గ్రామాలకు సైతం వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు లభిస్తాయి.. ఈ ఒప్పందంలో భాగంగా ఎయిర్టెల్, స్పేస్ ఎక్స్ కలిసి స్టార్ లింక్ పరికరాలను యూజర్లకు అందిస్తాయి. హై స్పీడ్ ఇంటర్నెట్ ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలను అనుసంధానిస్తారు. స్టార్ లింక్ ద్వారా ఎయిర్టెల్ తన నెట్వర్క్ ను విస్తరిస్తుంది. నెట్వర్క్ సామర్థ్యాలను పెంచుకుంటుంది. స్పేస్ ఎక్స్ కూడా ఎయిర్టెల్ కు క్షేత్రస్థాయిలో ఉన్న మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటుంది.అమెరికాతో పోల్చుకుంటే భారత్లో ఎంటర్టైన్మెంట్ రంగం విస్తృతంగా అభివృద్ధి చెందుతోంది. దీని ఆధారంగా ప్రతి ఏడాది లక్షల కోట్ల వ్యాపారం జరుగుతోంది. ముఖేష్ అంబానీకి చెందిన జియో సినిమా హాట్ స్టార్ తో జట్టు కట్టింది. భారతదేశంలోనే ఈ ఎంటర్టైన్మెంట్ పరంగా అతిపెద్ద సంస్థగా ఆవిర్భవించింది. ఇందులో అపరిమితమైన కంటెంట్ యూసర్లకు లభించనుంది. అయితే ఇప్పుడు ఎయిర్టెల్, స్పేస్ ఎక్స్ కలిసి పనిచేస్తున్న నేపథ్యంలో.. త్వరలో ఎంటర్టైన్మెంట్ రంగంలోకి ఇవి రెండు కలిసి బలమైన సంస్థగా ఏర్పడతాయని తెలుస్తోంది. ఇప్పుడైతే వేగవంతమైన నెట్వర్క్ మీద దృష్టి సారించి.. ఆ తదుపరి ఎంటర్టైన్మెంట్ రంగంలోకి ప్రవేశించాలని ఎయిర్టెల్, స్పేస్ ఎక్స్ భావిస్తున్నాయి. జియో రాకముందు మార్కెట్లో ఎయిర్టెల్ దే ఆధిపత్యం ఉండేది. జియో వచ్చిన తర్వాత ఎయిర్టెల్ మార్కెట్ ను కోల్పోవడం మొదలుపెట్టింది. అయితే ఇప్పుడు స్పేస్ ఎక్స్ తో కలిసి జియో నెట్వర్క్ ను మాత్రమే కాకుండా.. జియో హాట్ స్టార్ పై కూడా ప్రతీ కారం తీర్చుకోవాలని ఎయిర్టెల్ భావిస్తోంది. "వేగవంతమైన నెట్వర్క్ త్వరలో సాధ్యమవుతుంది.. తర్వాత ఎంటర్టైన్మెంట్ రంగంలో అసలైన సినిమా మొదలవుతుందని" ఎయిర్టెల్ వర్గాలు చెబుతున్నాయి.

# రెండు ఎమ్మెల్సీ స్థానాల కోసం పెద్దఎత్తున పోటీ

**హైదరాబాద్, ప్రజాబలం ప్రతినిధి:**మార్చి 13, తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ రేసు ఇంట్రెస్టింగ్‌గా మారింది. మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు గాను ఎమ్మెల్యేల సంఖ్య ఆధారంగా అధికార కాంగ్రెస్‌కు నాలుగు, ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు ఒక ఎమ్మెల్సీ సీటు దక్కనున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి నాలుగు ఎమ్మెల్సీ పదవులు దక్కనుండటంతో చాలా మంది ఆశలు పెట్టుకున్నారు.ఎమ్మెల్సీ పదవులను ఆశిస్తున్న వారంతా సీఎం రేవంత్ రెడ్డి నుంచి మొదలు ఢిల్లీ పెద్దల వరకు విజ్ఞప్తులు చేసుకుంటున్నారు. ఈసారి తమకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. దీంతో సామాజికవర్గాల వారీగా, పార్టీ కోసం పనిచేసిన వారిలో ఎవరికి ఎమ్మెల్సీలుగా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది.నాలుగు ఎమ్మెల్సీ స్థానాలు దక్కుతాయని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలకు నిరాశపరిచే విషయం ఒకటి తెలిసిందట. నాలుగు ఎమ్మెల్సీ పదవుల్లో ఒక ఎమ్మెల్సీ పదవిని కాంగ్రెస్ మిత్రపక్షం సీపీఐ కోరుతోంది. పొత్తులో భాగంగా సీపీఐకి రెండు ఎమ్మెల్సీ పదవులను ఇస్తామని హామీ ఇవ్వగా..ఇప్పుడు ఎమ్మెల్యే కోటాలో ఒక బెర్తును ఇవ్వాలని వారు కోరుతున్నారు. దీంతో మిత్ర ధర్మాన్ని పాటించి సీపీఐకి ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.నాలుగు ఎమ్మెల్సీ పదవుల్లో ఒకటి సీపీఐకి వెళ్లినా.. మూడు ఎమ్మెల్సీ పదవులు ఉంటాయని సరిపెట్టుకున్నారు కాంగ్రెస్ నేతలు. అయితే ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో మరో ఎమ్మెల్సీ సీటు ఎంఐఎంకు వెళ్లే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. గడువు ముగుస్తున్న ఐదు ఎమ్మెల్సీల్లో ఒకరు ఎంఐఎం నేత ఉన్నారు. దీంతో ఆ ఎమ్మెల్సీ సీటును తిరిగి నిలబెట్టుకునేందుకు ఎంఐఎం ప్రయత్నిస్తోందట.తమకు ఓ ఎమ్మెల్సీ సీటు ఇవ్వాలని ఎంఐఎం సీఎం రేవంత్‌రెడ్డిని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. గతంలో బీఆర్ఎస్‌తో ఉన్న విధంగానే ఫ్రెండ్లీగా ఉందామని, భవిష్యత్‌లో కలిసి ముందుకు వెళ్దామని ఎంఐఎం, సీఎం రేవంత్ రెడ్డికి ప్రతిపాదన పెట్టినట్లు సమాచారం.భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఎంఐఎంతో దోస్తీ చేయాలని కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. లోకల్‌బాడీ, గ్రేటర్ ఎన్నికల్లో ఎంఐఎం సహకారం అవసరమని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారట. అందుకే ఒక ఎమ్మెల్సీ పదవిని ఇవ్వాలంటున్న ఎంఐఎం విజ్ఞప్తికి ఆయన సానుకూలంగా స్పందించే అకాశం ఉన్నట్లు తెలుస్తోంది.సీపీఐ, ఎంఐఎంకు చెరో ఎమ్మెల్సీ సీటు కేటాయించే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి దాదాపు నిర్ణయం తీసుకోగా.. అధిష్టానం ముందు ప్రతిపాదన పెట్టి అనుమతి తీసుకోనున్నట్లు సమాచారం. ఇలా నాలుగు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు పోగా మిగిలిన రెండు ఎమ్మెల్సీ స్థానాల కోసం పెద్దఎత్తున పోటీ ఉండటంతో ఎవరికి ఇవ్వాలన్నదానిపై తర్జనభర్జన కొనసాగుతోందట.ఆ రెండు సీట్ల కోసం దాదాపు పది మంది హస్తం నేతలు రేసులో ఉన్నారు. కొందరు ఆశావహులు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో సఖ్యతతో ఉంటూ లాబీయింగ్ చేస్తుంటే మరికొందరు ఢిల్లీ స్థాయిలో పైరవీలు చేస్తున్నారట. ఆ రెండు బెర్తుల్లో పదవులు పొందే హస్తం పార్టీ అదృష్టవంతులు ఎవరో చూడాలి

# క్యాబినెట్‌లోకి రాములమ్మ?



**హైదరాబాద్, ప్రజాబలం ప్రతినిధి:**మార్చి 13, కాంగ్రెస్ ఎమ్మెల్సీగా అనూహ్యంగా విజయశాంతి పేరును తెరమీదకు తెచ్చింది కాంగ్రెస్ అధిష్టానం. ప్రకటించిన మూడు పేర్లలో అద్దంకి దయాకర్ మినహా శంకర్ నాయక్, విజయశాంతి పేర్లు ఉంటాయని ఎవరూ పెద్దగా ఎక్స్‌పెక్ట్ చేయలేదు. కానీ హఠాత్తుగా రాములమ్మను రంగంలోకి దించడం వెనుక కాంగ్రెస్ మాస్టర్ ప్లాన్ వేసిందంటున్నారు. బీఆర్ఎస్‌లో కీలకంగా ఉన్న కల్వకుంట్ల కవితకు దీటుగా ఉండే మహిళానేతగా విజయశాంతిని ప్రొజెక్ట్ చేయబోతోందట కాంగ్రెస్. అటు మండలిలో..ఇటు ప్రజాక్షేత్రంలో కవితను సమర్ధవంతంగా విజయశాంతి ఎదుర్కొంటారన్న భావిస్తున్నారట కాంగ్రెస్ నేతలు. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విజయశాంతి సైలెంట్‌గా ఉంటున్నారు.ఓ రకంగా రాజకీయాలకు అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తూ వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా.. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఆమె పెద్దగా యాక్టీవ్‌గా లేరనే చెప్పాలి. అప్పుడప్పుడు పలు అంశాలపై ట్వీట్స్ చేయడం తప్పితే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడమే మానేశారు రాములమ్మ. ఇదిగో ఇలాంటి సమయంలోనే అనూహ్యంగా ఎమ్మెల్సీగా విజయశాంతి పేరును కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడం ఆసక్తికరంగా మారింది.అయితే అంతా అనుకుంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ విజయశాంతిని హఠాత్తుగా ఏమి రంగంలోకి ఏమీ దింపలేదని తెలుస్తోంది. పక్కా ప్రణాళికతో, ముందు చూపుతోనే రాములమ్మను తెరపైకి తీసుకువచ్చారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ కూతురు కవిత చాలా కీలకంగా వ్యవహరిస్తున్నారు.అన్ని రాజకీయ అంశాల్లో తనదైన స్టైల్లో స్పందిస్తున్నారు. మరీ ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను మండలి నుంచి మొదలు అన్ని సందర్భాల్లో తీవ్రస్థాయిలో ఎండగడుతూ వస్తున్నారు. శాసనమండలిలో కవిత లేవనెత్తే అంశాలపై అధికార పక్షం సమర్థవంతంగా స్పందించడం లేదన్న టాక్ వినిపిస్తోంది. అందుకే కవితకు దీటుగా ఉండే మహిళా నేత అవసరం ఉందని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ విజయశాంతిని తెరపైకి తీసుకొచ్చిందని అంటున్నారు.శాసనమండలిలో కవిత ఇప్పటికే ఎమ్మెల్సీగా ఉండగా..ఇప్పుడు విజయశాంతి కూడా ఎమ్మెల్సీగా మండలిలో అడుగుపెట్టబోతున్నారు. దీంతో ఇకపై మండలిలో అధికార, ప్రతిపక్షాల మధ్య జరిగే చర్చలు రసవత్తరంగా మారనున్నాయని భావిస్తున్నారు. మండలిలోనే కాకుండా రాజకీయంగా పలు అంశాల్లోనూ కవితను రాములమ్మ దీటుగా ఎదుర్కొని, అన్ని విషయాలలో సమర్ధవంతంగా సమాధానం చెబుతారని అంచనా వేస్తున్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే సమయంలో, విమర్శలు చేయడంలోనూ కవితను ఎదుర్కోవడంలో విజయశాంతి వాక్చాతుర్యం పనిచేస్తుందని కాంగ్రెస్ నేతలు ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. అంతే కాదు గతంలో బీఆర్ఎస్‌లో కేసీఆర్‌తో కలిసి పనిచేసిన రాములమ్మ .. గులాబీ పార్టీని కూడా అన్ని అంశాల్లో కార్నర్ చేయడంలో సక్సెస్ అవుతారని అంచనా వేస్తున్నారు.కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను రాజకీయంగా దీటుగా విమర్శించే మహిళా నేతగా రాములమ్మను క్యాబినెట్‌లోకి తీసుకునే అవకాశం లేకపోలేదని టాక్ గాంధీభవన్ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాములమ్మను పార్టీలో చేర్చుకున్నప్పుడు ఎమ్మెల్సీ ఇస్తామని హామీ ఇచ్చారట హస్తం పార్టీ పెద్దలు.అటు హామీని అమలు చేయడంతో పాటు ఇటు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మీద బాణాలు ఎక్కుపెట్టేందుకు రాములమ్మ వాక్చాతుర్యం పనికొస్తుందని భావించారట కాంగ్రెస్ నేతలు. విజయశాంతి బీఆర్ఎస్‌ను ఎంతవరకు కార్నర్ చేయగలుగుతారో చూడాలి మరి.

# కాలుష్య నగరంగా కరీంనగర్

**కరీంనగర్‌ప్రజాబలం ప్రతినిధి:** మార్చి 13, దేశ రాజధాని ఢిల్లీ, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఇప్పటికే కాలుష్య నగరాల జాబితాలో చేరిపోయాయి. ఇక ఇప్పుడు చిన్న నగరాలు, పట్టణాల్లో కూడా కాలుష్యం పెరుగుతోంది. దీంతో గాలి నాణ్యత పడిపోతోంది. తాజాగా కరీంనగర్‌లో వాయు కాలుష్యం సాధారణ స్థాయిని దాటింది.

వాహన ఉద్గారాలు: కరీంనగర్ ఒక అభివృద్ధి చెందుతున్న పట్టణం కాబట్టి, వాహనాల సంఖ్య పెరగడం వల్ల కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్‌లు , మరియు పర్టిక్యులేట్ మ్యాటర్ వంటి కాలుష్య కారకాలు గాలిలో చేరుతున్నాయి.

కార్యకలాపాలు:

కరీంనగర్ చుట్టూ ఉన్న చిన్న తరహా పరిశ్రమలు లేదా గ్రానైట్ ఉత్పత్తి యూనిట్ల నుండి వెలువడే దుమ్ము మరియు రసాయన వాయువులు గాలి నాణ్యతను దెబ్బతీస్తాయి.

వ్యవసాయ వ్యర్థాల దహనం:

సమీప గ్రామీణ ప్రాంతాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్ల వచ్చే పొగ కరీంనగర్‌లోని గాలిని కలుషితం చేస్తుంది, ముఖ్యంగా శీతాకాలంలో చెత్త దహనం, వేసవిలో నిత్యం రగిలే డంపింగ్ యార్డు కాలుష్యాన్ని పెంచుతున్నాయి.

నిర్మాణ కార్యకలాపాలు..

పట్టణ విస్తరణతో పెరిగిన భవన నిర్మాణాలు, రోడ్ల విస్తరణ వంటివి దుమ్మును గాలిలో వ్యాపింపజేస్తాయి. విద్యుత్ కోతల సమయంలో డీజిల్ జనరేటర్ల వాడకం కూడా కాలుష్యాన్ని పెంచుతుంది, ఇది తెలంగాణలోని ఇతర నగరాల్లో కూడా గమనించబడింది.

గాలి నాణ్యతపై ప్రభావం:

ఒఖఎ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్): గాలి నాణ్యత సూచిక 0?50 మధ్య ఉంటే స్వచ్ఛమైనదిగా, 100?200 మధ్య ఉంటే మోస్తరుగా, 200 పైన ఉంటే ప్రమాదకరంగా పరిగణించబడుతుంది. కరీంనగర్‌లో కాలుష్యం పెరగడం వల్ల అఖఐ స్థాయి పెరిగి, ఆరోగ్యానికి హాని కలిగించే స్థితికి చేరుకుంటుంది.

ఆరోగ్య సమస్యలు:

ఖఓ2.5 వంటి సూక్ష్మ కణాలు ఊపిరితిత్తుల్లో చేరి శ్వాసకోశ వ్యాధులు, అస్తమా, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతారు.

పర్యావరణ ప్రభావం: కాలుష్యం వల్ల ఆమ్ల వర్షాలు, మొక్కల పెరుగుదలలో అవరోధాలు వంటి సమస్యలు తలెత్తవచ్చు.

ప్రస్తుత పరిస్థితి..

కరీంనగర్‌లో ప్రస్తుత(ఒఖిఎ) 104 గా నమోదవుతోంది.

తాజా అఖఐ డేటా (మార్చి 12, 2025, ఉదయం 8:37:

ఒఖిఎ స్థాయి: 112 (పేలవం ?)

ఖఓ2.5: 42'ఇ/ఎట (చిఊూ 24?గంటల సిఫార్సు పరిమితి 15'ఇ/ఎట కంటే 2.8 రెట్లు ఎక్కువ)

ఆరు శ్రేణులుగా విభజించారు:

0?50 (మంచిది ?): గాలి నాణ్యత ఆరోగ్యకరంగా ఉంటుంది.

51?100 (సంతృప్తికరం ? ): సున్నితమైన వ్యక్తులకు స్వల్ప ఇబ్బంది కలగవచ్చు.

101?200 (పేలవం ?): సున్నితమైన సమూహాలకు ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు.

201?300 (చాలా పేలవం ?: సాధారణ జనాభాకు కూడా ప్రభావం చూపుతుంది.

301?400 (తీవ్రం ?): తీవ్ర ఆరోగ్య సమస్యలు.

401?500 (ప్రమాదకరం ?: అత్యవసర స్థితి.

కరీంనగర్‌లో అఖఐ 112 ఉంటే, ఇది 'పేలవం' శ్రేణిలోకి వస్తుంది. దీని అర్థం సున్నితమైన వ్యక్తులు (పిల్లలు, వద్ధులు, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు) బయట ఎక్కువసేపు ఉండటం వల్ల

# సర్కార్ తెలంగాణది.. ఆధిపత్యం కేంద్రానిది.

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** మార్చి 13, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తే, ఆ పార్టీకి రాజకీయంగా లాభమా, నష్టమా అని ఎవరూ కచ్చితంగా అంచనా వేయలేకపోతున్నారు. ఎందుకంటే, కాంగ్రెస్ ప్రభుత్వం అయినప్పటికీ, దాని చుట్టూ కేంద్రమే తిరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఇది అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హైకమాండ్‌ను కలవడానికి మాత్రమే ఢిల్లీ వెళ్లేవారు. కానీ, రేవంత్ రెడ్డి హైకమాండ్‌ను కలవడం కంటే కేంద్ర మంత్రులతో భేటీల కోసమే ఎక్కువగా వెళ్తున్నారు.

ప్రధానమంత్రిని కలిసేందుకు ఆయన తరచూ ప్రయత్నిస్తున్నారు. అవకాశం దొరికినప్పుడల్లా వెళ్లి కలుస్తూ వస్తున్నారు. అంతేకాక, కేంద్ర మంత్రులు తెలంగాణకు వచ్చినప్పుడు వారిని ఇంటికి ఆహ్వానించి సన్మానిస్తున్నారు. అలా కుదరనప్పుడు విమానాశ్రయానికి పంపి స్వాగతం పలుకుతున్నారు. ఈ పరిణామాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తనకు పరిచయం ఉన్న కేంద్ర నేతలతో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్నారు.

కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. సందర్భం వచ్చినప్పుడల్లా వెళ్లి కలిసి, పరిచయాలను విస్తరించుకుంటున్నారు. మరోసారి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఢిల్లీ వెళ్తున్నారు. ఇతర మంత్రులు కూడా ఈ విషయంలో వెనక్కి తగ్గడం లేదు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తాము ఎవరితోనైనా భేటీ అవుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేస్తున్నారు.

ఢిల్లీ పర్యటనల వల్లే కొన్ని పనులు సాధ్యమవుతున్నాయని వారి వాదన. అయితే, కాంగ్రెస్ మంత్రులు, సీఎం ఇలా అవసరానికి మించి కేంద్రంతో సన్నిహితంగా ఉంటున్నారని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తే, రాష్ట్ర నేతలకు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అయినప్పటికీ, తమ నిజాయితీపై హైకమాండ్‌కు ఎలాంటి సందేహం రాదన్న నమ్మకంతో కాంగ్రెస్ నేతలు తమ పనులను కొనసాగిస్తున్నారు. కానీ, కొన్ని విషయాల్లో తెలంగాణ ప్రభుత్వం తమ చేతుల్లోంచి జారిపోతుందేమోనన్న ఆందోళన హైకమాండ్‌లో కలిగే పరిస్థితులు కనిపిస్తున్నాయని కొందరు అభిప్రాయపడుతున్నారు.

# అమ్మకానికి అదిలాబాద్ సిమెంట్ కంపెనీ

**అదిలాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** మార్చి 13, ఆదిలాబాద్ జిల్లాలోని సిమెంట్ పరిశ్రమ పరికరాలు అమ్మేందుకు కేంద్రం టెండర్లు పిలిచింది. దీన్ని వ్యతిరేకిస్తున్న స్థానికులు పునఃప్రారంభించాలని అభ్యర్థిస్తున్నారు.ఒకప్పుడు అది ఆదిలాబాద్ జిల్లా వాసులకు ఉపాధి కల్పించిన పరిశ్రమ. ఆ పరిశ్రమ ప్రారంభమైన కొన్నేళ్ళకే మూతపడింది.ఆదిలాబాద్‌లో సిమెంట్ పరిశ్రమను తుక్కులో అమ్మేస్తామంటున్న కేంద్రం- భగ్గుమంటున్న జనంఇంతకీ ఆ పరిశ్రమ మూత పడటానికి గల ప్రధాన కారణమేంటి..? ఆదిలాబాద్ జిల్లాలో మూతపడ్డ సిమెంట్ పరిశ్రమ ఇది. ఈ సిమెంట్ పరిశ్రమ (సీసీఐ) అదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు 1977 లో శంకుస్థాపన జరిగింది. 1982లో అప్పటి ప్రభుత్వం ముఖ్యమంత్రి వెంగళరావ్ చేతుల మీదుగా ప్రారంభం అయింది. మొత్తం 772 ఎకరాల భూమిని స్థానిక రైతుల వద్ద ఎకరానికి 2 నుంచి 3 వేల రూపాయలకు ప్రభుత్వం కోనుగోలు చేసింది. ఇక్కడ 170 ఎకరాల టౌన్‌షిప్ నిర్మాణానికి ఏర్పాట్లు చేశారు. 48.18 మిలియన్ టన్నుల లైమ్ స్టోన్ నిల్వలు, సున్నపురాయి పుష్కలంగా ఉన్నట్టు గుర్తించారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో 4000 మంది కార్మికులకు ఉపాధి అవకాశాలు దక్కాయి. దేశ వ్యాప్తంగా అనేక చోట్ల ఈ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అమ్మకాలు చేసింది. ఈ సిమెంట్‌తో అనేక పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టారు. అత్యంత నాణ్యత కలిగిన సిమెంటుగా పేరొచ్చింది. సిమెంట్ పరిశ్రమ కొన్నేళ్లపాటు బాగే నడిచి..తర్వాత వచ్చిన నష్టాలు కారణంగా 1995లో మూతపడింది. అప్పటి నుంచి ఎంతో మంది ఈ సిమెంటు పరిశ్రమను పునః ప్రారంభించాలని ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ అది జరగలేదు. అలా పరిశ్రమ మొత్తం మూత పడటంతో ఎంతో మంది ఉపాధి కోల్పోయారు. ఎన్నికల వేళ ఆనేక సందర్భాల్లో ఈ సీసీఐ అంశం తెరపైకి వచ్చింది. ఎంతోమంది ప్రజాప్రతినిధులు తమ ప్రభుత్వం వస్తే పునః ప్రారంభిస్తామని హామీలు ఇచ్చారు. 2018లో కేంద్రమంత్రి అమిత్ షా ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నికల వేళ హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం మళ్ళీ వస్తే సీసిఐని పునః ప్రారంభిస్తామన్నారు. అయినా దాని ఊసే లేదు. 2023 ఎన్నికల్లో కూడా దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారం కోసం ఆదిలాబాద్ వచ్చారు. దాని ప్రస్తావనే తీసుకురాలేదు. దీంతో చాలా మంది నిరాశ చెందారు. అయినా కూడా ప్రజలు అదిలాబాద్‌లో ఎమ్మెల్యే ఎంపి రెండు సీట్లు బీజేపీకే పట్టం కట్టారు. మూతపడిన సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పరిశ్రమను పునరుద్ధరించాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు కార్మికులు. ఆ సంస్థ ఆస్తులను విక్రయించాలన్న కేంద్ర ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టడానికి సిద్ధమవుతున్నారు. కేంద్రం ఇటీవల యూనిట్ స్క్రాప్, పరికరాలు విక్రయించడానికి టెండర్లు ఆహ్వానించింది. దీని ప్రారంభ ధర రూ. 43.30 కోట్లుగా నిర్ణయించారు. ఈ నిర్ణయంపై ప్రజలు. ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇటీవల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ సైతం తన చీ ఖాతాలో ట్వీట్ ద్వారా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. బిజేపీ స్థానిక ప్రజాప్రతినిధులు సైతం సీసీఐ ఆస్తులను వేలం వేయకుండా నిరోధించడంలో విఫలమయ్యారని, ఎన్నికల హామీని నెరవేర్చేలా కేంద్రంపై ఒత్తిడి తేలేదని స్థానిక ప్రజలు కార్మిక సంఘాల నాయకులు వాపోతున్నారుయ సీసీఐని పునరుద్ధరించకపోతే భూమిని కేంద్రం రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. 1970ల్లో రైతులు నామమాత్రపు ధరలకు భూములు ఇచ్చారన్నారు. భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు భూముల ధరలు విపరీతంగా పెరిగినందున వారి భూములను తిరిగి ఇస్తే న్యాయం జరుగుతుందన్నారు. లేదంటే సీసీఐని పునః ప్రారంభించి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కార్మికుల అభిప్రాయం ప్రకారం, సీసీఐ సిమెంట్ పరిశ్రమ గురించీ ప్లాంట్‌కు సొంత భూమి ఉంది. సిమెంట్ ఉత్పత్తికి ముడి పదార్థం, సున్నపురాయి సరిపడ ఉంది. అందుకే పరిశ్రమను పునః ప్రారంభించి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని

# వేములవాడ ఆలయంలో ఆదివారం నుంచి శివ కళ్యాణ మహోత్సవాలు

**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి:**తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 16 నుండి ఐదు రోజులపాటు శ్రీ శివ కళ్యాణ మహోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఆదివారం ఉదయం స్వస్తి పుణ్యా వచనం, అంకురార్పణ, దేవతాహ్వానం, 17 న శ్రీ శివ కళ్యాణం, 19 వ తేదీన రథోత్సవం, 20వ తేదీ రోజున ధర్మగుండంలో త్రిశూలయాత్ర, రాత్రి దేవాలయంలో ఏకాదశావరణలు జరుగుతాయి. ఐదు రోజులపాటు దేవాలయంలో అన్ని ఆర్జిత సేవలు, నిత్య కళ్యాణం, అభిషేకాలు, అన్న పూజలు తదితర పూజలు అన్నిటిని రద్దు చేసినట్లు ఆలయ ఈఓ వినోద్ రెడ్డి తెలిపారు. కళ్యాణోత్సవంలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని ఆయన కోరారు.

# ఓయూలో విద్యార్థుల అందోళన

సికింద్రాబాద్ ఓయూలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. హాస్టల్స్ లో కలుషిత ఆహారం అందిస్తున్నారని, కనీస మౌలిక వసతులు కల్పించలేకపోతున్నారని రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. తినే అన్నంలో బ్లేడు రావడంతో విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. నాణ్యమైన ఆహారం అందించడం లేదని, కనీస మాలిక వసతులు అందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన ఆహారం అందించాలని, తమ సమస్యను పరిష్కరించాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించే వరకు ఆందోళన చేపడుతామని విద్యార్థులు హెచ్చరించారు. కనీస సౌకర్యం కల్పించలేని పరిస్థితిలో ఓయూ అధికారులు ఉన్నారని విద్యార్థులు మండిపడ్డారు.

# పవన్ ఫ్యాన్స్ జగ్గారెడ్డికి సపోర్ట్ చేస్తారా



**మెదక్ప్రజాబలం ప్రతినిధి: మార్చి 13,** సంగారెడ్డికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి నటనా రంగంలోకి అడుగు పెడుతున్నారు. త్వరలోనే తాను సినిమా రంగంలోకి వస్తున్నానని జగ్గారెడ్డి స్వయంగా ప్రకటించారు. ఓ ప్రేమ కథలో తాను ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లుగా చెప్పారు. నా ఒరిజనల్ క్యారెక్టర్ కు సినిమాలోని రోల్ అద్దం పట్టేలా ఉంటుదని అందుకే సినిమాలో నటిస్తున్నానని తెలిపారు. పీసీసీ, సిఎం ల అనుమతి తీసుకుంటానన్నారు. అయితే ఈ సినిమా స్టోరీని ఇంత వరకూ వినలేదని.. ఈ ఉగాదికి సినిమా స్టోరీ వింటానన్నారు. వచ్చే ఉగాదికి సినిమా విడుదల కానుందని ముహూర్తం ఖరారు చేశారు. ఈ సినిమాను ఎవరు తీస్తున్నారు.. దర్శకుడు ఎవరు అన్నది జగ్గారెడ్డి చెప్పలేదు కానీ.. ఒక వ్యక్తి కలిసి.. నా క్యారెక్టర్ కు తగ్గట్టుగా క్యారెక్టర్ ఉన్న సినిమా ఉందని చెప్పాడన్నారు. సినిమాలో నటించమని అడిగారన్నారు. ఇంటర్వెల్ ముందు మొదలయ్యే పాత్ర, సినిమా చివరి వరకు ఉంటుందన్నారు. జగ్గారెడ్డి సీనియర్ నేత. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇలా పలు పార్టీల్లో పని చేశారు. ఇటీవల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచినా ఆయన ఓడిపోయారు. గెలిచి ఉంటే తనకు మంత్రి పదవి వచ్చేదని ఆయన ఫీలవుతున్నారు. తాజాగా ఎమ్మెల్సీ పదవి కోసం ఆయన గట్టిగానే ప్రయత్నించినట్లుగా తెలుస్తోంది. అయితే జగ్గారెడ్డి మాత్రం తనకు ఎమ్మెల్సీ కోసం ప్రయత్నించలేదని జెట్టి కుసుమకుమార్ కోసం ప్రయత్నించానని చెబుతున్నారు. పార్టీలో ఆయనకు పెద్దగా పని లేదు.. ప్రభుత్వంలోనూ ఆయనకు ఎలాంటి పదవి లభించలేదు. దాంతో రాజకీయంగా ఖాళీగా ఉన్నారు. ఈ క్రమంలో ఆయన సినిమా రంగంపై అదీ కూడా నటనా రంగంపై దృష్టి పెట్టడం కాంగ్రె?స వర్గాలను ఆశ్చర్యపరుస్తున్నాయి. జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ గతంలో తనకు జగ్గారెడ్డి అంటే చాలా ఇష్టమని చెప్పారు. ఆయన స్ట్రెయిట్ రాజకీయాలు చేస్తారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో దాడులు చేస్తున్నారని తెలిసినా సరే జగ్గారెడ్డి సమైక్యవాదం వినిపించారు. అందుకే ఒక మాట మీద నిలబడే నాయకుడు అని ఆయనను పవన్ అభినందించేవారు. ఇప్పుడు నేరుగా జగ్గారెడ్డి సినిమాల్లోకే ఎంట్రీ ఇస్తున్నారు. ఆయనకు పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ అండగా నిలిచే అవకాశం ఉంది. సినీ ఇండస్ట్రీలో రామిరెడ్డి తర్వాత ఆ స్థాయి కటౌట్ ఉన్న విలన్ ఇప్పటి వరకూ లేరని .. సినీ ప్రేమికులు చెబుతూంటారు. ఇప్పుడు జగ్గారెడ్డి తన మొదటి సినిమాలో బలమైన ముద్ర వేస్తే.. చాలా సులువుగా ఆయన టాలీవుడ్ లో డిమాండ్ ఉన్న నటుడిగా మారే అవకాశం ఉంది. అయితే ఇది తన క్యారెక్టర్ కు దగ్గరగా ఉంది కాబట్టే అంగీకరించానని పూర్తి స్థాయిలో నటుడిగా మారే ఉద్దేశం లేదని జగ్గారెడ్డి అనుచరులకు చెబుతున్నారు. అయితే రాజకీయాలపై పూర్తిగా విముఖంగా ఉన్న ఆయన .. వారసులను ఇప్పటికే ప్రజల్లోకి పంపుతున్నారు. ఇక సినిమాలపై దృష్టి పెడతారేమో చూడాల్సి ఉంది.

# సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ గా అమృత



**హైదరాబాద్,ప్రజాబలం ప్రతినిధి:మార్చి 13** ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసుకు సంబంధించి న్యాయస్థానం తుది తీర్పు వెల్లడించింది. 2018లో జరిగిన ఈ హత్యకు సంబంధించి మొత్తం 8 మందిని పోలీసులు నిందితులుగా గుర్తించారు. ఏ1 అయిన అమృత తండ్రి మారుతి రావు విచారణ జరుగుతుండగానే ఆత్మహత్య చేసుకున్నాడు. మిగతా ఏడుగురిలో ఏ2, హంతకుడు సుభాష్ శర్మకు ఉరిశిక్ష పడింది. అమృత బాబాయ్ శ్రవణ్ సహా ఇతర దోషులకు జీవిత ఖైదు విధిస్తూ నల్లగొండ జిల్లా రెండవ అదనపు సెషన్స్, ఎస్సీ ఎస్టీ కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ కేసు తీర్పుపై ప్రణయ్ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ప్రణయ్ హత్య కేసు తీర్పు వెలువడిన నేపథ్యంలో అమృత మరోసారి వార్తలోకి వచ్చింది. ఇంతకీ ఆమె ఏం చేస్తుంది? ఎక్కడ ఉంటుంది? అనే అంశాల మీద నెటిజన్లు ఆరా తీస్తున్నారు. ప్రణయ్ హత్య సమయంలోనే ఆమె ప్రెగ్నెంట్. పరీక్షల కోసం అమృతను హాస్పిటల్ కు తీసుకెళు ్తండగానే దుండగులు అతడిని హత్య చేశారు. అప్పుడు ఆమె 5 నెలల గర్భవతి. ఆ తర్వాత ఆమెకు ఓ బాబు పుట్టాడు. కొంతకాలం తర్వాత ఆమె అత్తామామల ఇంట్లోనే ఉన్నది. కొద్ది నెలల తర్వాత ఆమె తండ్రి ఆత్మహత్య చేసుకోవడంతో మళ్లీ తన తల్లికి దగ్గర అయ్యింది.కొంతకాలం తర్వాత అమృత సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ గా మారింది. పలు రకాల బ్రాండ్లను సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ప్రమోట్ చేస్తున్నది. తన ఛానెల్ లో వ్యక్తిగత జీవితం, కొడుకుతో గడిపే క్షణాలుతో పాటు లైఫ్ స్టైల్, ఫ్యాషన్ రంగాలకు సంబంధించిన వీడియోలను షేర్ చేస్తున్నది. ఇన్ స్టా, ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్ ఛానెల్ ద్వారా అనేక విషయాలను పంచుకుంటున్నది. ప్రస్తుతం అమృత కొడుక్కు సుమారు 6 ఏళ్లు ఉన్నాయి. ప్రస్తుతం ఆమె తన తల్లితో కలిసి హైదరాబాద్ లోనే ఉంటుంది. అప్పుడప్పుడు మిర్యాలగూడకు వెళ్లి వస్తుంటారు. ఇందుకు సంబంధిచిన వీడియోలను అమృత సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుంటుంది. ఇప్పుడిప్పుడే ప్రణయ్ హత్యకు సంబంధించిన చేదు జ్ఞాపకాలను ఆమె మర్చిపోయే ప్రయత్నం చేస్తున్నది. తన కొడుకుతో కలిసి సంతోషంగా జీవిస్తోంది.అమృతతో ప్రణయ్ కి స్కూల్ డేస్ నుంచే పరిచయం ఉంది. చిన్నప్పటి నుంచే స్నేహితులు. ఆ తర్వాత నెమ్మదిగా ఒకరిపై మరొకరికి ఇష్టం ఏర్పడింది. ఇద్దరూ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ప్రేమలో పడ్డారు. పెళ్లి చేసుకుంటామని అమృత ఇంట్లో అడిగితే, ఆమె తండ్రి మారుతిరావు ఒప్పుకోలేదు. ఈ నేపథ్యంలో జనవరి 31, 2018లో ఇద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రణయ్ మాల కులానికి చెందిన అబ్బాయి కాగా, అమృతది వైశ్య సామాజిక వర్గం. అమృత తండ్రి రియల్ ఎస్టేట్ రంగంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తనను కాదని పెళ్లి చేసుకున్నారనే కోపంతో మారుతిరావు కిరాయి హంతకులతో ప్రణయ్ ని హత్య చేయించాడు. ఈ కేసులో మారుతీరావును ఏ1గా చేర్చగా అతడి తమ్ముడు శ్రవణ్ ను ఏ6గా పేర్కొన్నారు. తాజాగా ఈ

# ఆపరేషన్ రోబో పైనే ఆశలు

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి:** మహబూబ్ నగర్, మార్చి 13, ఎస్ ఎల్ బీసీ టన్నెల్లో 18వ రోజు రెస్క్యూ టీం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఇప్పటికే కేరళ నుంచి రప్పించిన నీలో నైస్ జాతి డాగ్స్ సహకారంతో ఒకరి మృతదేహాన్ని గుర్తించగా.. సోమవారం ఉదయం నుంచి 157 మంది సభ్యులు, సాంకేతిక నిపుణులు, రెండు డాగ్స్ టెన్నల్లో వెళ్లి గాలింపు చర్యలు చేపట్టారు.లోకో ట్రైన్ ట్రాక్ పునరుద్ధరణ కావడంతో సహాయక చర్యలు మరింత వేగవంతం అయ్యాయి. 13.20 కిలోమీటర్ల వరకు లోకో ట్రైన్ వెళ్లగలుగుతోంది. సహాయక చర్యలు స్పీడప్ చేయడానికి ఇవాళ రోబోలను కూడా రంగంలోకి దించనున్నారు. దీంతో మృతదేహాలను గుర్తించడం ఈజీ అవుతుందని అధికారులు భావిస్తున్నారు. సిస్మాలజి, జియాలజీ బృందాలతో అన్వేషణ జరుగుతోంది. మొత్తం 150 మంది కార్మికులు నాలుగు బృందాలు షిఫ్టుల వైజ్గా పని చేస్తున్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్ గుర్ప్రీత్ సింగ్ మృతదేహం ఆదివారం లభ్యమైంది. అదే ప్రదేశంలో మరికొందరి ఆచూకీ దొరకవచ్చని అధికారులు భావిస్తున్నారు. అందుకే అక్కడే తవ్వకాలు జరుపుతున్నారు. టన్నెల్ పైకప్పు కూలిపోవడంతో ఇప్పుడా ప్రాంతమంతా రాళ్లు, మట్టి, టీబీఎం శకలాలతో నిండిపోయింది. అక్కడే దాదాపు 17 రోజులుగా 12 రకాల ఏజెన్సీలు, నిపుణులు సహాయక చర్యలు చేపడుతున్నారు.టన్నెల్లో 13.85 కిలోమీటర్ల దగ్గర ప్రమాదం జరిగింది. దీంతో.. 11వ కిలో మీటర్ వరకు నీరు, బురద పేరుకుపోయాయి. దీంతో 11వ కిలోమీటర్ వరకు మాత్రమే లోకో ట్రైన్ వెళ్లేది. అయితే.. పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి ప్రస్తుతం 13.20 కిలోమీటర్ల వరకు వెళ్లేలా లైన్ క్లియర్ చేశారు. ఇప్పుడు 13.20 కిలోమీటర్ల నుంచి 13.85 కిలోమీటర్ల మధ్య ముమ్మరంగా పనులు చేస్తున్నారు. 4 నుంచి 9 మీటర్ల మేర మట్టిదిబ్బలు పేరుకుపోయాయి.సొరంగంలో నిమిషానికి 5 వేల లీటర్ల నీటి ఊట వస్తోంది. ఆ నీటిని తోడటానికి ప్రతి రెండున్నర కిలోమీటర్లకు ఒక పంపింగ్ యూనిట్ ఏర్పాటు చేశారు. ఇవాళ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి టన్నెల్ దగ్గర అధికారంతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.డిజాస్టర్ అండ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , సోమవారం ాఒఃఅ టన్నెల్ ఆఫీసులో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే, కేరళకు చెందిన కడావర్ డాగ్స్ స్క్వాడ్, సహాయక చర్యల్లో పాల్గొంటున్న విభాగాల అధికారులు హాజరయ్యారు.కాగా కొద్ది రోజుల క్రితం పంజాబ్ కు చెందిన గురు ప్రీత్ సింగ్ మృతదేహం లభ్యంమైంది. మరో రెండు చోట్ల తొమ్మిది మీటర్లకు పైగా న్న తవ్వకాలు చేస్తున్నారచు. నాలుగు షిఫ్టులుగా 150 మంది రక్షణ దళాలతో రెస్క్యూ ఆపరేషన్ చేస్తున్నారు. రేపటిలోగా మరొక మృతదేహం గుర్తించే అవకాశం. ఉంది. టన్నెల్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దగ్గరికి వెళ్లనున్నారు. ఎన్జీఆర్ఐ , జియాలజీ, రోబోటిక్ బృందం సభ్యులు పరిస్థితిని అంచనా వేస్తున్నారు.ఎస్ఎల్బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదంలో మరణించిన పంజాబ్ కు చెందిన టీబీఎం ఆపరేటర్ గురుప్రీత్ సింగ్ మరణం పట్ల పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సంతాపం తెలిపారు. ప్రమాదంలో గురుప్రీత్ మరణించడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గురుప్రీత్ కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించామని చెప్పారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఆయన మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తారని తెలిపారు. మిగతా కార్మికుల ఆనవాళ్ల కోసం సహాయక చర్యలు

# విదేశాల్లో విద్యకు సమాచారం

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు అక్కడి యూనివర్సిటీల్లోని విద్య, ఉపాధితో పాటు పలు రకాల సమాచారం కోసం ఏఐఆర్సీ(అసోసియేషన్ ఆఫ్ ఇంట్నేషనల్ ఎన్రోల్మెంట్ మేనేజ్మెంట్) సంస్థతో సిఫియా(కన్సార్టియం ఆఫ్ ఫారెన్ ఎడ్యుకేషన్ అడ్వైజర్స్) ఒప్పందం దోహదం చేస్తుందని సిఫియా అధ్యక్షుడు శేఖర్ భూపతి అన్నారు. బంజారాహిల్స్లోని తాజ్డక్కన్ హోటల్లో ప్రపంచ వ్యాప్తంగా 450 సంస్థలతో అనుబంధం కలిగిన అమెరికాకు చెందిన ఏఐఆర్సీ సంస్థతో కన్సార్టియం ఆఫ్ ఫారెన్ ఎడ్యుకేషన్ అడ్వైజర్స్ సంస్థ ఒప్పందాన్ని కుదర్చుకుంది. ఈ ఒప్పందం వల్ల విద్యార్థులకు అమెరికా, యూకే, జర్మనీ, ఆస్ట్రేలియా దేశాల్లోని యూనివర్సిటీల్లో విద్యార్థుల ఏం కోరుకుంటున్నారో, ఎటువంటి కోర్సులు అవసరం అవుతున్నాయో అక్కడి యూనివర్సిటీ ప్రతినిధులు, ప్రభుత్వాలతో చర్చించేందుకు అవకాశం ఉంటుందని వారు తెలిపారు. చాలా మంది సోషల్ మీడియాలో కొన్ని కనీస సమాచారం లేని న్యూస్ ఛానెల్స్ చూసి విద్యార్థులు వారి తల్లిదండ్రులు అపోహ చెందుతున్నారని వారందరి ప్రశ్నలకు సమాధానంగా ఈ వేదిక పని చేస్తుందని ఏఐఆర్సీ ఈడీ డాక్టర్ క్లే హార్మన్ తెలిపారు. అమెరికాలో ఇప్పుడు యూనివర్సిటీల్లో విద్యార్థులకు ఉన్న రూల్స్ కొత్తవేవి కాదని అవి గతంలో కూడా ఉన్నవేనని కానీ కొంత మంది అవేవే ట్రంప్ వచ్చిన తర్వాత పెట్టినట్లు ప్రచారం చేస్తున్నారని అది కరెక్టు కాదని వారు అన్నారు. గతంలో పోలిస్తే ఇప్పుడు విదేశాల్లో చదువుకునే విద్యార్థులు సంఖ్య అంతకంతకు పెరుగుతున్నదని అందులోనూ హైదరాబాద్ విద్యార్థుల సంఖ్య ఇంకా పెరుగుతున్నదని అన్నారు. వీసా పొందడంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి సరైన అవగాహన కల్పించి వీసా పొందేలా చేయడంలో ఆయా ఏజెన్సీలు కృషి చేయాలని వారికి పూర్తి అవగాహన ఉంటే వీసా పొందండం పెద్ద కష్టమేమి కాదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్సీ అధ్యక్షుడు డాక్టర్ రాబర్ట్ సమ్మర్స్ సిఫియా ఉపాధ్యక్షుడు సూర్య గణేష్ వాల్మీకి, సెక్రటరీ నవీన్ యాతపు, జాయింట్ సెక్రటరీ, గ్లోబల్ ట్రీ వ్యవస్థాపకులు శుభకర్ ఆలపాటి తదితరులు

# హామీ మేరకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలి

## -జాజుల శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**కామారెడ్డి డిక్లరేషన్ సందర్భంగా బీసీ సమాజానికి ఇచ్చిన హామీ మేరకు రానున్న బడ్జెట్లో నిధులు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కామారెడ్డి డిక్లరేషన్కు విరుద్ధంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి బడ్జెట్ నుంచే 20 శాతం నిధులు బీసీల కోసం ఖర్చు చేస్తామని హామీ ఇచ్చి మోసగించారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది 2 లక్షల 91 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టగా అందులో బీసీల కోసం కేవలం 9200 కోట్లు కేటాయించాలని అన్నారు. అందులో ఖర్చు చేసింది కేవలం 6150 కోట్లు మాత్రమేనని మండిపడ్డారు. రేవంత్ కు చిత్తశుద్ధి ఉంటే ఏడాది ప్రవేశపెట్టే బడ్జెట్లో జనాభా కనుగుణంగా 42 శాతం బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయంబర్స్మెంట్ నేర్చుకోవడంతో బీసీ విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోతే వందలాది విద్యార్థులకు నిరసన చేయడంతో పాటు రక్తంతో రాహుల్ కు లేఖ రాస్తామని చెప్పారు.
గత ప్రభుత్వం ఇచ్చిన ఓవర్సీస్ విద్యా పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# అలయంలో చోరీ ,అక్కాచెల్లెళ్లు అరెస్టు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**హైదరాబాద్ ఎస్ఆర్ నగర్ సమీపంలోని గురుమూర్తి నాగర్లోని శ్రీ వినాయక దేవాలయంలో విగ్రహాలు చోరీకి గురైన విషయం తెలిసిందే. ఈ విగ్రహాల చోరీ కేసును పోలీసులు ఛేదించారు. అక్కచెల్లెలు స్వర్ణలత, పావని శివపార్వతుల విగ్రహాలు దొంగతనం చేశారు. కుటుంబంలో తరచూ ఒకరు చని పోతుండటంతో విగ్రహాన్ని ప్రతిష్టించాలని బాబా చెప్పారు. బాబా మాటలు విని దేవుడు విగ్రహాలు కొనుగోలు చేసేందుకు ప్రయత్నించారు. విగ్రహాలు కొనేందుకు డబ్బులు సరిపోకపోవడంతో గుడిలో విగ్రహాలు కాజేసేందుకు స్కెచ్ వేశారు. ఎస్ఆర్ నగర్లో ఉన్న ఒక గుడిలో శివ పార్వతల విగ్రహాన్ని చోరీ చేసి ఎత్తుకెళ్లారు. స్వర్ణలత, పావనీలను ఎస్ఆర్ నగర్ పోలీసు అరెస్టు చేశారు.
హైదరాబాద్లోని ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురుమూర్తి నాగర్లోని శ్రీ వినాయక దేవాలయం ఉంది. అర్చకుడు నవీన్ కుమార్ గత శనివారం ఉదయం ఆలయానికి వచ్చి పూజలు చేసేందుకు శివాలయ గర్భగుడి తలుపులు తెరిచాడు. రోజూ మాదిరిగానే పూజలు చేస్తూ వచ్చిన భక్తులకు అర్చనలు చేస్తూ గర్భగుడిలో భక్తుల చేత అభిషేకాలు చేయిస్తున్నాడు. ఉదయం 10 గంటల సమయంలో టిఫిన్ చేయడానికి వెళ్లి వచ్చిన పూజారికి శివాలయం గర్భగుడిలో ఉన్న పంచలోహ విగ్రహాలు కనిపించలేదు. దీంతో కంగారుపడ్డ పూజారి.. ఆలయ ఈఓ నరేందర్ రెడ్డికి సమాచారం అందించాడు. శనివారం రాత్రి ఎస్ఆర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆలయం లోపల ఉన్న శివ పార్వతుల పంచలోహ విగ్రహాలు చోరికి గురికావడంతో పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజీలను పరిశీలించారు.

# బాలాజీ నగర్ లో వైకాపా ఆవిర్భావ వేడుకలు

రంగారెడ్డి కూకట్ పల్లి బాలాజీ నగర్ లో వైఎస్ఆర్సిపి 15వ పార్టీ ఆవిర్భావ దినత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఐస్ క్రీమ్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో పార్టీ అధికార ప్రతినిధి కార్మూరు వెంకటరెడ్డి మరియు శ్యామల పాల్గొన్నారు. మొదటగా వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అధికార ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ పార్టీ ప్రారంభించిన దగ్గరనుంచి తాము జగన్మోహన్ రెడ్డి తోనే ఉన్నామని వైఎస్ఆర్సిపి మొదటి నుంచి సింగిల్ గానే పోటీ చేసిందని తెలిపారు. అమలు కానీ హామీలను జగన్మోహన్ రెడ్డి ఇవ్వకూడదని నమ్మే వ్యక్తి అనీ చేతగాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయలేమని చెప్పి నాయకుడు అని కొనియాడారు.

# మహిళా సదస్సుకు హజరయిన మంత్రి సీతక్క



**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్, సోషల్ సైన్స్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రమోటింగ్ ఉమెన్స్ రైట్స్, జెండర్ ఈక్వాలిటీ అండ్ ఫాస్టరింగ్ ఎంపవర్మెంట్ అనే అంశంపై రూమ్ నెంబర్ 133 లో ఒకరోజు జాతీయ సదస్సును నిర్వహించారు. సదస్సుకు మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ఆత్మవిశ్వాసంతో ఆర్థికంగా ఎదగాలని అన్నారు. అదేవిధంగా మహిళలు రాజకీయాలలో రావాలన్నారు. యువత రాజకీయాల్లోకి వస్తే ప్రజలకు మంచి చేసే పాలసీలు తీసుకొస్తారని తెలిపారు. మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.



# రేణుకా ఎల్లమ్మ ఆలయంలో తలసాని పూజలు

**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**పద్మారావు నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం లో బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజలలో మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. మంగళవారం ఆలయంలో చోరీ జరిగిన నేపథ్యంలో బుధవారం వేద పండితుల సూచనల మేరకు శాస్త్రోక్తంగా ఆలయ సంప్రోక్షణ, అమ్మవారికి అభిషేకం, పంచ హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అమ్మవారి ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు.

# పశువుల వ్యాక్సినేషన్ లో నిర్లక్ష్యం వహించొద్దు

## పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులు పట్ల రైతులకు అవగాహన కల్పించాలి

## పెగడపల్లి ప్రాథమిక పశు వైద్యశాలను తనిఖీ చేసిన ఏడి



పెగడపల్లి (ధర్మపురి): పశువుల వ్యాక్సినేషన్ లో నిర్లక్ష్యం వహించొద్దని, పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కల్పించాలని పశు వైద్యశాఖ జగిత్యాల జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఏ నరేష్ ఆదేశించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పశు వైద్యశాలను అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎ.నరేష్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేసిన ఎడి పశువులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏడి నరేష్ మాట్లాడుతూ....పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కల్పిస్తూ, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఏడి నరేష్ సూచించారు.

# నా భర్త మృతి వెనుక ఉన్న ముగ్గురిని గుర్తించండి

## -బాధిత మహిళ శ్రీలత

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**నా భర్త మృతి వెనుక ఉన్న ముసుగు దొంగలను గుర్తించి తనకు న్యాయం చేయాలని బాధిత మహిళ శ్రీలత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కుటుంబ కలహాలతోనే తన భర్త బాలరాజును హత్య చేశారన్న అనుమానాలను వ్యక్తం చేశారు. మన మామకు చెందిన ఎకరం మూడు గుంటల భూమిని తమ ఆడబిడ్డల పేర్లపై బదిలీ చేయడంతో వివాదం తలెత్తినట్లు చెప్పారు. తన భర్తకు తెలియకుండా జరిగిన ఈ విషయంపై ముగ్గురు ఆడబిడ్డలను వారి భర్తలను నిలదీయడంతో ఆగ్రహానికి గురైన వారు దాడి చేసి హత్య చేసి ఉంటారని తాము ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని వాపోయారు. విద్యుత్ షాక్ తోనే తన భర్త మరణించాడని చెబుతున్న పోలీసులు తాము అనుమానాలు వ్యక్తం చేస్తున్న వ్యక్తులను కనీసం విచారించలేదని ఆరోపించారు. ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యంతో తాము పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేసిన అనంతరం ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారని అన్నారు. మరణం వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని విద్యుత్ షాక్ తగిలేటట్లు చేసి అనంతరం తన భర్తను సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న మరొక వెంచర్లో దాడి చేశారని ఫోన్లో తనకు సమాచారం ఇచ్చారని తెలిపింది. మన వాంగ్మూలం తీసుకొన సమయంలో కూడా ముగ్గురు ముసుగు దొంగలు తనపై దాడి చేశారని చెప్పినా పోలీసులు ఆ దిశగా విచారణ జరపలేదని ఆరోపించారు.

రెండు సంవత్సరాలుగా తనకు న్యాయం చేయాలని పోలీసు ఉన్నతాధికారుల చుట్టూ తిరుగుతున్న ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని విలపించింది. మహిళలకు న్యాయం చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పరిస్థితిపై దృష్టి సారించి దాడి చేసి భర్త మృతికి కారణమైన ఆ ముగ్గురిని

# ఎల్ఆర్ఎస్ రాయితీని వినియోగించుకోవాలి



**సిద్దిపేట ప్రజాబలం ప్రతినిధి:**ఎల్ అర్ ఎస్ ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 25% రాయితీని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరీ జిల్లా ప్రజలను కోరారు.

బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, తహశీల్దార్, ఎంపీఓ, ఎంపీడీఓ, మరియు లేఔట్ యజమానులతో అందరితో నిర్వహించిన ఎల్ అర్ ఎస్ -2020 పైన అవగాహన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎల్ అర్ ఎస్ రుసుముపై 25% తగ్గింపు రాయితీ ప్రకటించటం జరిగినది కావునా ఇట్టి తగ్గింపు రాయితీ 1- 3-2025 నుండి 31 మార్చి, 2025 వరకు జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 2020 సంవత్సరములో ఎల్ ఆర్ఎస్, కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాటు యజమానులు 31-03-2025 లోగా 25% రాయితీ సద్వినియోగం చేసుకొని పూర్తి ఫీజు చెల్లించాలని సూచించారు. సాంకేతికత సమస్యలు ఎదురైతే పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రోహిబిషన్ ల్యాండ్, గవర్నమెంట్, ఎండోమెంట్, ఇరిగేషన్ ల్యాండ్ లలో లే అవుట్ ఉన్నవి చెక్ చేసుకోవాలని అధికారుల కు తెలిపారు. ముందుగా లే అవుట్ యజమానులకు ఎల్ అర్ ఎస్ ప్రక్రియ లో మీకు ఎలాంటి డౌట్స్ ఉన్న నివృత్తిచేసుకోవాలని, మీ దగ్గర విక్రహించిన ప్లాట్ యజమానులకు ఎల్ అర్ ఎస్ తప్పనిసరి గా చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ సమావేశంలా డీపీఓ దేవకీదేవి, డిటిసిపీఓ వందనం తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను కాంగ్రెస్ కులగణన పేరుతో వంచించి..అవమానించింది

## బీఆర్ఎస్ నేత కేటీఆర్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:మార్చి 12** ;బీసీలను కులగణన పేరుతో వంచించి.. అవమానించిందని బీఆర్ఎస్ నేత కేటీఆర్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అవమానించిందని తాము అనడం లేదని.. ఓ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అన్నారని.. అందుకు ఆయనను సస్పెండ్ చేశారన్నారు. మీరు బీసీల సంఖ్య ఎలా తగ్గిస్తారు? కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సమగ్ర కుటుంబ సర్వేలో ఆనాడు 56శాతం ఉన్న బీసీలు.. ఈనాడు 46శాతం ఎట్ల అవుతారని ప్రశ్నిస్తే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఇవాళ మేం అనడం లేదు కదా? రాష్ట్రంలో ఒక్క బీసీ సంక్షేమ సంఘం మీ లెక్కలు సరైనవని అంటుందా? ఒక్క బీసీ బిడ్డ మీ లెక్కతో ఏకీభవిస్తున్నడా? మీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలైనా ఏకీభవించే పరిస్థితి ఉందా?' అంటూ ప్రశ్నించారు.'ఇవాళ కుల గణన పేరుతో బీసీలను వంచించి.. మోసం చేసి.. బీసీ సంఖ్యను తగ్గించి.. ఏదో ఉద్దరించినట్లు సోషల్ జస్టిస్ అని గవర్నర్ నోటివెంట అబద్ధాలు చెప్పించడం సిగ్గుచేటు. కాంగ్రెస్ తల్లిని తీసుకువచ్చి సెక్రటేరియట్‌లో పెట్టి.. రాహుల్ తండ్రి సెక్రటేరియట్ ముందు పెట్టి అదేదో గొప్ప పని చేసినట్లు.. తెలంగాణకు ఏదో ఉద్దరించినట్లు.. సిగ్గు లేకుండా మాట్లాడుతున్న ఈ ప్రభుత్వానికి మేం చెప్పేది ఒక్కటే.. కాంగ్రెస్ తల్లిని, రాహుల్ గాంధీ తండ్రి మంచిగా భద్రంగా ప్యాక్ చేసి గాంధీ భవన్‌కు మూడేళ్ల తర్వాత పంపిస్తాం. గవర్నర్ ప్రసంగం ఇవాళ పూర్తిస్థాయిలో ప్రజలను వంచించడమే కాకుండా.. మోసం చేయడమే కాకుండా.. గవర్నర్ ప్రతిష్టను సైతం తగ్గించింది' అంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు.

# కాకినాడలో వైకాపా యువత పోరు

కాకినాడ మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కాకినాడ జిల్లా లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు యువత పోరు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.. ముందుగా సిటీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు.. అనంతరం జిల్లా కలెక్టర్ సన్మోహన్ కు వినతిపత్రం సమర్పించారు... ఈ సందర్భంగా మాజీ మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా మాట్లాడుతూ..గత తొమ్మిది నెలల కిందట అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలము అయిందని దుయ్యబట్టారు. అలాగే విద్యార్థిని విద్యార్థులకు ఇవ్వవలసిన అమ్మ ఒడి కానీ మహిళలకు ఉచిత బస్సు నిరుద్యోగ గ భృతి కానీ కూటమి ప్రభుత్వం డీఎస్సీ పై మొట్టమొదటి సంతకం పెట్టారా తప్ప ఇప్పుడు వరకు ఉద్యోగాలు భర్తీ చేయలేదని ధ్వజమెత్తారు... ఈకార్యక్రమంలో మాజీ ఎంపీ వంగా గీత, సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు ముద్రగడ పద్మనాభం, శాసన మండల సభ్యులు అనంతబాబు, మాజీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, నాగులపల్లి ధనలక్ష్మి, పార్టీ నాయకులు తోట నరసింహం, దవులూరి దొరబాబు, జిల్లా నలుమూలల నుండి వచ్చిన పార్టీ నాయకులు,కార్యకర్తలు శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# 10 వ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి: కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ప్రజాబలం ప్రతినిధి:**అల్పాహారం పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి. విద్యార్థులు శ్రద్ధతో చదివి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు.

బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. బాలాజీ సేవాసమితి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని 20 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 700 మంది పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ సంస్థ సేవలు అభినందనీయమని అన్నారు. సమయాభావం వల్ల పదో తరగతి విద్యార్థులు ఇంటి నుండి ఏమీ తినకుండా పాఠశాలకు వస్తారని, ఈ అల్పాహారం తీసుకోవడం వల్ల వారు చదువుపై ఎక్కువ శ్రద్ధ పెట్టే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం వల్ల తల్లిదండ్రులకు నమ్మకం పెరిగిందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలోనూ ఈ సేవలు విస్తరింప చేయాలని సేవాసమితి సభ్యులను కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ అల్పాహారం తిన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజేందర్, బాలాజీ సేవా సమితి అధ్యక్షులు

# న్యూఢిల్లీ అంబేద్కర్ ఆడిటోరియం లో జరిగిన బిసి మేధావుల సదస్సు

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్, ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టాలి బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు మరియు పార్లమెంట్లో మహిళా బిల్లు పెట్టాలి, బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలి జన గణ లో బీసీ కులగన జరిపించాలి కేంద్రంలో ఓబీసీలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు రిజర్వేషన్ కల్పించాలి, బీసీ మేధావుల సదస్సుకు ముఖ్య అతిథులు పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య. బీద మస్తాన్ రావు, కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు నాగరాజు, రాజ్యసభ సభ్యుడు వద్ది రవిచంద్ర, విజయనగరం ఎంపీ అప్పలనాయుడు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ పేరు చెప్పి.. జాబ్ లెస్ క్యాలెండర్ చేశారు

## మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:మార్చి 12** జాబ్ క్యాలెండర్ పేరు చెప్పి.. జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని హరీశ్‌రావు విమర్శించారు. నిరుద్యోగ భృతి ఊసే లేదని.. ఏటా 2లక్షల ఉద్యోగాలని యువతను మోసం చేశారన్నారు. కృష్ణా జలాల గురించి గొప్పలు చెబుతున్నారని, కృష్ణా జలాలు ఆంధ్రా దోచుకుపోతుంటే మౌనంగా ఉన్న మీరు దాని గురించి మాట్లాడటం సిగ్గుచేటరన్నారు. ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి మొదటి హామీ నెలకు రూ.2500 ఇప్పటికి దిక్కులేదని.. ఇంకా దీన్ని గేమ్ ఛేంజర్ అని చెప్పుకుంటున్నారన్నారు. ఎస్‌జీహెచ్‌లకు ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదన్నారు. 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని అబద్ధాలు చెప్పారని.. పదివేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. విద్యావ్యవస్థ నిర్వీర్యం చేశారని.. గురుకులాల్లో 83 మంది విద్యార్థులు ప్రాణం కోల్పోయారని చెప్పారు.ఆరోగ్యశ్రీ అమలు కావడం లేదని, పోలీసు భద్రత అమలు కావడం లేదని.. గొప్పలు మాత్రం చెప్పుకుంటున్నారని విమర్శించారు. సామాజిక న్యాయం.. బీసీలకు న్యాయం కోసం 42శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసం బిల్లు పెడుతున్నారన్నారు. బీసీల కులగణన తప్పుల తడకగా చేసి.. ఇప్పుడు ఏ ప్రాతిపదికన బిల్లు పెడతారని ప్రశ్నించారు. తప్పుల కులగణన చేసిన రోజును సామాజిక న్యాయ దినోత్సవంగా ఎలా జరుపుతారన్నారు. కనీసం అంబేద్కర్ విగ్రహానికి దండ కూడా వేయని వాళ్లు సామాజిక న్యాయ దినోత్సవాన్ని జరుపుతారా? అంటూ నిలదీశారు. కుల సర్వే చేసినం అంటున్నారని.. ఆ సంఖ్య మీద బీసీ సంఘాలే అనుమానం వ్యక్తం చేస్తున్నాయని గుర్తు చేశారు. ప్రశ్నించిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం తప్ప, వాస్తవ లెక్కలు బయటికి చెప్పడం లేదన్నారు. ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసి ఉద్యోగ నియమకాలు పూర్తి చేస్తమని ఇదే అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రకటించాడని.. ఇప్పటికీ ఒక్క అడుగు ముందు పడలేదన్నారు.పెట్టుబడులు, పరిశ్రమలు వాపస్ పోతుంటే సిగ్గులేకుండా గొప్పలు చెబుతున్నారని, గుజరాత్, తమిళనాడు, ఆంధ్రాకు తెలంగాణకు వచ్చిన పరిశ్రమలు తరలిపోతున్నాయని మీడియా కోడై కూస్తుందని, లక్షా78వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని గొప్పలు చెబుతున్నారన్నారు. అసలు దావోస్‌లో జరిగే ఒప్పందాలు ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంటెంట్ అని మీ ఉప ముఖ్యమంత్రి చెప్పిండని.. ఇప్పటి వరకు మీరు చెప్పిన ఒప్పందాలు ఎన్ని గ్రౌండ్ అయ్యాయని.. శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎంఎస్ఎంఈలు ఇబ్బందులు పడుతుంటే.. కొత్త పాలసీ అని డబ్బా కొడుతున్నారని.. పోలీసు ఫ్యామిలీలు రోడ్డు ఎక్కాయని.. అయినా పోలీసు సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటున్నమని డబ్బా కొట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రిపై పొగడ్తలతో గుదిగుచ్చి తయారుచేసిన ప్రసంగం ఇదని.. పాడిందే పాటరా అన్న చందంగా ఏడాది కాలంగా చెప్తున్నవే మళ్లీ మళ్లీ చెప్పి.. చెప్పించిన నిస్సారమైన ప్రసంగం అంటూ విమర్శించారు.

## గవర్నర్లు మారారు తప్ప..

## ప్రసంగాలు మారలేదు : హరీశ్‌రావు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: మార్చి 12** అసెంబ్లీలో గతేడాది గవర్నర్ ప్రసంగానికి.. ఈ సారి గవర్నర్ ప్రసంగానికి తేడా ఏం లేదని.. గవర్నర్లు మారడం తప్ప.. ప్రసంగాలు మారలేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. చేయనివి చేసినట్లు, ఇవ్వని ఇచ్చినట్లుగా అబద్ధాలు, అవాస్తవాలతో కూడిన ప్రసంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్‌తో చెప్పించిందన్నారు. గవర్నర్ ప్రసంగంపై మాజీ మంత్రి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. ఏడాదిన్నర ప్రభుత్వ పాలనా వైఫల్యానికి గవర్నర్ ప్రసంగం నిదర్శనమన్నారు. రేవంతు అబద్ధాల ప్రచారాన్ని నమ్మించేందుకు గవర్నర్‌ను వాడుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. గవర్నర్ మహాత్మా గాంధీ చెప్పిన మాటలతో 32 పేజీల ప్రసంగం మొదలు పెట్టారని.. 'నిన్ను నువ్వు కనుగొనడానికి అత్యుత్తమ మార్గం ఇతరుల సేవలో నిమగ్నమవ్వడమే' అని.. నిజానికి రేవంత్ రెడ్డి అత్యుత్తమ మార్గం ఢిల్లీ, చంద్రబాబు సేవలో నిమగ్నం అయ్యాడని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారన్నారు. ట్రాన్స్ ఫార్మింగ్ లైవ్స్ అన్నారని.. ఎవరి లైవ్స్ ట్రాన్స్ ఫార్మ్ చేశారని ప్రశ్నించారు.

## ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను అడ్డుకుంటున్న వారికి బుద్ధి చెప్తాం-

## ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు దేవాని సతీష్ మాదిగ

హైదరాబాద్ఎస్సీ వర్గీకరణ పోరాట ముసగు ధరించి పబ్బం గడుపుతూ వర్గీకరణ ను అడ్డుకుంటున్న వారికి రాళ్లతో సమాధానం చెబుతాం అని దేవాని సతీష్ మాదిగ హెచ్చరించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ వేదికగా జరిగిన మొట్టమొదటి ఎంఆర్పిఎస్ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం లో ఎమ్మార్పీఎస్ ప్రారంభించిన దగ్గర నుండి వర్గీకరణ ఉద్యమంలో పోరాడుతున్న తెలుగు రాష్ట్రాల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చినట్టుగానే అసెంబ్లీలో వర్గీకరణ ప్రక్రియను ప్రారంభిస్తున్నామని చెప్పడం తదనుగుణంగా అసెంబ్లీలో చట్టం చేయడానికి పూనుకోవడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఎమ్మార్పీఎస్ ప్రారంభ దశలో తామంతా కలిసి మందకృష్ణ మాదిగను నాయకుడిగా ఎన్నుకొని వర్గీకరణ ఉద్యమంలో ముందు వరుసలో ఉంచామని అన్నారు. కానీ మందకృష్ణ మాదిగ వర్గీకరణ పోరాట ముసుగులో రాజకీయ పార్టీలతో అంట కాగుతూ అంతర్గతంగా వర్గీకరణ ప్రక్రియను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సీనియర్ నాయకులం అంతా ఒకవైపు ఉండగా ఇప్పుడు మాదిగ యువతను మభ్యపెడుతూ వర్గీకరణ అంశంలో పోరాటమనే ముసుగులో ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్న మందకృష్ణ మాదిగను మాదిగ జాతి నమ్మే పరిస్థితిలో లేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ను చట్టబద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకున్న తరుణంలో గ్రూపు పరీక్షలు, ఉద్యోగాల నియామకాలు చేపట్టిన ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు రావలసిన రిజర్వేషన్ల ప్రకారం తమకు న్యాయం చేయాల్సిందిగా కోరారు.

# బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి..ABVP

**పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.**

**ఖాళీగా ఉన్న బోధనా సిబ్బందినీ వెంటనే భర్తీ చేయాలి.**

**విశ్వవిద్యాలయాల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలి.**



వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని ABVP రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల. రాంబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ "విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7% నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు.

తెలంగాణ రాష్ట్రం లో 90% మంది విద్యార్థులు %దీజ,ాజ,ాు% బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని,వారందరూ కూడా ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారన్నారు.కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్ల రూపాయలు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని,విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారన్నారు.

రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. విశ్వవిద్యాలయాలకు వాటి బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ పెంచకుండా ప్రైవేటు యూనివర్సిటీల వలె విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేసి జీతాలు ఇచ్చే పరిస్థితి దాపురించిందన్నారు. అన్ని యూనివర్సిటీల్లో స్వీయ ఆర్థిక స్వావలంబన పేరుతో ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు పెంచి విద్యార్థుల రక్తం తాగుతున్నారన్నారు.( ఉదా,, కాకతీయ యూనివర్సిటీ బడ్జెట్ 380 కోట్లు అయితే ప్రభుత్వ బ్లాక్ గ్రాంట్ 120 కోట్లు).

గురుకులాల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో 83 మంది పేద పిల్లలు మరణించారని అయినా ఈ ప్రభుత్వం మొద్దునిద్ర వీడట్లేదన్నారు, ఈ మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. ఆర్భాటంగా ఏర్పాటు చేసిన కామన్ మెనూ కార్యక్రమం అటకెక్కిందని, రోజుకో చోట ఫుడ్ పాయిజన్ నిత్య కృత్యం అయ్యిందన్నారు.

చాలా వరకు గురుకులాలు, డిగ్రీ కళాశాలలు,ITI కళాశాలలు పక్కా భవనాలు లేక అందులో చదివే పిల్లలు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు.

రాష్ట్ర పరిధిలోని 11 విశ్వవిద్యాలయాల్లో ఇది వరకే మంజూరు అయినా టీచింగ్ పోస్టులు 2878 అయితే ప్రస్తుతం కేవలం 753 మంది మాత్రమే టీచింగ్ ఫ్యాకల్టీ పనిచేస్తున్నది అంటే 70% ఖాళీలతో కాలం వెళ్లదీస్తున్నాయన్నారు.3 స్పెషలైజ్డ్ యూనివర్సిటీల్లో 50% ఖాళీలు దర్శనమిస్తున్నాయన్నారు. యూనివర్సిటీలకు VC లను నియమించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం యూనివర్సిటీ లకు సంబంధించి కీలక నిర్ణయాలను తీసుకునే పాలకమండళ్ళను నియమించలేదన్నారు.రాష్ట్రం లోని 149 డిగ్రీ కళాశాలల్లో 4059 టీచింగ్ పోస్టులు మంజూరు అయితే 2598 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని,ITI, వృత్తి విద్యా కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు,జూనియర్ కళాశాలల్లో ఇప్పటికి గెస్ట్ లెక్చరర్లే దిక్కన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారసమయం లో అనేక హామీలు,గ్యారెంటీ లు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు నెరవేర్చకుండా వి ద్యా ర్థు ల ను , ని రు ద్యో గు ల ను నట్టేటముంచిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఒక సంవత్సర కాలంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సంవత్సర కాలం దాటినా 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఇచ్చిన నోటిఫికేషన్ తమ ఖాతాలో వేసుకుంటున్నదని దుయ్యబట్టారు. యువ వికాసం పేరుతో 5 లక్షల రూపాయల కార్డు లను యువతకు జారీ చేస్తామని,విద్యార్థులకు ల్యాప్ టాప్ లు,ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లు దండుకుని ఇప్పుడు వెర్రి వేషాలు వేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు.

వెంటనే ఈ బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించడంతో పాటుగా, వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ ను విడుదల చేయాలని,విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ ను వాటి బడ్జెట్ మేరకు పెంచాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి ,నిరుద్యోగ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోదని హెచ్చరించారు.

మాచెర్ల.రాంబాబు
రాష్ట్ర కార్యదర్శి

ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు అలివేలు.రాజు,కల్యాణి,శ్రీరామ్, రాకేష్ పాల్గొన్నారు.

# ది సిటిజన్స్ కౌన్సిల్ ద్వారా ఆర్.ఎం.సి ప్లాంట్ మూసివేత



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 12** మార్చి 2025ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, హాల్ మార్క్ విసినియా గౌతమ్, మైహోం అవతార్ సుబ్బారెడ్డిలు గౌరవ హై కోర్టులో వేసిన పిటిషన్ నంబర్ 5702/ 2025 ద్వారా వాసవి అట్లాంటిస్ వారి ఆర్.ఎం.సి ప్లాంట్ ను వెంటనే మూసి వేయ వలసినదిగా ఆర్డర్ ఇవ్వడం జరిగినదని ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు తెలుపుతూ గత 3 సంవత్సరాలుగా ఇక్కడి ప్రజలు దుమ్ము ధూళి, వాయువు, శబ్ద కాలుష్యంతో నానా తిప్పలు పడుతున్నను, స్థానిక నివాసుల సహకారంతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టినను, తలపెట్టిన కృషి గుర్తించనప్పటికి, సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు స్తబ్దుగా ఉండి తమాషా చూడడం జరిగినను, గౌరవ హై కోర్టులో గత వారం మరియు ఈ వారంలో 2 రోజులు వాదోప వాదాలు విని ప్రజల బాగోగులను దృష్టిలో పెట్టుకొని పదివేల మంది జనాభా ఉన్నటు వంటి రెండు కమ్యూనిటీలలోని ప్రజల అనారోగ్య సమస్యలకు వారు హాస్పిటల్లో పడుతున్న ఇబ్బందులను విని, పసి పిల్లలు వారి తల్లిదండ్రుల ఆవేదనను విని, వయోజన వృద్ధుల క్షేమం కోరి ప్రజల గొంతుకు మద్దతు తెలుపుతూ తీర్పు ఇచ్చినారని అందుకు గాను వారికి మా యొక్క హృదయ పూర్వక ధన్యవాదములు తెలియ జేస్తూ ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు సంతోషం వ్యక్త పరుస్తు ఇది ఒకరకంగా ప్రజల విజయంగా పేర్కొంటూ మున్ముందు ప్రజల సమస్యలను తీర్చడానికి ది సిటిజన్స్ కౌన్సిల్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలియ చేసారు.




# మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేయండి



**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 12, ( ప్రజాబలం )** అందోల్ నియోజకవర్గం చౌటకుర్ మండలంలో అక్రమ మట్టిదంద వ్యాపారాన్ని అడ్డుకోవాలని చౌటకుర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నత్తి దశరథ్, డిమాండ్ చేశారు,తడ్దాన్ పల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చౌటకుర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నత్తి దశరథ్ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాలలో,కొందరు అక్రమార్కులు మాఫియాగా ఏర్పడి, పగలు రాత్రి తేడా లేకుండా,మట్టి వ్యాపారం చేస్తున్నారని, ఆయన మండిపడ్డారు, మంత్రి దామోదర్ రాజనర్సింహ అనుచరులమని,చెప్పుకుంటూ ఈ మట్టి దందా చేయడంపై నత్తి దశరథ్, ఖండించారు, పోలీసులు,మైనింగ్ అధికారులు, ఈ అక్రమార్కుల నుంచి,ముడుపులు అందుకుంటూ, అక్రమార్కులకు సహకరిస్తున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు, ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి, ఈ అక్రమమట్టి దందాకు అడ్డుకట్ట వేయకుంటే, ఈ సమస్యను మేము జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని పోతామని, ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ నాయకులు, కలాలి ఈశ్వర్ గౌడ్, జి.శ్రీనివాస్ రెడ్డి, వసంత్ గౌడ్,రఘునాయక్, మహేందర్ రెడ్డి, వడ్ల, ఆంజనేయులు,రమేష్, పాల్గొన్నారు.

# ఊరుకు ఉపయోగం లేని ఉపాధి హామీ పనులు

## గ్రామంలోని నిరుపయోగ కరమైన ఉపాధి హామీ పనులు

## ఉపాధి హామీ పనులను పర్యవేక్షించని ఉన్నతాధికారులు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 12. ( ప్రజాబలం )** ఆందోల్ నియోజకవర్గం పుల్కల్ మండల పరిధిలో గల ఎస్. ఇటిక్యాల. గ్రామంలో ఉపాధి హామీ పనులు సాగుతున్నాయి, ప్రతి సంవత్సరం ఏప్రిల్,మే, లో ఎండలు తీవ్రంగా ఉంటాయి కానీ ఈ సంవత్సరం మాత్రం ఫిబ్రవరి మార్చి నుండే భానుడి భగభగలు మండుతున్నాయి 40 డిగ్రీల ఉష్ణోగ్రతకు చేరువలో ఉన్న సూర్యుడిఎండ తీవ్రతకు, ప్రజలు అల్లాడుతున్నారు ఇలాంటి సమయంలోపని ప్రదేశాలలో కూలీలకు కనీస అవసరాలు అయినా త్రాగునీరు ఎండ నుండి రక్షణకు టెంట్లు మెడికల్ కిట్లు, ఇవన్నీ ఏమీ లేకుండానే ఉపాధి పనులు నడిపిస్తున్నారు దీనివల్ల ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, ఇదిఇలాఉంటే, ఊరికి ఒక వైపున ఉన్నటువంటి సాకలోని వాగు అనిపిలువబడే దళితులకు సంబంధించిన భూములు,150, ఎకరాలపై చిలుకు భూముల్లోకి వెళ్లాలంటే దారి లేక ఒకరి చేనులో నుండి మరొక చేనులోకి ఇలా దారి చేసుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి, అయితే గత సంవత్సరం దళితులందరూ కలిసి, సాకలోనివాగు మా దళితుల భూముల వరకు ఉపాధహామీ పనులతో మెయిన్ రోడ్డు నుండి సాకలోని వాగు దళితుల భూముల వరకు రోడ్డువేయించాలని( ఎంపిడిఓ) కు,దరఖాస్తు చేసుకోగా,అప్పుడు ఉన్నటువంటి ఎంపీడీఓ ఈజీఎస్ కింద 11.లక్షల 45. వేల, రూపాయలను,సాకలోని వాగురోడ్డు గురించి విధులను కేటాయించారు, అయితే గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్, సూర్రెడ్డి సాకలోని వాగు నుండి అందోల్ చెరువు వరకు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు చెందిన వరద కాలువ ( వాగు) ఉండడంతో మెయిన్ రోడ్ నుంచి ఆ కాలువ గట్టు పైనుండి సాకలోని వాగువరకు రోడ్డు పనులు చేయిస్తానని అనడంతో మెయిన్ రోడ్డు దగ్గర ఆ వాగు పక్కనే పొలం ఉన్నటువంటి, సురేందర్ గౌడ్ అనే కళ్ళు వ్యాపారి,భూస్వామి,వద్దు నా చేను పక్కనుండి పనులు చేయించవద్దు అని చెప్పడంతో ఆ రోడ్డు పనులు ఆగిపోయాయి, దీంతో దళితులు చేసేదేమీ లేక తీవ్ర ఇబ్బందులకు గురై బాధపడుతూ, ఈ సంవత్సరమైనా, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు, చెందిన అధికారులు ఈ వరద కాలువ ఎంత వెడల్పు ఉంటుందో, సంబంధిత అధికారులు మెజర్మెంట్ చేసి మా దళితుల భూముల్లోకి రోడ్డు వేయించుకునేలా సహాయ పడగలరని కోరుతున్నారు

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..

## - జమ్మికుంట సీఐ వర గంటి రవి






**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చి 12** వరల్డ్ యాంటీ స్మోకింగ్ డే సందర్భంగా జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి మీడియాతో మాట్లాడుతూ సిగరెట్ తాగే అలవాటు వల్ల అనేక ప్రాణాంతకమైన వ్యాధుల పాలు అయ్యే అవకాశం ఉన్నందున వాటికి దూరంగా ఉండాలని ముఖ్యంగా యువత సిగరెట్లకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. స్నేహితులతో సరదాగా ప్రారంభమై వ్యసనంగా మారి జీవితాలను నాశనం అయ్యే స్థితికి మత్తు పదార్థాలు చేరుస్తాయని కాబట్టి వాటికి దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పిల్లల ప్రవర్తన పట్ల దృష్టి పెట్టాలని అన్నారు. సిగరెట్ అలవాటు అయిన వారికి గంజాయి లాంటి రకరకాల మత్తు పదార్థాలకు ఎడక్ట్ అయ్యే అవకాశాలుంటాయి కాబట్టి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.మత్తు పదార్థాలు ఎవరు వినియోగించినా,సరఫరా చేసిన కఠిన చర్యలు తప్పవని అన్నారు.

# ముగ్గురు సాయుధ దొంగలు అరెస్టు

చిత్తూరు జిల్లా లక్ష్మీ సినిమా హాల్ సమీపంలో ఉన్న పుష్ప కిట్ వర్ల్డ్ షాపింగ్ యజమాని ఇంట్లో దొంగలు హల్ చల్ చేశారు. రెండు తుపాకులతో చొరబడిన దొంగలు కాల్పులు జరిపారు. అప్రమత్తమైన యజమాని దొంగలను ఇంట్లో పెట్టి తాళం వేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ముగ్గురు దొంగలను అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి రెండు తుపాకులు, బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు దొంగలు పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసు యంత్రాంగం చర్యలు చేపట్టింది.

# విష్ణు కాలేజీకి బాంబు బెదిరింపు

భీమవరం పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరంలో బుధవారం షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. విష్ణు ఇంజినీరింగ్ కళాశాలకు బాంబు బెదిరింపు వచ్చింది. బాంబు పెట్టినట్లు ఆగంతకుడి నుంచి ఈమెయిల్ రావడంతో కాలేజీలో అందరూ ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, బాంబు స్క్వాడ్ బృందం తనిఖీలు చేపట్టారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 12:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి స్వర్ణలత ఆధ్వర్యంలో 12.3.2025 నాడు ఐడి ఓసి కలెక్టరేట్ కాంప్లెక్స్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ విజేందర్రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా రెవెన్యూ ఆఫీసర్ హరిప్రియ,లీగల్ ఆఫీసర్ చంద్రావతి, శోభారాణి డిప్యూటీ డిఎంహెచ్వో, డాక్టర్ శ్రీదేవి ప్రోగ్రాం ఆఫీసర్, సి డబ్ల్యూ సి మెంబర్ అర్చన, సిడిపిఓఎస్ మేడ్చల్ ప్రాజెక్టు శారద ప్రాజెక్టు రేణుక ,అల్వాల్ ప్రాజెక్టు స్వాతి మరియు సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు ఆయాలు చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సభ్యులు అయినటువంటి సరిత, శ్వేత మరియు కలెక్టర్ కాంప్లెక్స్ లో ఉన్నటువంటి అన్ని డిపార్ట్మెంట్లలో పనిచేసే మహిళ ఉద్యోగులు అన్ని రంగాల్లో పనిచేస్తున్నటువంటి మహిళలు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని విభాగాల్లో పని చేసే మరియు జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినటువంటి ఉద్యోగస్తులను సత్కరించి మేమంటో మరియు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ యొక్క అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించారు.



# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నో స్మోకింగ్ డే




**ఖమ్మం ప్రతినిధి మార్చి 12 (ప్రజాబలం)** ఖమ్మం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి బుక్యా ప్రవీణ్ సింగ్ ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కామర్తపు భానుచందర్ సహకారంతో శ్రీ సాయి గణేష యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కడారి ఉష రఘునాధపాలెం జె పి టి బి సి బాయ్స్ రెసిడెన్సీ స్కూల్ లో నో స్మోకింగ్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సై రైటింగ్ అవేర్నెస్ ర్యాలీ నిర్వహించారు విద్యార్థులకు ధూమపానం వలన మానవ ఆరోగ్యం కలిగే ఇబ్బందుల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ పి సంజీవరావు పి ఈ టి డి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు ఎందుకు సహకరించిన స్కూల్ యాజమాన్యానికి నెహ్రూ యువ కేంద్రం కృతజ్ఞతలు తెలియజేసారు

# దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** ప్రభుత్వం నూతన పథకాలను ప్రవేశపెట్టి దివ్యాంగుల జీవితాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తోందని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.

బుధవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో సమగ్ర శిక్ష, విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ ద్వారా వారికీ స్వయం సమృద్ధి కల్పించడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.వీటి ద్వారా దివ్యాంగులు తమ దైనందిన జీవితాన్ని సులభతరం చేసుకోవచ్చునన్నారు. భవిత సెంటర్ ద్వారా దివ్యాంగులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దివ్యాంగులు నిత్యజీవితంలో అధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు.ఆలింకో సంస్థ సహకారంతో జిల్లాలో అర్హులుగా గుర్తించిన 91 మంది దివ్యాంగులకు సుమారు 7 లక్షల 70 వేల రూపాయల విలువగల 133 ఉపకరణాలు వీల్ చైర్లు, శ్రవణ, దృశ్య, తదితర పరికరాలను కలెక్టర్ అందించారు. ఈ ఉపకరణాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, దివ్యాంగులు నిత్యజీవితంలో అధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. అనంతరం పలువురు దివ్యాంగులతో మాట్లాడుతూ వారి బాగోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారికి అందజేసిన పరికరాలను సరిగ్గా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పి. రామారావు,ఎంఈ ఓ నాగేశ్వర్ రావు, విద్యాశాఖ అధికారులు లింబాద్రి, ప్రవీణ్, దివ్యాంగులు, పోషకులు, అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన టీడబ్ల్యుజేఎఫ్ నాయకులు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చి 12** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డ రాజేంద్రప్రసాద్ తండ్రి దొడ్డే నరసయ్య ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని బుధవారం రోజున తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కొమ్మెర తిరుపతి రెడ్డి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన వెంట టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, హుజరాబాద్ డివిజన్ అధ్యక్షులు సౌడమల్ల యోహన్, వలిపిరెడ్డి శ్రీనివాస్, ఖాజా ఖాన్ తోపాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# 2వ రోజు ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

### మాదిగలకు నమ్మక ద్రోహం చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి ఖబర్దార్ తగిన గుణపాఠం తప్పదు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 12(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/ఎమ్మార్పీఎస్ అనుబంధం సంఘాల ఆధ్వర్యంలో 2వ రోజు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉద్యోగ నియామకాల ఫలితాలు, నియామకాలను ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అయ్యేంతవరకు నిలిపివేయాలని జరుగున నిరసన దీక్షలు ఎమ్మార్పీఎస్ జిన్నారం మండల ఇంచార్జి మెల్లి నవీన్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది,ఈకార్యక్రమనికి ముఖ్య అతీదిగా జిల్లా అధ్యక్షులు బుచ్చేంద్ర మాదిగ పాల్గొన్నారు,అనంతరం అయన మాట్లాడుతూ,మాదిగ లకు అసంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని తుంగలో తొక్కుతూ గ్రూప్ 1, గ్రూప్ 2, ఫలితాలు విడుదల చేయడం మాదిగలకు నమ్మకద్రోహం చేయడమే, మాటకు కట్టుబడని సీఎం మాదిగలతో పెట్టుకోవద్దు,తగిన గుణపాఠం తప్పదు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతను పూర్తి చేసిన అనంతరం ఉద్యోగ ఫలితాలు విడుదల చేసి నియమకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మరో యుద్ధానికి సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నమని అన్నారు,ఈ కార్యక్రమంలో సదక్ల కృష్ణ మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకులు గంధ గళ్ళ వీరయ్య మాదిగ ఎం ఎస్ పి జిల్లా గౌరవ అధ్యక్షులు ముత్తరగల్ల రాజు మాదిగ ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి,, దేవరంపల్లి అశోక్ మాదిగ ఎం జె ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్, కొంగేరి కృష్ణ మాదిగ పటాన్చెరు నియోజకవర్గం గంగేరి శ్రీనివాస్ మాదిగ సీనియర్ నాయకులు, కందుకూరు యేసయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అమీన్పూర్ మండలం,బక్కల్లో మల్లేశం మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ శిశు గృహానికి నిత్యావసర సరుకుల అందజేత



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 12(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్ఐసి సంగారెడ్డి శాఖ సిబ్బంది స్థానిక మహిళా ప్రాంగణం లోని శిశు గృహానికి చిన్న పిల్లల కోసం పాలపొడి డబ్బాలు, డైపర్స్, మరియు రెండు బియ్యం బస్తాలు మొదలగు సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో శాఖాధిపతి మారుతి రావు మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంతమంచి సేవా కార్యక్రమాన్ని సిబ్బంది చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు,ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సతీష్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పుల్లూరి ప్రకాష్ అసిస్టెంట్ మేనేజర్ సతీష్,గోపాల్ రెడ్డి, రాజారాం రెడ్డి, మహిళా సిబ్బంది సాయి జ్యోతి, అరవింద, నమిత త్రిపాఠి, సుమ, లావణ్య,గీత,అంజలి, కవిత మాజీ, మొదలగువారు పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శిశుగ్రహ సిబ్బంది ఎల్ఐసి సిబ్బందికి ధన్యవాదములు తెలియజేశారు.

# వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో వివిధ రకాల 19 ఆపరేషన్లు



**వేములవాడ,మార్చి-12 ( ప్రజాబలం నియోజవర్గ ప్రతినిధి)** వేములవాడ ప్రాంతీయ ఆస్పత్రిలో గత 24 గంటలలో వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో వివిధ రకాల 19 ఆపరేషన్లు జరిగాయి. ఇందులో 11 మంది గర్భిణీలు డెలివరీలు అయ్యారు. ఇందులో ఆరుగురు ఆపరేషన్లు ఐదుగురు సాధారణ కాన్పులు జరగడం అయినది. ఇద్దరికీ గర్భసంచికి సంబంధించిన వ్యాధుల వల్ల గర్భసంచినీ తొలగించడం జరిగినది. ముగ్గురికి కంటి ఆపరేషన్లు, ఇంకో నలుగురికి జనరల్ సర్జరీలు చేయడం జరిగినది. వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో అన్ని రకాల స్పెషలిస్టుల సేవలు అందుబాటులో ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు ఇట్టి అవకాశాలను సద్వినియోగ పర్చుకోవాలని ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ పెంచలయ్య తెలియజేశారు. ఆసుపత్రిలో రేడియాలజీ విభాగంలో ఎక్స్రేలు, స్కానింగ్, ఈసీజీ చేస్తున్నారు. అన్ని రకాల రక్త పరీక్షలు జరుగుతున్నాయి. చిన్నపిల్లల విభాగానికి సంబంధించిన ముగ్గురు స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉన్నారు. గైనకాలజీ భాగంలో ముగ్గురు మెడికల్ కాలేజీకి సంబంధించిన ప్రొఫెసర్లు తమ సేవలను అందిస్తున్నారు. జనరల్ సర్జరీలో ఇద్దరు వైద్యులు ఆపరేషన్లు 24 గంటలు చేస్తున్నారు. ఆర్థోపెడిక్ డాక్టర్ అనిల్ 24 గంటలు అందుబాటులో ఉండి అన్ని రకాల ఆపరేషన్లు చేస్తున్నారు. మోకాలి మార్పిడి ఆపరేషన్లు అవసరమైన వాళ్ళు డాక్టర్ అనిల్ ని సంప్రదించగలరు. జనరల్ ఫిజీషియన్ విభాగంలో ఇద్దరు డాక్టర్లు తమ సేవలను 24 గంటలు అందిస్తున్నారు. కంటి విభాగంలో డాక్టర్ రత్నమాల తమ సేవలను అందించుచున్నారు. రేడియాలజీ విభాగంలో సీనియర్ వైద్యులు డాక్టర్ రవీందర్ అవసరమైన రోగులకి స్కానింగ్ చేయుచున్నారు. వేములవాడ పరిసర ప్రాంత ప్రజలు ఎటువంటి మన ఆరోగ్యం గురైన వాళ్లు ప్రాంతి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్యను కలిసి వైద్య సేవలు ఉచితంగా పొందాలని తెలియజేస్తున్నాం. ఆస్పత్రిలో రోగులకి ఎటువంటి అసౌకర్యం కలిగిన సూపరిండెంట్నీ సంప్రదించి తమ సమస్యలు పరిష్కరించుకోగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.

# అసంపూర్తి పిఎంఎవై ఇళ్లకు అదనపు సహాయం

విశాఖపట్నం విశాఖజిల్లాలో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వెల్లడించారు.కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి గృహ నిర్మాణాలకు అదనపు ఆర్థిక సహాయం వివరాలు తెలిపేందుకు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ పిఎంఎవై లో ఇల్లు మంజూరై ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న గృహాలకు అదనంగా ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, పివిటిజి లకు గృహాలు మంజూరై ఇంకను వివిధ దశల్లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందించేందుకు అనుమతిస్తూ జిఓఆర్ టి నంబర్ 9 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంలో భాగంగా 2029 నాటికి 'అందరికీ ఇళ్లు' నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా అసంపూర్తి నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఇళ్లు మంజూరై ఇంకనూ వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న ప్రస్తుత యూనిట్ విలువ 1.80 లక్షల రూపాయలకు అదనంగా ఎస్సీలకు 50 వేలు, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, పివిటీజీలకు లక్ష రూపాయలు చొప్పున అదనపు సాయం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా భైంసా పట్టణం లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల

### బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం




**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి బుదవారం భైంసా పట్టణం లో ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు భైంసా ఎస్పి క్యాంప్ కార్యాలయంలో భైంసా సబ్ డివిజన్ లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని వెనువెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఐపిఎస్, ఏ.ఎస్పి భైంసా,భైంసా గ్రామీణ సర్కిల్ ఇనస్పెక్టర్ నైలు,ఎస్ఐ అశోక్ మరియు క్యాంప్ ఇన్చార్జి రఘువీర్ తదితరులు పాల్గొన్నారు

## వడదెబ్బపై కూలీలకు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించాలి.

**జిల్లాలో అన్నిచోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలి.**

**మండల అధికారులు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి.**

**జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.**



**ప్రజాబలం ప్రతినిధి తేది. 12. 3. 2025.** ములుగు జిల్లా.ప్రస్తుత వేసేవి కాలంలో పలు రకాల కూలీ పనులకు వెళ్తున్న కూలీలకు, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు వడ దెబ్బ పై అవగాహన సదస్సులను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

జిల్లాలో అన్నిచోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి జిల్లా వైద్య, విద్య, వ్యవసాయ శాఖ, మండల ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

ఈ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధిక మొత్తంలో నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని పనికి ఆహార పథకం వెళు తున్న కూలీలకు, వ్యవసాయ కూలీలకు అవగాహన కల్పించడమే కాకుండా

వారు పనిచేస్తున్న చోట్ల త్రాగునీరు,

ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

జిల్లాలో ఎక్కడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు లేవనే ఆరోపణ రావద్దని, అవసరమైన పక్షంలో అదనపు ఓఆర్ఎస్ ప్యాకెట్లను తెప్పించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. మండలాలలో వివిధ శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, వడదెబ్బకు గురైన వ్యక్తులకు సకాలంలో వైద్య సేవలు అందించడానికి వైద్యులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. డ్వాక్రా గ్రూపు మహిళలచే వృద్ధులకు అవగాహన కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. బడి పిల్లలను ఎట్టి పరిస్థితిలో బయటికి పంపవద్దని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడిన పక్షంలో వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వేసవి కాలం ముగిసే వరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కూలీలు వడదెబ్బకు గురైన పక్షంలో వెంటనే వారిని తరలించడానికి 108 సిబ్బంది అప్రమత్తంగా ఉండి దగ్గర్లోని ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. జిల్లాలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థుల వివరాలను తనకు అందజేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

కూలీలు ప్రతిరోజు 11 గంటల లోపే పనులను ముగించుకోవాలని, వృద్ధులు ఆరుబయట తిరగకుండా సూచనలు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, జిల్లా పంచాయితి అధికారి దేవ్ రాజ్, డి ఈ ఓ పాణిని, డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ అప్పలనాయుడు, ఎలక్ట్రిసిటీ డి ఈ నాగేశ్వర రావు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానములో ప్రదోషపూజ,కామదహన ఉత్సవము



**వేములవాడ , మార్చి-12(ప్రజాబలం నియోజకవర్గ ప్రతినిధి)**వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానము నందు బుధవారము రోజున సాయంత్రము ప్రదోషపూజ అనంతరము కామదహన ఉత్సవము నిర్వహించారు. ఇట్టి ఉత్సవములో భాగముగా తేది : 12-03-2025 బుధవారము నుండి తేది: 14-03-2025 శుక్రవారము వరకు (3) రోజులు శ్రీ స్వామివారి కళ్యాణమండపములో సాయంత్రం డోలా ఉత్సవము నిర్వహించబడును.తేది:16-03-2025 ఆదివారము నుండి తేది: 20-03-2025 గురువారము వరకు (5) రోజులు శ్రీస్వామివారి శివకళ్యాణోత్సవ వెడుకలు నిర్వహించబడును. తేది: 17-03-2025 సోమవారము రోజున ఉదయం గం.10.40 ని.ల నుండి గం.12.55ల వరకు చైర్మన్ గెస్ట్ హౌజ్ ముందు భాగములో శ్రీపార్వతీరాజరాజేశ్వర స్వామివార్ల దివ్యకళ్యాణమహొత్సవము మరియు తేది: 19-03-2025 బుధవారము రోజున సాయంత్రం గం.3.05 ని.లనుండి శ్రీస్వామివారి రథోత్సవము నిర్వహించబడునుకావున పైతేదీలలో (5)రోజులు ఆలయమునందు భక్తులు జరిపించుకొను నిత్యకళ్యాణము ,లింగార్చన, సత్యనారాయణస్వామి వ్రతములు, అభిషేకములు, అన్నపూజల టికెట్లు సేవలటికెట్లు నిలుపుదల చేయబడును. తేది: 17-03-2025 శివకళ్యాణము రోజున నిత్య చండీ సహిత రుద్రహొామం టికెట్లు ఇవ్వబడవు.శివకళ్యాణోత్సవము సందర్భముగా తేది 16-03-2025 ఆదివారము రోజున కోడె మొక్కులు రాత్రి గం.11.30 ని.ల వరకు చెల్లించుకోవచ్చును. తేది: 17-03-2025 సోమవారము రోజున ఉదయం నుండి మధ్యాహ్నం 2.00ల వరకు కోడె టికెట్లు నిలుపుదల చేయబడును. తిరిగి మధ్యాహ్నం గం.2.00ల తదుపరి కోడె టిక్కెట్లు ఇవ్వబడును. అని వేములవాడ దేవస్థానం కార్యనిర్వహధిణాధికారి వినోద్ రెడ్డి తెలిపారు

### సిఐడి కార్యాలయానికి విజయ్ సాయి రెడ్డి

విజయవాడ: కాకినాడ పోర్ట్ వాటాల బదిలీ కేసు లో ఏపీ సీఐడీ అధికారులు రెండు రోజుల క్రితం మాజీ ఎంపీ విజయ సాయి రెడ్డి కి నోటీసులు ఇచ్చారు. దీంతో ఆయన బుధవారం విజయవాడ సిఐడీ రీజనల్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. కాకినాడ పోర్టులో వాటాను బలవంతంగా రాయించుకున్న వ్యవహారంపై విజయసాయిపై కేసు నమోదు చేశారు. అప్పుడు వాటాల్లో పాత్రధారులు, సూత్రధారులపై విజయ సాయి రెడ్డిని సీఐడీ అధికారులు ప్రశ్నిం చనున్నారు.సీఐడీ కార్యాలయంలోకి విజయసాయి రెడ్డి మినహా ఇంకా ఎవరినీ అధికారులు లోపలకు అనుమతించలే దు. న్యాయవాదు లకు కూడా అనుమతి లేదన్నారు. విజయసాయి రెడ్డి చెప్పే సమాధానాలపై వైసీపీ కీలక నేతల గుట్టు రట్టు అయ్యే అవకాశం ఉంది. విచా రణలో ఏం చెబుతారోననే వైసీపీ నేతల్లో ఉత్కంఠ నెలకొంది.

## అర్హులందరూ ఎల్ ఆర్ ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి

**పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి**

**విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ఎంపీడీఓ కార్యాలయం, పీ.హెచ్.సీ, టీ.జీ.ఆర్.ఎస్ విద్యాలయం ఆకస్మిక తనిఖీ**



**తంగళ్లపల్లి, మార్చి -12 (ప్రజాబలం నియోజకవర్గ ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అర్హులందరూ ఎల్ ఆర్ ఎస్ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. తంగళ్లపల్లి మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రజాపాలన కౌంటర్ ను పరిశీలించి, ఎన్ని అప్లికేషన్లు వచ్చాయి? వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీ ఫైబర్ సర్వర్ రూం ను పరిశీలించి, మండలంలో ఇంటి, ఇతర పన్నుల వసూలు పై ఆరా తీశారు. మండలంలో భూముల క్రమబద్ధీకరణకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ? వాటి లో ఎన్ని అప్రూవ్ అయ్యాయని ఎంపీడీఓ లక్ష్మీనారాయణను ఆరా తీయగా, మొత్తం 2893 దరఖాస్తులు అప్రూవ్ అయ్యాయని కలెక్టర్ దృష్టికి ఎంపీడీఓ తీసుకెళ్లారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కలిపించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారులకు పిలుపు ఇచ్చారు. ప్రతి దరఖాస్తుదారుడికి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని నేరుగా.. వారు అందుబాటులో లేకపోతే ఫోన్ ద్వారా సంప్రదించాలని అధికారులు, సిబ్బంది సూచించారు.

ఇంటి, ఇతర పన్నులను సకాలంలో చెల్లించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంపీఓ మీర్జా తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉండాలి

తంగళ్లపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఓపీ,ఇతర రిజిస్టర్లు పరిశీలించారు. మందులు ఇచ్చే గది, ల్యాబ్ తనిఖీ చేసి, మందులు, వ్యాక్సిన్ ల పై ఆరా తీశారు. ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ దవాఖానలోనే ప్రసవాలు అయ్యేలా చూడాలని పేర్కొన్నారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉండాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ వైద్యురాలు చంద్రికా రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలి

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్లలోని టీజీఆర్ఎస్ (గర్ల్స్) విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు రాగి జావ ఇస్తుండగా పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలను సిద్ధం చేస్తున్నారని ప్రిన్సిపాల్ రాధను ఆరా తీయగా, బగార అన్నం, ఆలు గడ్డ కూర, టమాటా, ఉడికించిన గుడ్డు సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు.

## ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో ప్రైవేట్ అంబులెన్స్ ఓనర్స్ జిల్లా కమిటీ ప్రమాణస్వీకారం

### హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్



**ఖమ్మం ప్రతినిధి మార్చి12 (ప్రజాబలం)** ఖమ్మం స్థానిక మామిళ్లగూడెం లోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో అంబులెన్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తుమ్మల యుగంధర్ ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ పేషెంట్లకు మెరుగైన సేవలు అందించి మనల్ని పొందాలని కోరారు అంబులెన్స్ ఓనర్స్ కి ఇండ్ల స్థలాలు మరియు ఆఫీస్ సంబంధించిన స్థలం విషయంలో ప్రభుత్వ నుంచి అన్ని సౌకర్యాలు వచ్చేటట్లు చూస్తానని అన్నారు జిల్లా కమిటీ అధ్యక్షుడికి ఉపాధ్యక్షుడికి ట్రెజరర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మాట్లాడుతూ అంబులెన్స్ అసోసియేషన్ కి మంచి పేరు తెస్తానని ఎటువంటి లోడ్పాటు లేకుండా అందరికీ సేవ అందిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కూరపాటి ప్రదీప్ కుమార్ అంబులెన్స్ కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సమీకృత జిల్లా కార్యాలయాల భవన నిర్మాణం (ఐ డి ఓ సి)పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




**ప్రజాబలం ప్రతినిధి తేది. 12. 3. 2025.** ములుగు జిల్లా.బుదవారం జిల్లా కేంద్రం లోని డిగ్రీ కళాశాల ప్రక్కన సమీకృత జిల్లా కార్యాలయాల భవన నిర్మాణం (ఐ డి ఓ సి) పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించి మాట్లాడుతూ అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నిర్మాణం జరగాలన్నారు. త్వరితగతిన కాంపౌండ్ వాల్, వెల్వేషన్, పెయింటింగ్, గ్రీనరి భవన సుందరీకరణ పనులు పూర్తి చేయాలనీ, పనులు నాణ్యత కలిగి ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com